


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## అనంతపురం
## శ్రీ సత్యసాయి

బుధవారం, 08 అక్టోబర్ 2025

పేజీలు 19





# ఇదేమి వైద్యం..

బాలింతకు తప్పుడు వైద్యంతో ప్రాణం మీదికి తెచ్చిన ఘటన

ప్రస్తుతం ఐసీయూలో చికిత్స

నిర్లక్ష్య వైద్యంతో ప్రాణాలు కోల్పోతున్న అమాయక పేద ప్రజలు

చోద్యం చూస్తున్న ఉన్నతాధికారులు ఆసుపత్రి సూపరింటెండెంట్, ఆర్ఎంఓ లు

**నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో గైనిక్ విభాగానికి వస్తే ప్రాణం మీదికి తెచ్చుకున్నట్లే అంటూ తీవ్రమైన విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఎందుకు నిదర్శనం అనంతపురం రూరల్ మండలం పరిధిలోని కట్టకింద పల్లికి చెందిన దివ్యశ్రీ అనే వివాహిత గత నెల 29వ తేదీన మొదటి కాన్పు కోసం చేరింది. దీంతో ఆమెకు సాధారణ ప్రసవం ద్వారా 30 తేదీన ప్రసవం చేశారు. కానీ ఆమెకు రెండు రోజుల తర్వాత రక్తం తక్కువగా ఉందని రక్తం అవసరం ఉంటుందని చెప్పారు.**

అనంతపురం, మేజర్ న్యూస్, అక్టోబర్

దీంతో ఆమె సమీప బంధువు రక్తదానం చేసి ఆసుపత్రి సిబ్బందికి అందజేశారు. కానీ ఇక్కడి నిర్లక్ష్య వ్యవహారంతో ఆమెకు ఓ పాజిటివ్ బదులుగా మరో రక్తాన్ని ఎక్కించారని వారి కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఈ వ్యవహారం ఈనెల రెండవ తేదీన ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని గైనిక్ విభాగంలో చోటుచేసు కుంది. దీంతో ఒక్కసారిగా ఆమె పరిస్థితి ఉద్రిక్తతంగా మారింది. సాధారణంగా ఆరోగ్యవంతంగా ఉన్న ఆమెకు ఒక్కసారిగా అధిక గుండెపోటు శరీరమంతా చమటలు తీవ్రమైన తలనొప్పి శరీరం మొత్తం చల్లబడడంతో ఆమెను హుటాహుటిన ఐసీయూకు బదిలీ చేశారు. దీంతో ఆమె పరిస్థితి విషమంగా మారిందంటూ వారి కుటుంబ సభ్యులు తీవ్ర ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. ఆసుపత్రిలోని గైనిక్ విభాగంలో గత కొన్ని రోజులుగా పరిస్థితి అత్యంత దయనీయంగా మారిందని వైద్యం అందించే వ్యవహారంలో తీవ్ర నిర్లక్ష్యం చేస్తూ అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

### నోరు మెదపని సూపరింటెండెంట్, ఆర్ఎంఓ లు

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఇటీవల చోటు చేసుకుంటున్న వ్యవహారంపై కనీస బాధ్యతను ఉన్నతాధికారులైన సూపరింటెండెంట్ ఆర్ఎంవోలు తమ పూర్తి బాధ్యతలను విస్మరించారని విమర్శలు వెలువెత్తుతున్నాయి. ఆసుపత్రిలో గందరగోళమైన పరిస్థితి ఆందోళనకరమైన పరిస్థితి ఏర్పడిన కనీసం వారు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో పరిస్థితి రోజు రోజుకు మరింత దిగజారి పోయిందంటూ విమర్శిస్తున్నారు. అప్పటికైనా అధికార యంత్రం తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



## గృహ నిర్మాణ లక్ష్యాలను వందశాతం సాధించాలి..

### లక్ష సాధనలో నిర్లక్ష్యం చూపితే క్రమశిక్షణ చర్యలు..

#### జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్..

పుట్టపర్తి. మేజర్ న్యూస్: గృహ నిర్మాణ ప్రగతిలో జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపేందుకు బాధ్యతాయుతంగా చిత్తశుద్ధితో కృషి చేయాలని ఇందుకు గృహ నిర్మాణ లక్ష్యాలను వందశాతం సాధించాలని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ గృహ నిర్మాణ శాఖ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో గృహ నిర్మాణ సంస్థ అధికారులతో గృహ నిర్మాణ కార్యక్రమాల పురోగతి, లక్ష్యాల సాధనపై కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. గృహ నిర్మాణ సంస్థ అధికారులు లక్ష్య సాధనకు తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. జిల్లాలో గృహ నిర్మాణ వివరాలు సేకరించి, క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలపై సమగ్రంగా చర్చించారు. ప్రతి సోమవారం సాయంత్రం గృహ నిర్మాణ సంస్థపై సమీక్ష జరుపుతూ పురోగతిని పర్యవేక్షించా ల్సిందిగా ఆదేశించారు. క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న ఇబ్బం దులను వెంటనే నివేదించాలన్నారు. కేటాయించిన లక్ష్యాలను సాధించడంలో నిర్లక్ష్యం చూపితే క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించారు. మండల వారీగా ఇంటి స్థలం లేనివారు, స్థలం ఉండి ఇల్లు మంజూరు అయిన వారు, ఇల్లు మంజూరు అయినా కట్టని వారి జాబితాలు వెంటనే సిద్ధం చేయాలని సూచించారు. రామగిరి, కదిరి

మిగతా 2లో



## భారీ ఏర్పాట్ల మధ్య
# వాల్మీకి జయంతి

పెద్ద సంఖ్యలో తరలివచ్చిన వాల్మీకి సోదరులు

ప్రజల మధ్య వాల్మీకి పండుగ చేసుకోవడం నా అదృష్టం - ఎమ్మెల్యే

వాల్మీకి విగ్రహావిష్కరణ మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా చేయిస్తాం - ఎమ్మెల్యే

**కళ్యాణదుర్గం, మేజర్ న్యూస్ :** పట్టణంలోని భారీ ఏర్పా ట్ల మధ్య వాల్మీకి జయంతి ఘనంగా నిర్వహించారు. వాల్మీకి జయంతి కి భారీ సంఖ్యలో వాల్మీకి సోదరులు, ప్రజలు తెలుగుదేశం పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే సురేంద్రబాబు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వాల్మీకి సర్కిల్ లో వాల్మీకి మహర్షి విగ్రహానికి పూలమాలు వేసి, జై వాల్మీ కి, జై మహర్షి అంటూ ఎమ్మెల్యే సురేంద్రబాబు నినాదా లు చేస్తూ వాల్మీకి జయంతి జరుపుకున్నారు. ఈ జయం తి సందర్భంగా ఎమ్మెల్యే సురేంద్రబాబు మాట్లాడుతూ ం —మాయణం అనే పవిత్రమైన గ్రంథాన్ని రచించి, చరిత్రలో స్థిర స్థాయికి వాల్మీకి మహర్షి నిలిచిపోయా రన్నారు. మహర్షి రచించిన గ్రంథం రానున్న తరాలకు ఆదర్శంగా ఉంటుందని ఎమ్మెల్యే అభిప్రాయపడ్డారు. వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చే అంశంపై ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. తెలుగుదేశం పార్టీ స్థాపించినప్పుడు నుండి వాల్మీకులు తెలుగుదేశం వైపే ఉన్నారని, 1983 సంవత్సరంలో వాల్మీకులు జయంతి మాజీ ముఖ్య మంత్రి క్రీస్తుశేషులు నందమూరి తారక రామారావు వాల్మీకులతో కలిసి జయంతి వేడుకలు జరుపుకున్నారని, అదే బాటలో ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతి సంవత్సరం వాల్మీకి జయంతి జరుపుకోవడంతోపాటు, వాల్మీకులకు అండగా కూటమి ప్రభుత్వం నిలిచిందన్నారు. నన్ను ఎమ్మెల్యేగా గెలిపించిన ప్రజలు రుణం తీర్చుకోవడానికి, నా శక్తివంచనీయ లేకుండా కళ్యాణదుర్గం అభివృద్ధి చేస్తానని వాల్మీకి జయంతి పండుగలో ఎమ్మెల్యే సురేంద్రబాబు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వాల్మీకి జయంతి వేడుకలను అధికారికంగా

మిగతా 2లో




అనంతపురం నగరంలో ఉన్న ఎక్సైజ్ అధికారి మామూళ్ల దందాకు ఉమ్మడి జిల్లాల అధికారి వత్తాసు !!

ఎక్సైజ్ శాఖ మంత్రికి అనంతపురం నగరంలో ఉన్న అధికారీ,పై వైన్, షాపు బార్ల, యజమానుల ఫిర్యాదులు. ఆలస్యంగా వెలుగులోకి!!

## నూతన బార్ పాలసీలో వైఫల్యం చెందిన
# ఎక్సైజ్ ఉమ్మడి జిల్లాల అధికారి!

**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ :** అనంతపురం నగరంలో సుమారు 40 వైన్ షాపులు ప్రతి వైన్ షాప్ లోను 35,వేలు వసూలు చేస్తున్న ఎక్సైజ్ అనంతపురం అధికారి అలాగే, ఎలాగోలా నూతన బార్ తీసుకోవాలం టూ నగరంలో ఆల్రెడీ ఉన్న వైన్ షాపుల యజమానులతో సమావేశం ఏర్పాటు చేసుకొని వారికే బార్లు ఇచ్చేలా, మంతనాలు జరిపినట్టు సమాచారం. బాబ్బాబు ఎలాగోలా మీరే నూతన బార్ తీసుకోండి,,, అంటూ ఉమ్మడి అనం తపురం జిల్లాలో స్థానికంగా ఉన్న వైన్ షాపుల వద్దకు ఎక్సైజ్ అధికారులు వెళ్లి గగ్గోలు పెట్టినట్టు సమాచారం అనంతపురం నగరంలో 8 అనంతపురం జిల్లా వ్యాప్తంగా 19 బార్ లు. రెండు ఉమ్మడి జిల్లాల్లో మొత్తం 60, వరకు బార్ లను ప్రభుత్వం కేటాయించడంతో, అప్లికేష న్లు రాక, ఉన్నతాధికారులకు చెప్పుకోలేక ఎక్కడ బ్లాక్ మార్క్ పడుతుందోనని స్థానికం గా ఉన్న వైన్ షాపులతో డిపాజిట్లు కట్టించి ఎక్సైజ్ పోలీ సులు,సమస్యను పరిష్కారం చేసుకున్నట్టు సమాచారం. ఇదంతా ఎక్సైజ్ రెండు జిల్లాల ఉమ్మడి అధికారి పర్య వేక్షణలో తీవ్ర స్థాయిలో ఒత్తిళ్లు, జరిగినట్టు సమాచారం. ఉమ్మడి జిల్లాల వ్యాప్తంగా సుమారు 60 బార్ పాలసీలు. అనంతపురం నగరంలో సుమారు 40 వైన్ షాపులు ప్రతి వైన్ షాప్ లోను 35,వేలు వసూలు చేస్తున్న ఎక్సైజ్ అనంతపురం అధికారి. ప్రజా ప్రతినిధుల వైన్ షాపులు ఉన్నాయని వారు మామూలు, ఇవ్వరని,

మిగతా 3లో

# కమలానగర్లో నకిలీలు అమ్ముతున్న బడా వ్యాపారి!!

**విచారణ చేపట్టిన అధికారులు!!**

**40 షాపులకు మొబైల్ ఫోన్లో యాక్సెసరీస్ సప్లై చేస్తున్న కింగ్ మేకర్,హెూల్ సేల్ డీలర్ మొబైల్స్ షాప్ యజమాని!!**

**40 మంది షాపులవారు ప్రభుత్వానికి,, పన్నులు ఎగనామం!!**

**హెూల్ సేల్ డీలర్ ఆధ్వర్యంలో,**

**ప్రతిరోజు లక్షల వ్యాపారం!!**

**విచారణ చేపట్టిన అధికారులు!!**

**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ :** అనంతపురం నగరంలోని కమలానగర్లో ఉన్న హెూల్ సేల్ మొబైల్స్,డీలర్, నగరంలో ఉన్న అన్ని షాపులకు మొబైల్ చార్జర్లు బ్లూటూత్ లు కేబుల్స్ డిస్ప్లే,లో జీరో జీఎస్టీ తో డబ్బులు కట్టకుండా ప్రభుత్వానికి సున్నా పెడుతున్నారు... సూర్య కథనం చూసిన అధికారులు విచారణ చేపట్టారు నగరంలో 40 షాపుల వారు పన్నుల కట్టకుండా ఎగనామం, పెడుతున్నారు అని, ప్రభుత్వానికి గండి కొడుతున్నారని పూర్తిస్థాయిలో విచారణ చేస్తున్నట్లు సమాచారం. కమర్షియల్ టాక్స్ తో పాటు సేల్ టాక్స్ కూడా,కట్టకుండా, పూర్తిస్థాయిలో డబ్బులు, కట్టకుండా, ఈ 40 మంది వ్యాపారులు,, వ్యాపారాలు చేస్తున్నట్టు పక్కా సమాచారం, నగరంలో ఏది, ఒరిజినల్, ఏది నకిలీదో తెలియకుండా వీరు మేనేజ్ చేస్తూ అమ్ముతున్నారని కస్టమర్లు వాపోతున్నారు. మెయిన్ రోడ్ లో ఉన్న షోరూంలు అన్ని టాక్స్ లు ,కడుతూ. తమకు, వ్యాపారాలు జరగడంలేదని, వాపోతున్నారు.

## గృహ నిర్మాణ లక్ష్యాలను వందశాతం సాధించాలి..

➤ మొదటి పేజీ తరువాయి

అర్బన్, గోరంట్ల, ధర్మవరం అర్బన్, పెనుగొండ, సోమందేపల్లి, కనగానపల్లి మండలాల్లో జీరో పురోగతి ఉన్నందున వచ్చే వారంలోగా గణనీయమైన ఫలితాలు చూపాలని, లేనిపక్షంలో క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని సంబంధిత గృహ నిర్మాణ అధికారులను హెచ్చరించారు.అదనపు నిధులు పొందిన లబ్ధిదారులు (ఎస్సీ, బి.సిలకు రూ.50,000, ఎస్.టిలకు రూ.75,000) ఇళ్లను తక్షణమే పూర్తి చేయాలని, ఈ మేరకు వేగవంతంగా చర్యలు తీసుకోవాలన్నారు. పూర్తయిన ప్రతి ఇంటికి మరుగుదొడ్ల నిర్మాణం తప్పనిసరిగా చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. సమావేశంలో జిల్లా గృహ నిర్మాణ సంస్థ అధికారి వెంకటనారాయణ, ధర్మవరం డివిజన్ ఇంజనీరు లక్ష్మీనారాయణమ్మ, పుట్టపర్తి, రాప్తాడు, పెనుగొండ, ధర్మవరం ఉప కార్యనిర్వాహక ఇంజనీర్లు శ్రీనివాస్, శంకర్ లాల్, శివకుమార్, వెంకటేశ్వర్లు, సహాయక ఇంజనీర్లు పాల్గొన్నారు.

## డ్వామా పీడీ ఆకస్మిక పర్యటన



**పామిడి, రూరల్ మేజర్ న్యూస్ :** మండలంలోని సొరకాయలపేట, కండ్లపల్లి, ఎద్దులపల్లి గ్రామాల్లో జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ సలీంబాషా మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఉపాధి కూలీల ఈకేవైసీ రిజిస్ట్రేషన్, వేతన దారులకు పనులు కల్పించడంపై ఆరా తీశారు. ఉద్యానవన పంటలను పరిశీలిం చారు. ఎద్దులపల్లిలో రైతులు, కూలీలతో ముచ్చటించారు. రైతులు ఉద్యానవన పం టల సాగుపై దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ పథకం ఏపీఓ ఆదినారాయణమ్మ, టెక్నికల్, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# కల్వర్ట్ ను ఢీకొన్న లారీ.. డ్రైవర్ మృతి





**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని శ్రీరంగాపురం – బూదివర్తి గ్రామ మధ్యలో లారీ కల్వర్టును ఢీకొనడంతో డ్రైవర్ మృతి చెందిన సంఘటన సోమవారం రాత్రి చోటుచేసుకుంది, వివరాలు మేరకు బుధవర్తి గ్రామానికి చెందిన శంకర్ నాథ్, (40) కెఏ16–5100 నంబర్ గల లారీ సోమవారం రాత్రి బళ్లారికి వెలుతున్నా సమయంలో లారీకి స్టీరింగ్ పని చేయకపోవడం వలన బూదివర్తి మరియు శ్రీరంగాపురం గ్రామల మధ్య కొత్తగా నిర్మిస్తు బ్రిడ్జ్ వద్ద లారీ అదుపు తప్పి రోడ్డు పక్కన ఉన్న కల్వర్టును ఢీకొని కల్వర్టు లోనికి పడిపోవడంతో లారీ లోపల క్యాబిన్ లో డ్రైవర్ శంకర్ ఇరుకొని తీవ్ర రక్త గాయాలు కావడంతో చికిత్స నిమిత్త కళ్యాణదుర్గం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా, డాక్టర్ పరీక్షించి మృతి చెందాడన్నారు. మృతుని తల్లి దుర్గమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ శివ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## వాల్మీకి జయంతి ఉత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, సోదరులు

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** రామాయణ రచయిత ఆది కవి వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా గుంతకల్లు వాల్మీకి సోదరుల ప్రత్యేక ఆహ్వానం మేరకు గుంతకల్లు పట్టణం నందు వాల్మీకి సర్కిల్లో నిర్వహించిన వాల్మీకి జయంతి ఉత్సవాలలో గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం మరియు వారి సోదరులు గుమ్మనూరు నారాయణస్వామి, గుమ్మనూరు శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మొదటగా వాల్మీకి మహర్షి విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన్ను స్మరించుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ వాల్మీకి మహర్షి ఎన్నో యుగాలు గుర్తుపెట్టుకోవాల్సిన ఒక మహాసుభావుడు అని రామాయణాన్ని రచించి రాముడు చరిత్రను యావత్ భారతదేశానికి పరిచయం చేసిన మహెూన్నతుడు వాల్మీకి మహర్షి అని ఆయన కేవలం ఒక కులానికి మాత్రమే



దేవుడు కాదని అన్ని కులాలు అన్ని మతాలకు సంబంధించినటు వంటి మహెూన్నమతమైన వ్యక్తి మన వాల్మీకి మహర్షి అని ఆయన చరిత్ర కొన్ని యుగాలు నిలిచి ఉంటుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గుంతకల్ నియోజకవర్గం వాల్మీకి సోదరులు మరియు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి, మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ బిఎస్ కృష్ణారెడ్డి, తలారి ముస్తానప్ప, ముక్కన్న గారి గుణశేఖర్, మాచర్ల ఎల్లప్ప, చాముండేశ్వర, సూర్యనారాయణ, కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జీఎస్టీ సంస్కరణలపై విద్యార్థులకు అవగాహన

**జీఎస్టీ తగ్గింపు పై అవగాహన కల్పిస్తున్న ఎంపీడీవో వి. జయ రాములు**



**గుమ్మగట్ట, మేజర్ న్యూస్:** మంగళవారం గుమ్మగట్ట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు కేంద్ర ప్రభుత్వం తీసు కున్నటువంటి ప్రతిష్టాత్మక నిర్ణయం జీఎస్టీ పై అవగాహన కల్పిస్తూ జిల్లా ఉన్నత పాఠశాల మరియు మహాత్మా గాంధీ జ్యోతిరావు పూలే ఆశ్రమ పాఠశాల అలాగే కస్తూరిబా గాంధీ స్కూల్ లలో ప్రధానోపాధ్యాయుల సమక్షంలో ఎంఈఓ 1 పి.సోమశేఖర్ ఆధ్వర్యంలో పిల్లలకు జీఎస్టీ పై క్విజ్ పోటీలు నిర్వహించడం జరిగింది.అలాగే ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా గుమ్మగట్ట మండల అభివృద్ధి అధికారి ఎంపీడీవో వి జయ రాములు ఈ సందర్భంగా ఎంపీడీవో విజయ్ రాములు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ భారం తగ్గించిన జిఎస్టిపై పిల్లలకు అవగాహన కల్పించి జిఎస్టి పై పలు సూచనలను2.0 లో స్లాబ్స్ వస్తువులు అమ్మకాలు కొనుగోలు ఉపాధి కల్పన మొదలగు అంశాలపై విశ్లేషణాత్మకంగా విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయులు అబ్బాస్ మరియు వారి సిబ్బంది అలాగే ఎంఈఓ స్టాఫ్ గుమ్మగట్ట సచివాలయ సిబ్బంది రంగసముద్రం వెల్ఫేర్ అసిస్టెంట్లు పాల్గొనడం జరిగినది.

## జిల్లాకు చేరిన 988.875 మెట్రిక్ టన్నుల యూరియా



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** స్పిక్ కంపెనీ కి చెందిన యూరియా 988.875 మెట్రిక్ టన్నుల యూరియా మంగళవారం జిల్లాకు చేరుకున్నట్లు అనంత పురం డివిజన్ ఏడిఏ అల్తాఫ్ అలీ ఖాన్ తెలియజేశారు. నగర శివారులోని రైల్వే వేగన్లకు చేరిన యూరియాను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఏడిఏ మాట్లాడుతూ జిల్లాకు చేరిన యూరియాలో మార్క్ ఫెడ్ కు 649.98మెట్రిక్ టన్నులు, ప్రైవేటు డీలర్లకు 338.895మెట్రిక్ టన్నుల యూరియాను జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.

## మానసిక వ్యాధులపై ఆరోగ్య సిబ్బందికి అవగాహన



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా మానసిక ఆరోగ్య నిపుణులు డాక్టర్ విశ్వనాథరెడ్డి ఆధ్వర్యంలో ఆరోగ్య సిబ్బందికి మానసిక వ్యాధులపై అవగాహన కల్పించినట్లు డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ ఎస్. ఎండి షఫీ తెలిపారు. మంగళవారం ఆశా డే సందర్భంగా ఆశా కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బందికి డాక్టర్ విశ్వనాథ్ రెడ్డి మానసిక ఆరోగ్యం పట్ల దిశా నిర్దేశం చేశారు. అక్టోబర్ 4వ తేదీ నుంచి 10వ తేదీ వరకు జరిగే వారోత్సవాల్లో భాగంగా ఆరోగ్య సేవల అందుబాటు – విపత్తులు, అత్యవసర పరిస్థితుల్లో మానసిక ఆరోగ్యం అనే అంశంపై సిబ్బందికి వివరించారు. వరదలు, భూకంపం, వడదెబ్బ తదితర ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ముందస్తు చర్యల్లో భాగంగా మానసికంగా సంసిద్ధత కావాలని గుర్తు చేశారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ నాగ రంగయ్య, హెల్త్ సూపర్వైజర్లు శేఖర్, స్వర్ణలత, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఏఆర్ కానిస్టేబుల్ ఇంటిలో వికసించిన బ్రహ్మ కమలాలు



**అనంతపురం క్రైమ్, మేజర్ న్యూస్ :** అనంతపురం రహమత్ నగర్ లో నివాసం ఉంటున్న ఏఆర్ కానిస్టేబుల్ రామచంద్ర ఇంటిలో ఒకేసారి నాలుగు బ్రహ్మ కమలాలు వికసించాయి. వీటిని చూడడం కూడా ఎంతో శుభప్రదం అని ప్రతీతి. దీంతో స్థానిక ప్రజలు బోయ రామచంద్ర పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా బ్రహ్మ కమలం చెట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహించడం విశేషం.

## భారీ ఏర్పాట్ల మధ్య వాల్మీకి జయంతి...

➤ మొదటి పేజీ తరువాయి





ప్రకటించి వాల్మీకులకు అండగా నిలిచామన్నారు. పట్టణ అభివృద్ధికి ప్రజలు, అధికారులు, పార్టీ కార్యకర్తలు, నాయకులు, పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే సురేందర్ బాబు పిలుపునిచ్చారు. గత పాల కుల నిర్లక్ష్యంతో కళ్యాణ్ దుర్గం అభివృద్ధి నోచుకోలేదన్నారు. కళ్యాణ్ దుర్గం నియోజకవర్గం చూసి నా మనసు చెల్లించిందన్నా రు. మన పక్కనున్న రాయదుర్గం, మడకశిర, ఉరవకొండ, నియోజకవర్గాలు రోడ్లు వెడల్పు చేసి అభివృద్ధి చేసుకున్నారని అన్నారు. త్వరలో కళ్యాణదుర్గం పట్టణంలో రోడ్లు వెడల్పు, డ్రైనేజీలు, విద్యుత్ లైట్లు తో సుందరంగా తీర్చిది ద్దామని ఆయన అన్నారు. రాబోయే రోజుల్లో కళ్యాణదుర్గం వాల్మీకి సర్కిల్ అభివృద్ధి చేసి కళ్యాణ్ దుర్గం వాల్మీకి సర్కిల్ వైపు రాష్ట్ర ప్రజలు చూసేటట్టు చేస్తాను అని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమం లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వాల్మీ కి డైరెక్టర్ వై. పి రమేష్, మార్కెట్ యార్డ్ చైర్మన్ లక్ష్మీదేవి, వైస్ చైర్మన్ రాజశేఖర్, కన్వీనర్లు శివన్న, ధనుంజయ్య, శ్రీరాములు, టి ఆర్ తిప్పేస్వామి, సర్పాస్ వలి, గోళ్ల వెంకటేష్, మాజీ కోఆప్షన్ మెంబర్ అన్వర్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## బెలుగుప్పలో సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ పై ర్యాలీ



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప మండలం కేంద్రంలో సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్ పై మంగళవారం అధికారులు నాయకులు విద్యార్థులు ర్యాలీ చేపట్టారు. అనంతరం మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న జీఎస్టీ 2.0 సంస్కరణలు, సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్ పై సెప్టెంబర్ 25 నుండి అక్టోబర్ 19 వరకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతోందన్నారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు, ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల కు అవగాహన కల్పించి, వ్యాస రచన పోటీలు, మరియు వక్తృత్వ పోటీలు నిర్వహించడం జరిగింది. అలాగే జీఎస్టీ పై ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు జిల్లా కార్యదర్శి మల్లికార్జున, ఉపాధ్యక్షుడు పెద్ద తిప్పయ్య, ఎంఈఓ హరికృష్ణ, ప్రధానోపాధ్యాయులు వెంకటప్రసాద్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ షాషావలి, లెక్చరర్ చౌడన్న, శివయ్య, శైలబాయి, చిరంజీవి, టిడిపి నాయకులు మాజీ ఎంపిటిసి కెంచరాముడు, ధనంజయ రెడ్డి, బిజెపి నాయకులు మనోహర, సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కమలానగర్లో క్షుద్ర పూజల బాబా!!

**క్షుద్ర పూజలు చేసి అమ్మవారిని ఆ వాహనం చేసుకొని**

**మద్యం తాగడం మానిపిస్తానని నరదృష్టి తీసివేస్తానని మహిళతో**

**రూ.3 లక్షల తీసుకుని నిలువునా మోసం!!**

**ఇన్స్టాగ్రామ్ లో చూసి మోసపోయిన అనంతపురం మహిళ!!**

**పోలీసులను ఆశ్రయించిన మహిళ!!**

**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ :** అనంతపురం నగరంలోని కమలానగర్ లో ఉన్న ఓ మాంత్రికుడు తాను మద్యం తాగడం మానిపిస్తానని క్షుద్ర పూజలు చేసి నరదృష్టి తీసివేస్తానని చండీయాగం చేస్తానని పలుమార్లు సోషల్ మీడియాలో ప్రకటన లిస్టు బాధితుల దృష్టిని ఆకర్షిస్తున్నాడు. ఇన్స్టాగ్రామ్ చూసి మోసపోయిన మహిళ అతడి వద్దకు వెళ్లి తన భర్త మద్యం తాగుతున్నాడు అని మద్యం పంపించాలని చెప్పగా 60 వేల రూపాయల తీసుకున్నాడు మాంత్రికుడు దీంతోపాటు నీ భర్తకు నర దిష్టి ఉందని చండీ యాగం చేస్తానని ఆయురారోగ్య ఐశ్వర్యాలు సిద్ధిస్తాయని నమ్మబలకి సుమారు మూడు లక్షల రూపాయలను పక్కా మోసం చేసి మహిళ వద్ద నుంచి తీసుకున్నాడు. ఇంట్లో ఉన్న బంగారాన్ని తాకట్టు పెట్టి మూడు లక్షల రూపాయలు ఇవ్వడంతో ఇంట్లో తన భర్త బంగారం ఎక్కడని నిలదీయగా అసలు విషయం బయటకు వచ్చింది తన డబ్బు తనకు ఇవ్వాలని మాంత్రికుడు వద్దకు వెళ్లి మహిళా అడగగా మాంత్రికుడు అంతా దైవేచ్ఛ,అని. పూజలకు అంతా ఖర్చయిపోయిందని చేతులెత్తేశాడు. మీ ఆయనకు ఉన్న నరదృష్టి పోకుండా ఆయన నీ మీద అనుమానం పెట్టుకున్నారని మరొక మహిలతో వ్యవహారం నడుపుతున్నాడని, అవన్నీ తీసివేయాలంటే ఇంకా రెండు లక్షల తీసుకురావాలని మహిళకు నమ్మబలికాడు. దీంతో తీవ్ర ఆవేదన వ్యక్తం చేసిన మహిళ స్థానికంగా ఉన్న పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది పోలీసులు పూర్తిస్థాయిలో, విచారిస్తున్నారు.

## తహసిల్దార్, ఎంపీడీవో కార్యాలయాల్లో ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు

### మహర్షి వాల్మీకి జీవితం అందరికీ ఆదర్శం



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు తహసిల్దార్ ఎంపీడీవో కార్యాలయం నందు మంగళవారం ఉదయం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున పాల్గొనగా తహసిల్దార్ అనిల్ కుమార్, ఎంపీడీవో లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో తొలుత వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం నాయకులు అధికారులు మాట్లాడుతూ రామాయణాన్ని మహాఅద్భుత కావ్యంగామలిచి జాతికి సన్మార్గాన్ని నిర్దేశించిన మహోన్నత వ్యక్తి మహర్షి వాల్మీకి అని, సమ సమాజ స్థాపనకు, ప్రపంచ మానవాళికి మానవతా విలువలు నేర్పిన మహనీయుడు వాల్మీకి మహర్షి అని, రామనామ స్మరణతో, తపస్సు చేసి ఆత్మ జ్ఞానిగా వెలుగొందిన మహానుభావుడని తెలిపారు. తపస్సు వలన రుషిగా మారి రామాయణాన్ని సుమారు 23 వేల శ్లోకాలతో రచన చేసి భారత వనిలో ఆదికవిగా నిలిచాడని తెలిపారు. వాల్మీకి మహర్షి జాతికి చేసిన సేవలు చరిత్రపుటల్లో చిరస్థాయిగా నిలుస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ అనిల్ కుమార్, ఎంపీడీవో లక్ష్మీనారాయణ, టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున, డిప్యూటీ తహసిల్దార్ లు గురుబ్రహ్మ, మధుసూదన్ రావు, ఆర్ఐ నగేష్, ఏపీవో మురళి కృష్ణ, సర్పంచ్ రామ్మోహన్ చౌదరి పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

## జీఎస్టీ సంస్కరణలతో అన్ని వర్గాలకు ఊరట

### ఎంఈఓ హెచ్ ఈశ్వరప్ప



ఉరవకొండ, మేజర్ న్యూస్ : కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీఎస్టీ సంస్కరణలతో అన్ని వర్గాల ప్రజలకు ఊరట కలిగించిందని మండల విద్యాశాఖ అధికారి హెచ్. ఈశ్వరప్ప తెలిపారు. మంగళవారం స్థానిక మండల వనరుల కేంద్రంలో ఎంఈఓ హెచ్. ఈశ్వరప్ప ఆధ్వర్యంలో సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వం అన్ని వర్గాలకు ప్రయోజనం కలిగే విధంగా జీఎస్టీ ని తగ్గించడంతో వారి జీవనోపాధికి కాస్త వెసులుబాటు లభించింది అని గుర్తు చేశారు. సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ 2 పి. రమాదేవి, జడ్పీ ఉన్నత పాఠశాల ( సెంట్రల్ ) హెచ్ఎం శివప్ప, సి ఆర్ పి లు గంగప్ప, పర్వతన్న, సాయి గీత, వన్నూరప్ప, స్వచ్ఛభారత్ మండల కోఆర్డినేటర్ ఎం. జయ ప్రకాష్ గౌడ్, విద్యార్థులు పాల్గొన్నారు.

## మంత్రి కేశవ్ ను కలిసిన లత్తవరం తాండా తెదేపా శ్రేణులు



ఉరవకొండ, మేజర్ న్యూస్ : రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ను మండలంలోని లత్తవరం తాండా తెదేపా శ్రేణులు మర్యాదపూర్వకంగా కలిశారు. మంగళవారం స్థానిక తెదేపా కార్యాలయంలో ఆర్థిక మంత్రి కేశవ్ ను కలిసిన లత్తవరం తాండ పార్టీ శ్రేణులు ఆయనకు పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. మంత్రి పయ్యావుల, ఆయన సోదరులు తెదేపా నాయకులు పయ్యావుల శ్రీనివాసులు ఆదేశాల మేరకు మాజీ సర్పంచ్ బోధపాటి గోవిందప్ప ఆధ్వర్యంలో లత్తవరం తాండ గ్రామానికి చెందిన ఎం. సునీతమ్మ మండల సమాఖ్య లీడర్ గా ఎంపికైనందుకు స్థానిక తెలుగుదేశం శ్రేణులు వారికి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో లత్తవరం తాండ తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా పోషణ మాసోత్సవాలు



గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : పోషణ మాసోత్సవాల్లో భాగంగా పట్టణంలోని దండుమిట్ట ఒకటి అంగన్వాడి సెంటర్ నందు పోషణ మాసోత్సవం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం ఐసిడిఎస్ సూపర్వైజర్ జే పద్మావతి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రీ స్కూల్ సంబంధిత తల్లులకు ప్రారంభ శిశు సంరక్షణ గురించి తల్లులకు అవగాహన కల్పించారు. ప్రతి అంగన్వాడీ కేంద్రంలో తల్లిదండ్రుల సమక్షంలో ఈసీసీఈ సెషన్స్ పిల్లల సమగ్ర అభివృద్ధి కోసం పిల్లలకు కథలు చెప్పడం, పాటలు, సృజనాత్మక కార్యకలాపాల ద్వారా బోధన జరిగిందన్నారు. ఈ విధానం ద్వారా పిల్లలు ఆనందదాయకమైన వాతావరణంలో నేర్చుకోవడమే కాకుండా వారి భాష నైపుణ్యాలు, సామూహిక వైఫల్యాలు సృజనాత్మక కూడా అభివృద్ధి చెందుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం భాను, అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ



శింగనమల పీసీ ఇంచార్జ్, మేజర్ న్యూస్ : జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని భ్రమరాంబ దేవి మంగళవారం బుక్కరాయ సముద్రం ఆకస్మిక తనికి చేయడం జరిగింది. ఇందులో భాగంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ ప్రస్తుతం జిల్లాలో మండల ఆరోగ్య కేంద్రాల్లో పనిచేస్తున్నటువంటి వైద్యాధికారులు వారి యొక్క డిమాండ్స్ కోసం విధుల బహిష్కరణల చేస్తూ ఉద్యమం లోకి వెళ్లడం జరిగింది. మేము ప్రత్యేకంగా ఇక్కడ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు ఇబ్బందులు లేకుండా వైద్యాధికారులను నియమించడం జరిగింది. కాబట్టి రోగులు ఎటువంటి ఇబ్బంది లేకుండా చేయవలసిందిగా తెలియజేశారు అలాగే ఇక్కడ ఉన్నటువంటి సిబ్బంది రోగులకు ఎటువంటి ఇబ్బందులేకుండా సిబ్బంది అందరూ సెలవులు తీసుకోకుండా ఇక్కడ పనిచేయాల్సిందిగా ఆదేశించడం అయినది. ఈ సందర్భంగా పి హెచ్ సి సిబ్బంది ఫార్మసీ ఆఫీసర మహబూబ్ మరియు ల్యాబ్ టెక్నీషియన్ శ్రీనివాసులు మేల్ స్టాఫ్ నర్స్ నారాయణ నాయక్ సూపర్వైజర్లు విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వాల్మీకి జయంతి మహోత్సవం

బ్రహ్మసముద్రం, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని బైరసముద్రం గ్రామంలో



మంగళవారం రామాయణ గ్రంథ రచయిత, ఆర్ సి వాల్మీకి జయంతి మహోత్సవములు గ్రామ ప్రజలు ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో మొదటగా ప్రజలు అందరూ కలిసి వాల్మీకి మహర్షి కి నివాళులర్పించి పూలమాలలు వేశారు. అనంతరం వక్తలు అనంతరం వక్కలు మాట్లాడుతూ మాట్లాడుతూ ఏ ఒక్క బోయ కులానికే కాదు యావత్ ప్రపంచంలో ఉండే అందరికీ కూడా గురువు లాంటివాడని, తన రచనల ద్వారా సమాజాన్నింలో మానవులు ఏ విధంగా జీవనం గడపాలో చాకచక్యంగా తన రచనల ద్వారా ప్రపంచానికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మన్న, సిద్దయ్య, ఎమ్మార్పీఎస్ నాగరాజు, వేపాకుల చిన్నపాతలు, మృత్యుంజయ, సూరయ్య గారి నరేష్, ఈకలు ఓబయ్య, తప్పల ఆంజనేయ, పూజారి రాజు, కుంట పాలప్ప గారి చిత్తయ్య, గారింటి లింగన్న, టైలర్ రాజశేఖర్ తదితరులు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## అనంతపురం జిల్లాలో దొంగల బీభత్సం!

**రాయదుర్గం, అనంతపురం. నగర శివారులలో వరుస**

**దొంగతనాలతో దడ పుట్టిస్తున్న దొంగలు!!**

**వరుస పండుగలు రావడంతో దొంగలు స్వైర విహారం!!**

**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ :** అనంతపురం నగర శివారులోని కేశవరెడ్డి పబ్లిక్ స్కూల్లో దొంగలు 2 లక్షల రూపాయలను దొంగతనం చేశారు రెండు రోజుల క్రితం దక్షిణామూర్తి నగర్ లో రెండు ఇళ్లల్లో చోరీ చేసి సుమారు 10 తులాల బంగారాన్ని దొంగతనం చేశారు పోలీసులు లోతుగా దర్యాప్తు చేపట్టారు రాయదుర్గంలో కూడా చాలాచోట్ల దొంగతనాలు చేసినట్లు సమాచారం గత కొన్ని రోజులుగా అనంతపురం జిల్లా వ్యాప్తంగా వరుస దొంగతనాలతో పాటు బ్యాగ్ లిఫ్టింగులు కూడా దొంగతనాలు జరుగుతున్నాయి పోలీసులు ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నప్పటికీ ప్రజల అప్రమత్తత కారణంగా చోరీలు జరుగుతూనే ఉన్నాయి. పండగల పూట పోలీసులు ఊర్లకు వెళ్లేటప్పుడు పోలీసులకు చెప్పి వెళ్లాలని అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని బంగారాన్ని జాగ్రత్తలు చేసుకునే వెళ్లాలని చెప్పినప్పటికీ ప్రజలు అప్రమత్తతగా ఉండడంతో చోరీలు జరుగుతూనే ఉన్నాయి పూర్తిస్థాయిలో క్లూస్ టీమ్ తో పోలీసులు లోతుగా దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం.

## బ్యాంకింగ్ సేవలకు అంతరాయం

**కూడేరు మేజర్ న్యూస్ :** కూడేరు మండల కేంద్రంలోని అనంత గ్రామీణ బ్యాంక్ నందు బ్యాంకింగ్ సేవలకు అంతరాయం అంతరాయం ఉండునట్లు బ్యాంక్ మేనేజర్ మంగళవారం విలేకరుల కు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 9వ తేదీ సాయంత్రం 6 గంటల నుండి 13 10 2025 ఉదయం 10:00 వరకు అన్ని ఆర్థికపరమైన బ్యాంకింగ్ సేవలు మరియు అన్ని ఆన్లైన్ లావాదేవీలు యూపీఐ, మొబైల్ బ్యాంకింగ్, ఏటీఎం ఇంటర్నెట్ బ్యాంకింగ్, మొదలైన సేవలు అందుబాటులో ఉండవని తెలియజేశారు. వారి ఆర్థిక లావాదేవీలను తగువిధంగా ప్రణాళికను రూపొందించుకోవాల్సిన గా ఖాతాదారులకు అభ్యర్థించాడు.

## నూతన బార్ పాలసీలో వైఫల్యం చెందిన ఎక్సైజ్ ఉమ్మడి జిల్లాల అధికారి!!

▸▸ మొదటి పేజీ తరువాయి

అందరి వద్ద, చెబుతూ,లో, లోపల మామూలు, విస్తారంగా తీసుకుంటున్నారని తీవ్రస్థాయిలో ఆరోపణలు.అనంతలో ఎక్సైజ్ అధికారులు ఒక్కొక్కరు ఒక్కోలా వ్యవహరిస్తూ తమ దందా కొనసాగిస్తున్నట్లు సమాచారం!! అనంతపురం నగరంలో ముగ్గురు ఎక్సైజ్ అధికారులు ఉన్నారు. వీరు, ఎల్లవేళలా విధులు నిర్వహిస్తూ అనంతపురం నగరంలో అన్నిచోట్ల ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రతిరోజు విధులు నిర్వహిస్తున్నట్లు సమాచారం ,కింద సిబ్బంది బాగా పనిచేస్తున్నప్పటికీ వారిపై ఎక్సైజ్ ఉమ్మడి జిల్లాల అధికారి, ఆయనతోపాటు, ఎక్సైజ్ అనంతపురం అధికారి, తీవ్రస్థాయిలో ఇబ్బంది పెడుతున్నట్టు సమాచారం.

## బిజెపి నాయకులు ఆధ్వర్యంలో ఘనంగా వాల్మీకి జయంతి మహోత్సవం



కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ : వాల్మీకి జయంతి సందర్భంగా వాల్మీకి సర్కిల్లో బిజెపి నాయకులు వాల్మీకి విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా వాల్మీకి జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. జిల్లా ఉపాధ్యక్షుడు దేవరాజ్, సీనియర్ నాయకులు తలారి సోము, సుబ్రహ్మణ్యం, సునీలు, చెక్కా సుబ్రహ్మణ్యం, రామకృష్ణ, బండి సుధా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు



బ్రహ్మసముద్రం, మేజర్ న్యూస్ : కళ్యాణదుర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్రబాబు ఆదేశాల మేరకు బ్రహ్మసముద్రం మండలంలోని గోవిందయ్యదొడ్డిలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. వాల్మీకి మహర్షి విగ్రహానికి మండల కన్వీనర్ పాలబండ్ల శ్రీరాములు జడ్పీటీసీ సభ్యురాలు ప్రభావతి, తహసీల్దార్ సుమతి, సింగల్ విండో అధ్యక్షులు అంకె ఓబులేసు, సంతే కొండాపురం సర్పంచ్ మల్లి, క్లస్టర్ ఇంచార్జ్ వన్నూరుస్వామి, నాగరాజు, మండల ప్రధాన కార్యదర్శి భీమప్ప, టీడీపీ నాయకులు, వాల్మీకి సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# మహర్షి వాల్మీకి బోధనలు ఆచరణీయం

## రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ఆదికవి మహర్షి వాల్మీకి రచించిన రామాయణ మహాకావ్యం ప్రపంచానికే మార్గదర్శకంగా నిలిచిందని, కుటుంబ విలువలు, పితృ వాక్య పరిపాలన, సోదర భావం, భార్యాభర్తల అన్యోన్యత రామాయణ మహాకావ్యం లో ఇనుమడింప చేసిన మహర్షి వాల్మీకి భావితరాలకు ఆదర్శనీయుడని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు. మహర్షి వాల్మీకి జయంతి వేడుకలను మంగళవారం స్థానిక తెదేపా కార్యాలయంలో నిర్వహించగా ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పార్టీ నాయకులతో కలిసి వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు సమర్పించి ఘన నివాళులు అర్పించారు. మంత్రి కేశవ్ మాట్లాడుతూ రాష్ట్ర పండుగగా వాల్మీకి జయంతిని జరుపుకోవడం ఎంతో సంతృప్తినిచ్చినట్లు తెలిపారు. వాల్మీకి ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని, వాల్మీకులు ఐక్యంగా మెలగాలని సూచించారు. వాల్మీకి బోధనలు నేటి తరానికి చేరితే సమాజంలో మానవత్వం పరిమళిస్తుందని తెలిపారు. ఇతిహాసంలో ఒకటైన వాల్మీకి రామాయణం సమాజానికి శాశ్వత సందేశంగా నిలిచిందని పేర్కొన్నారు. ఆధ్యాత్మిక చరిత్రకు రామాయణం పునాది లాంటిదని తెలిపారు. అనంతరం రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజలు, నాయకుల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు రేగాటి నాగరాజు, దేవినేని పురుషోత్తం, జంగడి గోవిందు, ప్యారం కేశవానంద, ఎర్రగుంట్ల వెంకటేశులు, ఇంద్రావతి సుధాకర్, మాజీ ఎంపీటీసీ సుంకన్న, కుమారస్వామి, వార్డు సభ్యుల నిరంజన్ గౌడ్, ఆటో శీనా, బి.గోపాల్, శంకర సుదర్శన్, మాజీ వైస్ ఎంపీపీ పెద్దకోట్ల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# నేత్ర దానంతో ఇద్దరి జీవితాల్లో వెలుగులు



**అనంతపురం, మేజర్ న్యూస్:** నేత్రదానంతో ఇద్దరి జీవితాల్లో వెలుగులు నింపిన ఘటన మంగళవారం సాయంత్రం చోటుచేసుకుంది. కొత్తచెరువు మండల కేంద్రానికి చెందిన శంకర్ రెడ్డి అనే వ్యక్తి కియా సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. దీంతో వారి కుటుంబ సభ్యులు నేత్రదానం చేసి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి కేంద్రంలో ఉన్న ఎల్వి ప్రసాద్ కంటి ఆసుపత్రి ప్రతినిధి కి వారు నేత్రాలను అందించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని ఫోరెన్సిక్ విభాగం అధిపతి డాక్టర్ శంకర్ నాయక్ నేతృత్వంలో విజయవంతంగా నేత్రదాన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఎల్వి ప్రసాద్ ప్రతినిధి తెలియజేశారు. వారి కుటుంబ సభ్యులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతతో అవయవ దానం కంటి దానం ను ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు.

# అలంకరాయునిపేట గ్రామాభివృద్ధిపై ఎమ్మెల్యేల సమీక్షా సమావేశం



**శింగనమల, మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా శింగనమల నియోజకవర్గం లోని శింగనమల మండలం అలంకరాయునిపేట గ్రామాభివృద్ధి కార్యక్రమాలపై మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు తో కలిసి మండలస్థాయి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించినట్లు శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ తెలియజేశారు. అలంకరాయునిపేట గ్రామంలో దశాబ్దాలుగా పేరుకుపోయిన సమస్యల పరిష్కారం, గ్రామాభివృద్ధి పనుల వేగవంతంపై అధికారులతో చర్చించారు. అనంతరం అలంకరాయునిపేట గ్రామస్తులతో సమావేశమై, రానున్న అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ చురుకుగా పాల్గొని, గ్రామ అభివృద్ధిలో భాగస్వాములవ్వాలని సూచించారు.

# వాల్మీకి మహర్షి సన్మార్గాన్ని చూపించిన మహనీయుడు

## మాజీ ఎంపీ తలారి రంగయ్య

**వైసీపీ కార్యాలయంలో ఘనంగా వాల్మీకి జయంతి**

**మహర్షి జయంతి వేడుకల్లో పంచకట్టులో దర్శనమిచ్చిన మాజీ ఎంపీ**

**కళ్యాణదుర్గం, మేజర్ న్యూస్ :** వాల్మీకి మహర్షి సన్మార్గాన్ని చూపించిన మహనీయుడని కళ్యాణదుర్గం వైసీపీ ఇన్చార్జ్, మాజీ ఎంపీ తలారి రంగయ్య అన్నారు. పట్టణంలోని వైఎస్సార్సీపీ కార్యాలయంలో ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా తలారి రంగయ్య పంచకట్టులో దర్శనమిచ్చి వాల్మీకి సోదరులను ఆకట్టుకున్నారు. అనంతరం కార్యాలయంలో వాల్మీకి మహర్షి చిత్రపట్టా నికి పూలమాలవేసి జయంతి వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా తలారి రంగయ్య మాట్లాడుతూ వాల్మీకి మహర్షి పవిత్రమైన రామాయణ గ్రంథాన్ని రచించి, చరిత్రలో ఆదర్శ ప్రాయుడిగా మహోన్నతమైన జీవితాన్ని గడిపారని తలారి రంగయ్య అన్నారు. వాల్మీకి మహర్షి రచించిన రామాయణం చదివితే ప్రతి ఒక్కరు సన్మార్గం వైపు ఉంటారన్నారు. మహర్షి రచించిన గ్రంథాన్ని



తరతరాలు మారిన మహర్షి గ్రంథం ఆదర్శంగానే ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో వాల్మీకి కులస్తుల కులదైవం అయినా వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు ప్రతి వాల్మీకి కులస్తులు పండుగగా జరుపుకోవాలని తలారి రంగయ్య పిలుపునిచ్చారు. జయంతి సందర్భంగా పార్టీ కార్యాలయంలో వైసీపీ నాయకులకు, వాల్మీకి కులస్తులకు, ప్రజలకు తలారి రంగయ్య ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తలారి రాజ్ కుమార్, కన్వీనర్లు, గోళ్ళ సూరి, సుధీర్, ఎమ్మెస్ హనుమంత రాయుడు, పాల బండ్ల చంద్రశేఖర్ రెడ్డి, ఎంపీపీలు, మారుతమ్మ, ఆంజనేయులు, చంద్రశేఖర్ రెడ్డి, జడ్పిటిసి బొమ్మయ్య, తలారి సత్తి, సెట్టూరు తిప్పేస్వామి, తలారి చరణ్, దొడగట్ట మురళి, నాగలక్ష్మి, ప్రియాంక, బిక్కీ హరి, సూరి, విజయ్ కుమార్, వైసీపీ నాయకులు, వాల్మీకి సోదరులు, ప్రజలు, పెద్ద సంఖ్యలు పాల్గొన్నారు.



# సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఫ్యాప్టో సమర శంఖం





సమస్యల పరిష్కారమే లక్ష్యంగా సమర శంఖం పూరించిన ఫ్యాప్టో పిలుపుని అందుకున్న అనంత ఉపాధ్యాయ లోకం ఉప్పెనలా విజయవాడకు తరలి వెళ్ళింది. ట్రైన్లు, స్లీపర్ కోచ్ బస్సులు, కార్లు, తుఫాన్ లు, ఇతర వాహనాల్లో పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు. అనంతపురం జిల్లా లోని 31 మండలాల్లో మంగళవారం 1596 ఉపాధ్యాయులు సెలవు పెట్టారు. అనంత జిల్లా నుండి ఇంత పెద్ద సంఖ్యలో సెలవు పెట్టడం గమనార్హం. ఏదేమైనప్పటికీ హక్కుల సాధన కోసం ఉపాధ్యాయ వర్గం కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఒకటిన్నర సంవత్సర కాలంలోనే ఇంత భారీ ఉద్యమాన్ని నిర్మించడం విశేషం. భవిష్యత్తు ఉద్యమాలు మరింత తీవ్రస్థాయిలో ఉంటాయని.. ఇప్పటికే ఈ నెల 10వ తేదీ నుంచి బోధ నేతర కార్యక్రమాలకు స్వస్తి పలుకుతామని అల్టిమేటం ఇచ్చారు.

**అనంతపురం విద్య మేజర్ న్యూస్**

### ప్రజా సమస్య పరిష్కారం కోసం

# ప్రతినిత్యం అధికారులు అందుబాటులో ఉండాలి

## గ్రామ సభలో పాల్గొన్న ఎమ్మెల్యే జేసీ



**తాడిపత్రి, మేజర్ న్యూస్ :** ప్రజా సమస్య పరిష్కారం కోసం ప్రతిని త్యం అధికారులు అందుబాటులో ఉండాలి అని ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి పేర్కొన్నారు. పెద్దపప్పూరు మండల పరిధిలోని అమ్మల దీన్నే గ్రామంలో మంగళవారం అధికారులు గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలో సమస్యలు ఏమైనా ఉన్నాయా అంటూ ప్రజలను స్వయాన అడిగి తెలుసుకున్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం అధికారులు సత్వరమే స్పందించాలని ఎమ్మెల్యే జెసి అధికారులకు సూచించారు. అలాగే గ్రామ అభివృద్ధి కోసం నిత్యం,ప్రతిక్షణం అధికారుల పర్యవేక్షణ ఉండాలని అన్నారు.గ్రామాల్లో తాగునీటి సమస్య, మురికి కాలువల నిర్వహణ, విద్యుత్తు వంటి సదుపాయాలు కల్పనకు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, సచివాలయ అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించిన నగర కమిషనర్ బాలస్వామి




**అనంతపురం కార్పొరేషన్ మేజర్ న్యూస్ :** రోజువారి పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా నగర కమిషనర్ బాలస్వామి మంగళవారం విద్యుత్ నగర్ సర్కిల్ దగ్గర పారిశుద్ధ్య కార్మికులు చేస్తున్న రోడ్ల పరిశుభ్రతా పనులను పర్యవేక్షించారు. శుభ్రపరచిన చెత్తకుప్పలను కూడా వెంటనే తొలగించాలని అక్కడ ఉన్న పారిశుద్ధ్య కార్మికులను ఆదేశించారు. విద్యుత్ నగర్ సర్కిల్ కాయగూరల వ్యాపారస్తులకు సింగల్ యూజ్ ప్లాస్టిక్ వాడకూడదని తెలియజేశారు. వాడిన యెడల నిబంధనల మేరకు జరిమానా విధించడం జరుగుతుందనే విషయాన్ని హెచ్చరించారు. అదేవిధంగా వాటికి తగిన ప్రత్యామ్నాయ ఏర్పాట్లను చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రి రోడ్డు ట్రాక్టర్ ద్వారా చెత్త సేకరిస్తున్న పనులను పర్యవేక్షించారు. అక్కడున్న పారిశుద్ధ్య కార్మికులకు ఇదే విధంగా ప్రతిరోజు నిర్ణీత సమయం లోపల చెత్త సేకరణ జరిగేలా చూసుకోవాలని ఆదేశించారు. నగరంలోని ప్రధాన రహదారుల్లో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. బళ్లారి రోడ్డు అన్నా క్యాంటీన్ ను సందర్శించి, అల్పాహార నాణ్యతను పరిశీలించి, సిబ్బందికి అన్నా క్యాంటీన్ లో పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని తగిన సూచనలు చేశారు.





## కూటమి పార్టీల ఐక్యతతోనే

# ఏపీలో సుపరిపాలన

**రైతు సంక్షేమమే కూటమిప్రభుత్వ ధ్యేయం.**

**గత ఐదేళ్ల వైసిపి పాలనలో రైతులు పడిన కన్నీటి వ్యథలు ఇప్పటికి చేరగలేదు**

**కొత్తచెరువు మార్కెట్ యార్డ్ పాలకవర్గ సభ్యులు రైతుల అభివృద్ధికి పనిచేయాలి.**

**రాష్ట్రంలో ఆదర్శ మార్కెట్ యార్డ్ గా కొత్తచెరువు నిలపాలి**

**పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి వెల్లడి**

**అట్టహాసంగా కొత్తచెరువు మార్కెట్ యార్డ్ పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం**

**హాజరైన మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి జనసేన ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు అహుడా చైర్మన్ వరుణ్ , బిజెపి జిల్లా అధ్యక్షులు శేఖర్.**

**కొత్త చెరువు, మేజర్ న్యూస్:** కూటమి పార్టీల ఐక్యతతోనే ఆంధ్రప్రదేశ్లో కూటమి ప్రభుత్వం సుపరిపాలన సాగిస్తోందని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. నియోజకవర్గంలోని కొత్తచెరువు మండల కేంద్రంలో మంగళవారం ఏర్పాటుచేసిన కొత్తచెరువు మార్కెట్ యార్డ్ పాలకవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తోపాటు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, ఉమ్మడి జిల్లాల జనసేన అధ్యక్షులు అహుడా చైర్మన్ వరుణ్ ,బిజెపి జిల్లా అధ్యక్షులు శేఖర్, నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ పత్తి చంద్రశేఖర్ లు ముఖ్య అతిథులుగా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. కొత్తచెరువు మార్కెట్ యార్డ్ చైర్మన్గా జనసేనకు చెందిన పూల శివప్రసాద్ వైస్ చైర్మన్ గా టిడిపికి చెందిన సోమగుట్ట ప్రేమ్ నాథ్ రెడ్డితో పాటు 13 మంది డైరెక్టర్లు ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 15 మాసాల్లోనే అనేక సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిందని తెలిపారు. ఇదంతా కూటమి పార్టీల ఐక్యతతోనే రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం సుపరిపాలన సాగిస్తోందని గుర్తు చేశారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ కూటమిపాలనతోని రాష్ట్రంలో సూపర్ పాలన సాధ్యమన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అధికారంలోకి వచ్చిన 15 మాసాల్లోనే నెరవేర్చిన ఏకైక ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని కొనియాడారు. అభివృద్ధి సంక్షేమ పథకాలు రెండు కళ్ళులా కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అహుడ చైర్మన్ జనసేన ఉమ్మడి జిల్లాల అధ్యక్షుడు వరుణ్ జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి బిజెపి జిల్లా అధ్యక్షులు శేఖర్, లాయర్ హరికృష్ణ రామాంజనేయులు, రాయల్ మురళి భవాని రవికుమార్, తదితరులు ప్రసంగించారు. కొత్తచెరువు మార్కెట్ యార్డ్ డైరెక్టర్లుగా బుద్దల ప్రవీణ గోపీనాథ్ రెడ్డి కంచి సురేష్ నిజాం మస్తానమ్మ కిలారి శ్రీనాథ్ జ్యోతి జయశ్రీ, సుగుణ గోవర్ధన్ నంజప్ప హైమావతి జయరాం నాయక్ నాగరత్నమ్మ మణికుమారి తదితరులను ఎమ్మెల్యే పల్లె సిందూరారెడ్డి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించి వారిని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నుంచి టీడీపీ ,బిజెపి, జనసేన కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిమాపక శాఖకు భద్రతా పరికరాల అందజేత

**పరికరాలను అందజేసిన పీకే స్టీల్ కాస్టింగ్స్ ప్రైవేట్ లిమిటెడ్**

**పరిశ్రమలకు ఇది ప్రేరణ కావాలి అన్న అగ్నిమాపక శాఖ అధికారి**



**హిందూపురం అర్బన్ మేజర్ న్యూస్ :** సామాజిక బాధ్యతలో భాగంగా గోల్లపురం, హిందూపురం ప్రాంతంలోని పీ.కే. స్టీల్ కాస్టింగ్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ, హిందూపురం అగ్నిమాపక శాఖకు వివిధ రకాల అగ్ని భద్రతా పరికరాలను అందజేసింది.హిందూపురం అగ్నిమాపక అధికారి శ్రీ ప్రభాకర్ అభ్యర్థన మేరకు ఈ పరికరాలు అందించినట్లు సంస్థ ప్రతినిధులు వెల్లడించారు. ఈ పరికరాలు అగ్నిప్రమాదాల సమయంలో ప్రజల ప్రాణాలు, ఆస్తులను రక్షించడంలో అగ్నిమాపక సిబ్బందికి సహాయపడతాయని వారు తెలిపారు.కార్యక్రమంలో సంస్థ తరఫున అడ్మిన్ మేనేజర్ అలీ. కె, సేఫ్టీ మేనేజర్ షేక్ చంద్ బాషా పాల్గొని, "సమాజానికి ఉపయోగపడే విధంగా ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తాం. అగ్నిమాపక శాఖ ప్రజల రక్షణలో కీలక పాత్ర పోషిస్తుంది. వారికి అవసరమైన సహకారం ఇవ్వడం మా బాధ్యత" అన్నారు.ఈ సందర్భంగా అగ్నిమాపక అధికారి శ్రీ ప్రభాకర్ సంస్థ ప్రతినిధులకు ధన్యవాదాలు తెలుపుతూ, "ఇలాంటి సహకారం ఇతర పరిశ్రమలకు కూడా ప్రేరణ కావాలి" అన్నారు. కార్యక్రమంలో అగ్నిమాపక శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## కమ్మవారిపల్లి లో శ్రీ అభయ ఆంజనేయ స్వామి, మహా గణపతి హెూమం -నేడువిగ్రహ స్థాపన



**నల్లచెరువు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కమ్మవారి పల్లి లో శ్రీ అభయ ఆంజనేయ స్వామి,మహా గణపతి, సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ధ్వజ స్థంభ ప్రతిష్టాపన కార్య క్రమాలలో భాగంగా ప్రత్యేక కార్యక్రమాల మధ్య వేద పండితుల పూజా కార్యక్రమాలు మంగళవారం నిర్వహించారు. నేడు బుధవారం ఉదయం శుభా తులా లగ్న మందు విగ్రహ స్థాపన, కలాన్యాసం, కళాహెూ మాలు, బింబ ప్రతి ష్టాపన, ప్రాణ ప్రతిష్ట, కళా హెూమం, కుసు మాండబలి, దిష్టి దేనువుపూజ, బలి హరణ, మహా పూర్ణాహుతి, బింబ దర్శనం, దేను దర్శనం మహెూన్నతమైన నిర్వహిస్తున్నట్లు గ్రామ పెద్దలు తెలిపారు. విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి ప్రజలందరూ పాల్గొనాలని ఆలయ కమిటీ అధ్యక్షులు దాదం వెంకట శివారెడ్డి తెలిపారు.

## ఐసిడిఎస్ సేవలు సద్వినియోగం చేసుకోవాలి



**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని బోడెద్దుల వారి పల్లి గ్రామంలో మంగళ వారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో రాష్ట్రీయ పోషణ మాసం కార్య క్రమాన్ని సూపర్ వైజార్ విజయ కుమారి, అంగన్వాడి కార్యకర్తల ఆధ్వర్యం లో ఏర్పాటు చేశారు. ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం అందించే ఐసిడిఎస్ సేవలు పొంది తల్లులు, పిల్లలు, గర్భవతులు. బాలింతలు, ఆరో గ్యంగా ఉండాలని ఆమె తెలిపారు. రాష్ట్రీ య పోషణ మాసం, సుపోసిత్ భారత్, సక్ష్యం భారత్ ద్వారా పోషకాహార భద్రత, ఆరోగ్యకరమైన జీవ నశైలి ను అలవాటు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగ న్వాడీ కార్యకర్తలు, రమణమ్మ ఆదిలక్ష్మి, కళావతి, అక్కమ్మ నాగేశ్వరి, రమణమ్మ, తదితరులు పాల్గొ న్నారు.

## వాల్మీకి మహర్షి జీవితం

# సర్వ మానవాళికి ఆదర్శం

**- రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్**




**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** మనిషి ఎలా జీవించాలో... ఇలా జీవించకూడడో ప్రపంచ మానవాళికి రామాయణం ద్వారా తెలియజేసిన మార్చి వాల్మీకి జీవితం ఆదర్శమని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహర్షి వాల్మీకి జయంతోత్సవం మంగళవారం జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. తొలుత నగరంలోని పాతూరు విద్యుత్ కార్యాలయం సమీపంలోని శ్రీ వాల్మీకి సర్కిల్లో ఉన్న మహర్షి వాల్మీకి విగ్రహానికి పూల మాలలు వేసి రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, తదితరులు ఘన నివాళులు అర్పించారు.అనంతరం పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ అధికారికంగా రాష్ట్ర ప్రభుత్వం మహర్షి వాల్మీకి జయంతోత్సవంను అధికారికంగా కర్నూలులో పెద్ద ఎత్తున ఒక ఉత్సవంలా, పండుగలా నిర్వహించడం జరుగుతుందన్నారు. మానవుడు మారగలడు అనేదానికి వాల్మీకి మహర్షిని మించి మానవజాతి చరిత్రలో ఎక్కడ వెదికినా కనిపించదని, అన్నారు. అనంతరం శ్రీ మహర్షి వాల్మీకి విగ్రహానికి పూలమాల వేసి జిల్లా పరిషత్ చైర్పర్సన్ బోయ గిరిజమ్మ, ఎమ్మెల్సీ మంగమ్మ, తదితరులు నివాళులు అర్పించారు. మహర్షి వాల్మీకి జయంతి సభను నగరంలోని రుద్రంపేట బైపాస్ లో ఉన్న వాల్మీకి భవన్లో జిల్లా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బీసీ సంక్షేమశాఖాధికారి ఖుష్బుకొఠారి నిర్వహిం చారు. తొలుత వాల్మీకి మహర్షి చిత్రపటానికి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, ఎమ్మెల్సీ మంగమ్మ,అనంతపురం డివిజనల్ రెవెన్యూ అధికారి కేశవ నాయుడు , మాజీ జిల్లా సహకార బ్యాంకు చైర్మన్ వీరాంజనేయులు, డిపిఓ ప్రభాకర్ నాయుడు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఆదినారాయణ వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు డైరెక్టర్లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్సీ మంగమ్మ మాట్లాడుతూ పుణ్యభూమి,కర్మభూమి మనభారతదేశమని, రామాయణం మానవ పూజ గ్రంథం అన్నారు. ఈ కార్యక్రమంలో వీరశైవ లింగాయత్ కార్పొరేషన్ చైర్మన్ స్వప్న , వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్లు అంకె ఈశ్వర్, కడియాల కొండన్న, లక్ష్మీనరసింహమూర్తి ,ఆరెకటిక కార్పొరేషన్ డైరెక్టర్ హరికృష్ణ రావు, చేనేత కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల నరసింహులు రజక కార్పొరేషన్ డైరెక్టర్ పరమేశ్వర్ , ఏ బి సి డబ్ల్యూ ఓ లు సుభాషిని, గంగాధర్, రంగమ్మ, మస్తాన్, వార్డెన్ అసిసియేషన్ నాయకులు ఉద్యోగ సంఘాలు అక్కులప్ప , గంగాధర్, రమణ, బిసి సంక్షేమవసతిగృహాలవిద్యార్థినీలు,వివిధ బిసి సంఘాల ప్రతినిధులు భాస్కర్ నాయుడు ఓబులేసప్ప, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## కిరాణా షాపు దొంగ అరెస్ట్

**రూ. 28,500 నగదు స్వాధీనం : ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి చొరవ**



**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** మండలంలోని నాగలాపురం గ్రామంలో గత ఏప్రిల్ నెలలో కిరాణా షాపులో సరుకులు నగదు దొంగ తనం జరిగిన విషయం విధితమే.. ఈ నేపథ్యంలో మంగళవారం రాబడిన సమాచారం మేరకు ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో అదే గ్రామానికి చెందిన ఈశ్వర్ అనే వ్యక్తిని అరెస్టు చేసి అతని వద్ద నుంచి షాపులో దొంగలించిన సిగరెట్లు, బీడీలు, సామాగ్రి, నగదు రూ. 28500 నగదు స్వాధీనం చేసుకునే నిందితున్ని అరెస్ట్ చేసి కళ్యాణ్ దుర్గం కోర్టుకు తరలించినట్లు ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.. హెడ్ కానిస్టేబుల్ ధనంజయుడు, కానిస్టేబుల్ రామాంజి పాల్గొన్నారు.

## రహదారి సమస్యపై వెంటనే స్పందించిన తహశీల్దార్



**తనకల్లు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని చంద్రాయినిపల్లి గ్రామంలో రహదారి సమస్యపై గ్రామస్థుల చేసిన విన్నపానికి తహశీల్దార్ షాబుద్దీన్ వెంటనే స్పందించారు. గ్రామంలో గృహాలకు వెళ్లే దారిని అదే గ్రామానికి చెందిన వెంకటరమణ అనే వ్యక్తి ఆక్రమించుకొని రాతి కూసాలు వేసి, చెత్తాచెదారం పేరుకు పోయేలా చేసి, ఈ ర ఈ రోడ్డు తనదని, ఎవరు వెళ్ళకూడదు అంటూ దౌర్జన్యం చేయడంతో గ్రామ స్తులు మంగళవారం తహశీల్దార్కు వినతి పత్రం అందజేశారు.అనంతరం రెవిన్యూ సిబ్బంది గ్రామానికి వెళ్లి రహదారిని పరిశీలించి, అడ్డం కులను తొలగించేం దుకు చర్యలు చేపట్టారు. తమ విన్నపానికి తక్షణమే స్పందించి చర్యలు తీసుకున్న తహశీల్దార్ షాబుద్దీన్ కు గ్రామస్థులు వెంకట రమణ కుమార్, పద్మావతి, సరస్వతి, గాయత్రి, పార్వతి తదితరులు కృత జ్ఞతలు తెలిపారు.

## ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు



**తలుపుల, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పులిగుండ్లపల్లి, మండ ల కేంద్రంలోని స్థానిక మూడు రోడ్ల కూడలి నందు మంగళవారం తహశీల్దార్ కార్యా లయం లో వాల్మీకి జయంతిని పురస్క రించుకొని ఆయన చిత్రపటానికి పూల మాలవేసి ఘన నివాళులు అర్పిం చారు. వాల్మీకి మహెూన్నత వ్యక్తి రామాయణం అనే మహా కావ్యాన్ని రచించిన గొప్ప మహనీయుడని సందర్భం గా ఆయన సేవలు కొనియాడారు. కార్యక్రమంలో వాల్మీకి రాయలసీమ అధ్య క్షులు చిన్న నరసిం హులు, అశోక్ , శ్రావణి, ఆదినారాయణ, శ్రీరాములు, పవన్, రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ తరహాలో అందరికీ వైద్యం అందాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

**- సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో పరిటాల శ్రీరామ్**



శ్రీ సత్యసాయిజిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్: సామాన్య నిరుపేదలకు కూడా కార్పొరేట్ తరహాలో వైద్యం అందాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని ధర్మవరం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. ధర్మవరం టిడిపి కార్యాలయంలో ఆయన నియోజకవర్గానికి సంబంధించిన పలువురు లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. మొత్తం 14 మంది లబ్దిదారులకు 9 లక్షల 5 వేల రూపాయల విలువైన చెక్కులను అందజేశారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు.. ముఖ్యమంత్రి చంద్రబాబుకు, పరిటాల శ్రీరామ్ కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ అన్ని వర్గాల వారికి వైద్యాన్ని చేరువ చేయాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ఎన్టీఆర్ వైద్య సేవలను మరింత విస్తృతం చేసే విధంగా... చర్యలు తీసుకుందన్నారు. ఇప్పటికే ఈ 15 నెలల కాలంలో వైద్య రంగానికి ప్రభుత్వం చాలా ఖర్చు చేసిందన్నారు. ఎన్టీఆర్ వైద్య సేవలు అందని వారిని... సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆదుకుంటున్నారన్నారు. ఇప్పటికే ధర్మవరం నియోజకవర్గంలో గతంలో ఎప్పుడు లేని విధంగా సీఎంఆర్ఎఫ్ ద్వారా చాలా మందికి సహాయం అందించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏపీ సీడ్స్ రాష్ట్ర కార్పోరేషన్ డైరెక్టర్ కమతం కాటమయ్య, ప్రముఖ చేనేత టిడిపి నాయకులు సందా రాఘవ గొట్లూరు సొసైటీ అధ్యక్షులు మేకల రామాంజనేయులు, రాళ్లపల్లి షరీఫ్, పరిసే సుధాకర్,. కొత్తపేట ఆది, ధనుంజయ నాయుడు, జింకాపురుషోత్తం, బొట్టు కిష్ట, జింకల రాజన్న తదితరులు పాల్గొన్నారు.

# ే వాల్మీకులకు త్వరలోనే కళ్యాణమంటపాన్ని నిర్మిస్తాం

**- వాల్మీకులకు ఎస్టీ రిజర్వేషన్ కోసం మొదటగా మద్దతు పలికింది.. పరిటాల కుటుంబమే**
**- వాల్మీకి విగ్రహ ప్రతిష్టకు భూమి పూజ**
**వాల్మీకి జయంతి సందర్భంగా పరిటాల శ్రీరామ్ హామీ**



శ్రీసత్యసాయిజిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్: వాల్మీకులను ఎస్టీ జాబితాలోకి చేర్చాలంటూ మొదలైన పోరాటానికి మొదట మద్దతు పలికింది పరిటాల కుటుంబమేనని.. ధర్మవరం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. ధర్మవరంలో జరిగిన వాల్మీకి మహర్షి జయంతి వేడుకల్లో శ్రీరామ్ పాల్గొన్నారు. ముందుగా ఎర్రగుంట సర్కిల్ వద్ద నూతనంగా వాల్మీకి విగ్రహ ప్రతిష్టాపనకు వాల్మీకి సంఘం నాయకులు శ్రీకారం చుట్టారు. ఇక్కడ భూమి పూజ కార్యక్రమంలో పరిటాల శ్రీరామ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. వాల్మీకి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్న సంఘం నాయకులను అభినందించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో ఉన్న వాల్మీకి విగ్రహం వద్ద పెద్ద ఎత్తున వేడుకలు నిర్వహించారు. వేడుకల్లో శ్రీరామ్ పాల్గొని మహర్షి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ వాల్మీకి మహర్షిని ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకునే విధంగా విగ్రహ ఏర్పాటుకు ముందుకు రావడం అభినందనీయమన్నారు. వాల్మీకి రిజర్వేషన్ అంశంలో తీవ్ర జాప్యం జరిగిందన్నారు. ప్రస్తుతం ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణతో పాటు ఇతర తెలుగుదేశం పార్టీ ప్రజా ప్రతినిధులు నాయకులు కృషి చేస్తున్నారన్నారు. అసెంబ్లీలో కూడా ఇటీవల దీని గురించి ప్రస్తావించారన్నారు. పార్లమెంటులో కూడా దీనిపై పోరాటం చేస్తున్నారన్నారు. త్వరలోనే వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలన్న కల నెరవేరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ సీడ్స్ రాష్ట్ర కార్పోరేషన్ డైరెక్టర్ కమతం కాటమయ్య, ప్రముఖ చేనేత టిడిపి నాయకులు సందా రాఘవ, వాల్మీకి సంఘం నాయకులు బోయ రవిచంద్ర, బొట్టు కిష్ట, జింకల రాజన్న, తలారి చంద్రమోహన్ బాబు, వీరన్న, లింగమయ్య, పూజ మొబైల్ సాయి, పోతుకుంట లక్ష్మన్న, వెంకటలక్ష్మి, చీమల రామాంజి, తదితరులు పాల్గొన్నారు.

## తాడిమర్రిలో ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు



తాడిమర్రి మేజర్ న్యూస్ : వాల్మీకి మహర్షి జయంతిని పురస్కరించుకుని తాడిమర్రి మండల కేంద్రంలో వాల్మీకి బోయ సంఘం (%వీఎ౯ూ%) ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయం వద్ద వాల్మీకి మహర్షి చిత్రపటానికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పూజానంతరం వాల్మీకి మహర్షి చిత్రపటాన్ని ఊరేగింపుగా గ్రామంలోని ప్రధాన వీధుల్లోకి తీసుకెళ్లి ఘనంగా ఊరేగింపు చేశారు. వాల్మీకి మహర్షి కీర్తిని చాటుతూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి బోయ సంఘం మండల అధ్యక్షుడు చింతకాయల రెడ్డప్ప,, అంకె నారాయణస్వామి, కునుకుంట్ల ఓబులేసు, కునుకుంట్ల రాజా, నిడిగల్లు ప్రసాదు, చిల్ల కొండయ్య పల్లి శ్రీనివాసులు, మండలానికి చెందిన వాల్మీకి పెద్దలు, వాల్మీకి యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అందరి సహకారంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

## పెద్దయ్య స్వామి ఆలయం వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు

**డిఎస్పి హేమంత్ కుమార్ పరిశీలన**



తాడిమర్రి మేజర్ న్యూస్ : స్థానిక అర్వేడు పెద్దయ్య స్వామి , పెద్దమ్మ ,యల్లమ్మ జాతర నేపథ్యంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ హేమంత్ కుమార్ తెలిపారు. మంగళవారం పరుష . పరిసర ప్రాంతాల్లోని భద్రతా చర్యలను క్షుణ్ణంగా పరిశీలించారు. భద్రతా సమీక్ష పెద్దయ్య స్వామి పరుష 2 రోజులు జరిగే ప్రధాన ఉత్సవాలకు వెలది మంది భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్న దృష్ట్యా, పటిష్టమైన భద్రతా ప్రణాళికను అమలు చేస్తున్నారు. ఈ సందర్భంగా క్యూ లైన్ల నిర్వహణ, పార్కింగ్ ప్రాంతాలు, ట్రాఫిక్ మళ్లింపు మార్గాలను పరిశీలించారు. పరుష ప్రధాన ద్వారం వద్ద, పరుష ప్రాంతంలో, అన్న వితరణ కేంద్రాల వద్ద బందోబస్తు సిబ్బందిని అప్రమత్తం చేయాలని సూచించారు. సిబ్బంది మోహరింపు: ఈ బందోబస్తులో ఒకరిద్దరు డి.ఎస్.పి.లతో పాటు, 4 మంది సి.ఐ.లు, 4 మంది ఎస్.ఐ.లు, 100 మంది పోలీసు సిబ్బందిని మోహరించినట్లు తెలిపారు. మహిళా భక్తుల భద్రత దృష్ట్యా ప్రత్యేకంగా 10 మంది మహిళా పోలీసులను కూడా నియమించినట్లు పేర్కొన్నారు. భక్తులకు విజ్ఞప్తి: భక్తులు పోలీసులకు సహకరించి, రద్దీ ప్రాంతాల్లో తమ విలువైన వస్తువుల పట్ల జాగ్రత్త వహించాలని, ఏదైనా అనుమానాస్పదంగా అనిపిస్తే వెంటనే డ్యూటీలో ఉన్న పోలీసు సిబ్బంది దృష్టికి తీసుకురావాలని డి.ఎస్.పి. హేమంత్ కుమార్ విజ్ఞప్తి చేశారు

## సమాజానికి సన్మార్గాన్ని నిర్దేశించిన మహనీయుడు వాల్మీకి మహర్షి

**- ఎమ్మెల్యే పరిటాల సునీత**



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: ప్రపంచంలో మానవాళికి సన్మార్గాన్ని సూచించిన గొప్ప మహనీయుడు వాల్మీకి మహర్షి అని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. అనంతపురంలోని తన క్యాంపు కార్యాలయంలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. వాల్మీకి కులానికి చెందిన టిడిపి నాయకులు పెద్ద ఎత్తున కార్యక్రమంలో పాల్గొన్నారు. వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ రామాయణం అనే పవిత్రమైన గ్రంథాన్ని రచించి... చరిత్రలో ఎప్పటికీ వాల్మీకి మహర్షి గా నిలిచిపోయారన్నారు. ఆయన రచించిన గ్రంథం రానున్న తరాలకు కూడా ఆదర్శంగానే ఉంటుందని అభిప్రాయపడ్డారు. వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చే అంశంపై ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. వాల్మీకులకు మొదటి నుంచి రాజకీయంగా ప్రాధాన్యత కల్పించింది.. తెలుగుదేశం పార్టీనేనని ఆమె స్పష్టం చేశారు.

## రొద్దంలో ఘనంగా వాల్మీకి జయంతి



రొద్దం, మేజర్ న్యూస్ : సత్యసాయి జిల్లా రొద్దం మండల కేంద్రంలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పవిత్ర రామాయణం రచయిత శ్రీ రాముడి గొప్పతనాన్ని ప్రపంచానికి చూపిన మహాకావ్య రచయిత ఆదికవి శ్రీమహర్షి వాల్మీకి విగ్రహానికి మహిళలు రంగు రంగుల పూలతో జ్యోతులు తయారు చేసి పురవీధులు గుండా ఊరేగింపుగా వెళ్లి స్వామి వారిని దర్శించుకొని వేద పండితుల ద్వారా వేద మంత్రాలతో ప్రత్యేకంగా పూజలు జరిపించి అనంతరం భక్తాదులకు తీర్ధ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు చంద్రమౌళి గ్రామస్థులు నీరుగంటి బసప్ప, అంజినప్ప, నాగన్న, డీలర్ ఆదిశేషు, వెంకప్ప, వాల్మీకి రాజా, పోలేపల్లి క్రిష్టప్ప, సుబ్బరాయప్ప, కొట్టాల సన్న అంజప్ప, రొద్దం వాల్మీకి సంఘం అధ్యక్షులు చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు చిరంజీవి, ప్రధాన కార్యదర్శి శివ, కోశాదికారి గోపి, కార్యవర్గ సభ్యులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ మద్యాన్ని అరికట్టుటలో మరింత కృషి చేయాలి

**అనంతపురం ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ అసిస్టెంట్ సూపర్డెంట్ శ్రీరామ్.**



ధర్మవరం రూరల్ మేజర్ న్యూస్ అక్రమ మద్యాన్ని అరికట్టుటలో అధికారులు మరింత కృషి చేయాలని అనంతపురం ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ అసిస్టెంట్ సూపర్డెంట్ శ్రీరామ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు ధర్మవరం పట్టణంలోని ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. తదుపరి పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం కార్యాలయంలో అధికారులతో, ఇబ్బందితో సమావేశాన్ని నిర్వహించారు. తదుపరి వారు మాట్లాడుతూ స్పురియస్ లిక్కర్ ఎక్కడ ఉన్న కేసులు నమోదు చేయాలని, ఎన్డిపిఎల్ కేసులు, నాటు సారా కేసులు నమోదు చేయాలని, దాడులు విరివిగా చేయాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ చంద్రమణి, సబ్ ఇన్స్పెక్టర్ చాంద్బాషా, సిబ్బంది నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## అలరించిన నాట్యం..

**ప్రశంసలు అందజేసిన మంత్రి సత్య కుమార్ యాదవ్**




ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : శ్రీ సత్య సాయి జిల్లా పుట్టపర్తిలో శిల్పారామంలో జరిగిన స్వచ్ఛ అవార్డ్స్ కార్యక్రమంలో ధర్మవరం పట్టణానికి చెందిన మానస నృత్య కళా కేంద్రం అధ్యక్షురాలు ఆర్ మానస వినాయకుని పాటతో నృత్యం చేసిన వైనం అధికారులను అందరినీ ఆకట్టుకుంది. ఈ సందర్భంగా ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, కలెక్టర్ శ్యాం ప్రసాద్ లు నాట్యం చేసిన విద్యార్థినీలను అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి, ఎమ్మెల్యే, కలెక్టర్ మాట్లాడుతూ ఇంత చిన్న వయసులో చదువుతోపాటు నృత్యాన్ని కూడా అలవర్చుకొని ఎంతోమందికి ఈ కళను నేర్పించడం నిజంగా అభినందించదగ్గ విషయమని వారు తెలిపారు. ఇప్పటికే కళాకారిని మానస జిల్లాలోనే కాకుండా ఇతర రాష్ట్రాలలో కూడా మంచి గుర్తింపు పొందడం పట్ల వారు ప్రత్యేకంగా అభినందించారు. ఇటువంటివారు జిల్లాకే గర్వకారణం అని తెలిపారు. గురువు మానస మాట్లాడుతూ మాకు కలెక్టర్, మంత్రి, ఎమ్మెల్యే ఇటువంటి అవకాశాన్ని కల్పించడం పట్ల ప్రత్యేక కృతజ్ఞతలను తెలియజేశారు.

# స్వల్ప ప్రీమియంతో అధిక ఆర్థిక ప్రయోజనం

**- రూ.480 ప్రీమియంతో నాలుగు లక్షల పైగా బీమా సొమ్ము**

**-కెనరా బ్యాంక్ మేనేజర్**



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** ప్రమాదవశాత్తున కుటుంబ సంరక్షకుడిని సంరక్షకుడిని కోల్పో యిన రైతు కుటుం బానికి ఆర్థిక భరోసా కల్పించడానికి కెనరా బ్యాంక్, బజాజ్ అలయన్స్ సహకా రంతో నిర్వహిస్తున్న జీవిత ప్రమాద బీమా ద్వారా తక్కువ ప్రీమియంతో ఎక్కువ ఆర్థిక ప్రయోజనం పొందవచ్చని స్థానిక కెనరా బ్యాంక్ మేనేజర్ లక్ష్మీ నరసింహులు తెలి పారు. మండల పరిధి లోని నాగలగుబ్బలకు చెందిన రైతు సుద్దాల క్రిష్టప్ప రహదారి ప్రమాదంలో మృతి చెందగా, ఆయన భార్య అనసూయ మ్మకు మంగళవారం జీవిత ప్రమాద బీమా సొమ్ము రూ. 4.30లక్షలు చెక్కును మేనేజర్ అందజేశారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడు తూ ఖాతాదారుల ప్రయోజనాల నిమిత్తం కెనరా బ్యాంక్ అనేక పథకాలను అమలు చేస్తోందని అందులో భాగంగా, వ్యవసాయ అవసరాలకు కెనరా బ్యాంకులో పంట రుణాలు పొందే రైతన్నలు ప్రమాదవ శాత్తును మృతి చెందిన ఆ కుటుం బానికి ఆర్థిక భరోసా కల్పించి ఆదుకోవ డానికి బజాజ్ అలయన్స్ ద్వారా జీవిత ప్రమాద బీమా గత సంవత్సరము నుండి అమలు చేయడం జరుగు తోందన్నారు. పంట రుణం, పంట రుణాల రెన్యువల్సు సమ యంలో రైతుల అంగీ కారంతో ఈ జీవిత ప్రమాద బీమా పథకాన్ని అందివ్వడం జరుగుతుందని, పంట రుణాల సమయంలో ఈ పథకం కోసం అదనంగా కేవలం 480 రూపాయలు చెల్లించిన, అనుకోని ప్రమాదానికి గురై సంబంధిత రైతు మరణించిన ఆ కుటుంబానికి సుమా రు నాలుగు లక్షల 30 వేల రూపాయల బీమా సొమ్ము మంజూరు జరుగు తుందన్నారు. కుటుంబ సంరక్షకుడిని కోల్పోయి ఆర్థిక ఇబ్బందులలో ఉన్న రైతు కుటుంబానికి ఈ పథకం ఎంతో ప్రయో జనకరమని ప్రతి రైతు ఈ పథకాన్ని వినియోగించుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ భాస్కర్ రెడ్డి, బజాజ్ అల యన్స్ కంపెనీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీపురంలో వైభవంగా వాల్మీకి జయంతి వేడుకలు



**చిలమత్తూరు, మేజర్ న్యూస్ :** చిలమత్తూరు మండలంలోని వీరాపురం పంచాయతీ లక్ష్మీ పురం గ్రామంలో మంగళవారం శ్రీ వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా సింగల్ విండో చైర్మన్ చెన్నమ్మ హాజరయ్యారు. అనంతరం గ్రామస్తులు వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా జ్యోతుల మహోత్సవం ఊరేగింపు గా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గంగాధరప్ప, గంగులప్ప, రాజప్ప, ఆది పెద్ద ఎత్తున వాల్మీకి సోదర సోదరీమణులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కార్యాలయాల్లో ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు



**చిలమత్తూరు, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం, మండల పరిషత్ కార్యాలయం ప్రాంగణంలో మంగళ వారం వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు అధికారులు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూల మాలలు వేసి నివా ళులర్పించారు. వాల్మీ కి మహర్షి జీవితం, ఆయన రచించిన రామాయణం గురించి అధికారులు ప్రసంగిం చారు. సమాజానికి ఆయన చూపిన మార్గం స్ఫూర్తిదాయ కమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ నెలకోటప్ప, మండల అభివృద్ధిఅధికారి ఎంపీడీవో రమణమూర్తి, ఎంపీపీ పురుషోత్తం రెడ్డి, సర్పంచ్ తిరుమలేష్ గౌడ్, కార్యాల యాల సిబ్బంది, పంచాయతీ రాజు విభాగం అధికారులు పాల్గొన్నారు.

## కంచర వాండ్లపల్లిలో ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు

**500 మందికి పైగా అన్నదానం చేసిన యూత్ అసోసియేషన్..**



**అమడగూరు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కంచర వాండ్లపల్లి లో శ్రీ వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు మంగళవారం గ్రామ యూత్ అసోసియేషన్ సభ్యులు ఘనంగా నిర్వహించారు. యూత్ అసోసియేషన్ సభ్యులు తిరుపతి, రమేష్, గుడిబండ వేణుగోపాల్ మాట్లా డుతూ మహా కవి రామాయణాన్ని అందించిన వాల్మీకి మహర్షి కారణజ న్ముడు. వాల్మీకి జీవితం ఎంతో విలక్షణమైనదని, వాల్మీకి తన జీవిత కాలంలో పాపా, పుణ్య కర్మలను ప్రక్షాళన చేశాడు , తన రామాయణ ఇతి హాసం. మానవుడు రచించిన తొలి గ్రంథము , చారిత్రక పురుషుడైన రఘు రాముని గురించి ఇతని సమకాలం గురించి చెప్పడమే కాకుండా కథనం మధ్యమంగా ఆనాటి భౌగోళిక విషయాలను క్రోడీకరించాడు. ఆదర్శవంతమైన జీవితాన్ని అతని అడు గుజాడల్లో యువ కులునడుచుకోవాలని వారు తెలియజేశారు. అనంతరం 500 మందికి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో సురేష్, కొత్త శివన్న, తిరుపతి రమేష్, అశోక్ రమేష్, ఈ తోడు సోము, కే నాగరాజు రమణ, కొత్త ఆదినారాయణ. కే గౌతమ్, వి. గంగా ధర, ఎస్ నాగేంద్ర, పి శివన్న, ఎం శంకర, నరేష్ ,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పోషణ మహోత్సవం



**అమడగూరు, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని కంచరా వాండ్ల పల్లిలో మంగళవారం ఐ సీ డిఎస్ సూపర్ వైజర్ గంగాదేవి పోషణ మహో త్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో అంగన్వాడి కేంద్రం గురించి పిల్లలకు నేర్పుతున్న ఆట పాటలు వారికి అందిస్తున్న పోషక ఆహారం తదితర అంశాల గురించి సూపర్వైజర్ గంగాదేవి అంగన్వాడి సెంటర్ నందు గర్భ వతులకు, బాలిం తలు, పిల్లల తల్లులకు వివరించారు. ప్రతిరోజు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 4 గంటల వరకు అనేక రకాలై నటువంటి పిల్లలకు మానసిక మేధోశక్తి సూక్ష్మ బుద్ధి మంచి పోషక ఆహారం అందిస్తూ ఎన్నో కార్యక్రమాలు అంగన్వాడి సెంటర్ నందు నిర్వహిస్తు న్నారని వాటిని పిల్లలకు ప్రతిరోజు తల్లిదండ్రులు అంగ న్వాడి కేంద్రం నందు అలవాటు చేసి వారి యొక్క అభివృద్ధికి తోడ్పాటు అందించా లని ఐసిడిఎస్ సూపర్వైజర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కస్సంద్రమ్, గుండు వారిపల్లె సెంటర్ అంగన్వాడి కార్యకర్తలు కవిత, రామకృష్ణ మ్మ, అనిత, కల్పనా, రమాదేవి, జయమ్మ, గర్భవ తులు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## రైలు సమయాలలో మార్పు.. గుంతకల్లు వరకు పొడిగించాలి

**గుంతకల్లు రైల్వే డివిజన్ మేనేజర్ కి వినతి పత్రం అందజేత**



**కదిరి, మేజర్ న్యూస్:** ధర్మవరం నుండి నరసాపూర్ వరకు తిరుపతి, నెల్లూరు, విజయవాడ మీదుగా నడిచే రైలు నంబర్ 17247/17248 సమయాలలో మార్పు తో పాటు ఈ రైలును గుంతకల్లు వరకు పొడిగించాలన్న ప్రజల అభ్యర్థన మేరకు బిజెపి కిసాన్ మోర్చా ఆర్గానిక్ సెల్ రాష్ట్ర కన్వీనర్ చింతా శరత్ కుమార్ రెడ్డి మంగళ వారం గుంతకల్ డివిజనల్ ఆఫీస్‌లో సీనియర్ డివిజనల్ మేనేజర్ (ఆపరేషన్స్) శ్రవణ్ కుమార్ కి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా శ్రవణ్ కుమార్ సానుకూ లంగా స్పందిస్తూ.. ప్రజల అభ్యర్థనను పరిశీలిస్తామని తెలిపారు. ఈ రైలు పొడిగింపు ద్వారా గుంతకల్, కదిరి, తిరుపతి, నెల్లూరు, ప్రకాశం జిల్లాల మధ్య ప్రయాణించే వ్యాపా రస్తులు, విద్యార్థులు, సాధారణ ప్రజలకు ఎంతో ఉపయోగం కలుగుతుందని చింతా శరత్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

## నేడు కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం

**డిసిసి అధ్యక్షులు ఎం హెచ్ ఇనాయతుల్లా**



**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** విజయవాడ ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి – కాంగ్రెస్ కమిటీ అడ్మినిస్ట్రేషన్ ఆర్గనైజర్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ ఎస్.ఎన్.రాజా ఆదేశాల ప్రకారం ఆంధ్రప్ర దేశ్ ఏఐసిసి కార్యదర్శి గణేష్ కుమార్ యాదవ్, ఏపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఎమ్మెల్యే షేక్ మస్తాన్ వలి పర్యటన సందర్భంగా పట్టణంలో రైల్వే రోడ్డులో గల బిఆర్కె ఫంక్షన్ హాల్లో బుధవారం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విశృతస్థాయి సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు శ్రీ సత్య సాయి జిల్లా డీసీసీ అధ్యక్షులు ఏం. ఎచ్. ఇనాయతుల్లా ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సమావేశానికి డిసిసి కమిటీ, నగర కమిటీ, అసెంబ్లీ కోఆర్డినేటర్లు, మండల పార్టీ అధ్యక్షులు, ఫ్రంటల్ ఆర్గనైజేషర్లు, విభాగాలు – సెల్ టు సెల్ ల విభాగాల అధిపతులు, జిల్లా ముఖ్య నాయకులతో పాటు కార్యనిర్వాహక కమిటీ సభ్యులు సమావేశమునకు హాజరు కావాలని కోరారు.

## వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా ప్రశాంత్ గౌడ్



**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** హిందూపురం పట్టణానికి చెందిన వైసీపీ యువనేత ఎస్ పి ప్రశాంత్ గౌడ్ ను ఆ పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా నియమిస్తూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి నియామక ఉత్తర్వులు పంపారు. ఈ సందర్భంగా హిందూపురం నియోజకవర్గ పార్టీ సమన్వయకర్త దీపికా వేణు రెడ్డి కి ప్రత్యేకత కృతజ్ఞతలు ఆయన తెలిపారు. అలాగే ఆయన నియామకంపై వైసీపీ నాయకులు కార్యకర్తలు అభినందనలు తెలిపిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా ఆదికవి శ్రీ వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు



**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** రామాయణ మహాకావ్యాన్ని రచించి ఉత్త మోత్తమ పురుషుడు శ్రీరాముడి కథామృ తాన్ని ప్రపంచానికి అందించిన ఆదికవి శ్రీ వాల్మీకి మహర్షి జయంతి సందర్భం గా పట్టణ పరిధిలోని శ్రీ వాల్మీకి కూడలిలో మహర్షి వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, అనంతరం శ్రీ వాల్మీకి దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొన్న వైఎస్ఆర్సిపి నియోజకవర్గ సమన్వయకర్త టిఎన్ దీపికమ్మ దీపికమ్మ ను దుశ్యాలవాలతో వాల్మీకి సంఘం కుల పెద్దలు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో దీపికమ్మతో పాటు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## కొట్లపల్లిలో ఘనంగా వాల్మీకి జయంతి



**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** పుట్టపర్తి మండల పరిధిలోని కొట్లపల్లి గ్రామంలో వాల్మీకి జయంతిని నాయకులు ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని వాల్మీకి మహర్షి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం యువ నాయకుడు కోట్లపల్లి కంసల నారాయణస్వామి ఆధ్వర్యంలో వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా వాల్మీకి మహర్షి సమాజానికి చేసిన సేవ గురించి వివరించారు. ఈ సందర్భంగా గ్రామంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొట్లపల్లి, సురగానిపల్లి ,నిడిమామిడి గ్రామానికి చెందిన పలువురు నాయకులు వాల్మీకి మహర్షి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## ఉరి వేసుకొని యువకుడు ఆత్మహత్య



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని దొరిగల్లు కోటర్స్ లో మంగళవారం సాయంకాలం శ్రీహరి,(25) అనే యువకుడు ఉరివేసుకొని ఆత్మ హత్య కు పాల్పడ్డాడు. గ్రామస్తులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. శ్రీహరి తమ సొంత బొలెరో వాహనం నడుపు కుంటూ జీవనం సాగిం చేవాడని,సాయంకాలం ఇంటిలో ఎవరూ లేని సమయంలో ఉరివేసుకొని ఆత్మ హత్యకు పాల్పడ్డాడని తెలిపారు. ఆత్మహత్యకు గల కారణాలు పోలీసుల దర్యాప్తులో తేలాల్సి ఉంది.

# చట్టం ముందు అందరూ సమానమే!!

**హెడ్ కానిస్టేబుల్ పై దురుసు వ్యాఖ్యలు చేసిన, కానిస్టేబుల్ పై కేసు నమోదు చేసిన రెండో పట్టణ సీఐ శ్రీకాంత్!!**

**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ :** అనంతపురం నగరంలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో గార్మి పండగ రోజు స్పెషల్ పార్టీ పోలీసులకు ఇన్చార్జిగా ఉన్న చంద్రశేఖర్ రెడ్డి, పై వాట్సాప్ గ్రూప్ లో , షబ్బీర్ అనే కానిస్టేబుల్ మతాలకు వ్యతిరేకంగా, వాయిస్ మెసేజ్ పెట్టడంతో చంద్రశేఖర్ రెడ్డి, రెండవ పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. మూడు రోజుల క్రితం, జిల్లా పోలీస్ కార్యాలయం ఆవరణలో ఉన్న గార్మి పండుగకు అందరూ వచ్చారని, తీవ్రస్థాయిలో దూషిస్తూ షబ్బీర్ అనే కానిస్టేబుల్ వాట్సాప్ గ్రూపులో తీవ్రస్థాయిలో తిట్ల దండకం మొదలుపెట్టాడు. దీంట్లో ఆవేదన వ్యక్తం చేసిన చంద్రశేఖర్ రెడ్డి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. రెండవ పట్టణ సీఐ శ్రీకాంత్, చట్టం ముందు అందరూ సమానమేనని షబ్బీర్ పై కేసు నమోదు చేశాడు. గతంలో రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ లో మహిళను తీర స్థాయిలో దూషించడంతో గతంలో షబ్బీర్ పై కేసు నమోదు చేశారు. అతని ప్రవర్తన మార్చుకోకపోవడంతో అతన్ని సస్పెండ్ చేశారు. ఇప్పటికైనా పద్ధతి మార్చుకొని మర్యాదగా ప్రవర్తించాలని పోలీసులు చెప్పినట్లు సమాచారం.

# ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి ఉత్సవాలు

**- హాజరైన ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు,**
**మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి.**





మడకశిర, మేజర్ న్యూస్:స్థానిక పట్టణంలోని వాల్మీకి సర్కిల్ వద్ద మంగళవారం వాల్మీకి జయంతి ఉత్సవాలను వాల్మీకి కులస్థులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా ఎమ్మెల్యే ఎమ్ ఎస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి హాజరయ్యారు.ఈ సందర్భంగా పట్టణంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీ ప్రారంభించారు. రక్తదానం చేసేవారిని వారు ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీ మాట్లాడుతూ.....ఈ ప్రపంచానికి పరమ పవిత్రమైన రామాయణాన్ని అందించిన వాల్మీకి మహర్షి జయంతి ఉత్సవాలను రాష్ట్ర పండుగగా నిర్వహిస్తున్న చరిత్ర కూటమి ప్రభుత్వం లోని ముఖ్యమంత్రి బాబు నాయుడు కె దక్కుతుందన్నారు. వాల్మీకి సామాజికవర్గాన్ని అన్ని రంగాల్లో ప్రోత్సహించిన ఘనత కూడా చంద్రబాబు నాయుడికే సొంతమన్నారు. కూటమి ప్రభుత్వంలో వాల్మీకి సామాజికవర్గాన్ని ఆదుకునేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టబోతున్నారన్నారు. 2024 ఎన్నికల్లో వాల్మీకి సామాజికవర్గం మొత్తం కూటమి ప్రభుత్వానికి అందించిన సహాయసహకారాలు మరువలేనివి అని ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు తెలిపారు . గత 2014 తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలోని వాల్మీకిలను ఎస్టీ జాబితాలో చేర్చే విధంగా తీర్మానం చేయడం జరిగిందని ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో కూడా మైదానపు ప్రాంతంలో ఉన్న వాల్మీకిలను ఎస్టీ జాబితాలో చేర్చే విధంగా అసెంబ్లీ సమావేశంలో మాట్లాడడం జరిగిందన్నారు.. ఈ కార్యక్రమంలో వాల్మీకి సంఘం నాయకులు, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి ఒకలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ, మున్సిపల్ చైర్మన్ నరసింహారాజు, కౌన్సిలర్లు, కన్వీనర్లు క్లస్టర్ ఇంచార్జిలు, కూటమి నాయకులు, వాల్మీకి కులస్తులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా సామాజికవేత్త ఎన్. శేఖర్‌రెడ్డి జన్మదిన వేడుకలు

**-శుభాకాంక్షలు తెలిపిన ఆంజాద్‌ఖాన్ ఫ్యామిలీ**
**-శేఖర్‌రెడ్డి జన్మదినం సందర్బంగా పేదలకు అన్నదానం.. దుస్తులు పంపిణీ**





**కదిరి టౌన్, మేజర్‌న్యూస్ :** కర్నాటక రాష్ట్రం బెంగుళూరుకు చెందిన కర్నాటక రెడ్డిజనసంఘం ప్రధాన కార్యదర్శి, సిరి గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. శేఖర్‌రెడ్డి జన్మదిన వేడుకలు మంగళవారం బెంగుళూరు నందు ఆయన అభిమానులు పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ వేడుకలలో కదిరి పట్టణానికి చెందిన ఆంజాద్ ఖాన్, నజీర్‌ఖాన్, సమీర్‌ఖాన్, ఫిరోజ్‌ఖాన్, అల్లాబకాష్,షామీర్, సయ్యద్ బాషా, నౌషాద్, నాగార్జున పాల్గొని జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్బంగా ఆంజాద్‌ఖాన్ ఆధ్వర్యంలో పెద్ద కేక్‌ను ఏర్పాటు చేయగా.. శేఖర్‌రెడ్డి చేత కట్ చేయించి బర్త్‌డే విషెస్‌ను తెలియజేశారు. ఆపై బెంగుళూరు నగరంలోని పేద కుటుంబాల వారికి వస్త్ర దానంతో పాటు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్బంగా ఆంజాద్ ఆధ్వర్యంలో గత కొన్ని సంవత్సరాలుగా ఎన్. శేఖర్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహిస్తూ వస్తున్నారు. ఆంజాద్ ఖాన్ మాట్లాడుతూ సిరి గ్రూప్ ఎండీ శేఖర్‌రెడ్డి సామాజివేత్తగా.. సేవా తతర్పరుడిగా.. పేద ప్రజల పెన్నిధిగా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అలాగే పేదల వివాహాల కోసం, పేద పిల్లల ఉన్నత చదువులు చదువుకోవడానికి, పేదలకు ఆర్థిక సాయం చేయడం జరగుతోందన్నారు. కర్నాటకతో పాటు ఆంధ్రప్రదేశ్‌లోని చాలా మందికి శేఖర్‌రెడ్డి ఆర్థిక సాయం అందించినట్లు ఆయన తెలిపారు. అలాగే ఆయన రెడ్డి జన సంఘం ద్వారా అనేక సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ఆయన జన్మదిన వేడుకలు నిర్వహించడం తమకెంతో సంతోషంగా ఉందని ఆంజాద్‌ఖాన్ తెలిపారు. రానున్న రోజుల్లో ఆయన మరిన్ని సేవా కార్యక్రమాలు సైతం కొనసాగిస్తారని పేర్కొన్నారు. దేవుడి ఆశీస్సులు శేఖర్‌రెడ్డిపై మెండుగా ఉండడంతో ఆయూరారోగ్యాలతో ఉంటూ ప్రజలకు మరింత సేవ చేయాలని కోరుకొన్నట్లు తెలిపారు.

## వైభవంగా
# వాల్మీకి జయంతి వేడుకలు

**-వాల్మీకి కళ్యాణ మండపాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కాలవ**

రాయదుర్గం, మేజర్ న్యూస్: రాయదుర్గం పట్టణంలో వాల్మీకి జయంతి వేడుకలు మంగళవారం వైభవంగా జరిగాయి. పాత టవర్ క్లాక్ వద్ద ఏర్పాటు చేసిన వాల్మీకి విగ్రహానికి ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, వాల్మీకి సంక్షేమ సేవా సమితి తాలూకా అధ్యక్షులు బండి కిష్టప్ప, మరియు తనయుడు కాలవ భరత్ తో కలిసి పూల మాలలువేసి , ఘనంగా నివాళులర్పించారు. అనంతరం బైక్ ర్యాలీతో వెళ్లి శాంతి నగర్ సీబీఎన్ పార్కు లో ఉన్న భక్త కన్నప్ప విగ్ర హానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. తదనంతరం కోట ఏరియాలోని వాల్మీకి కళ్యాణమండపం వరకు బైక్ ర్యాలీ గా వెళ్లి వాల్మీకి కళ్యాణ మండపాన్ని ప్రారంభించారు. కళ్యాణ మండపంలో వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నైతిక విలువలను తెలియజేసే అద్భుతమైన కావ్యం రామాయణం అన్నారు. రాజ్యం, రాజు ఎలా ఉండాలో అద్భుతంగా నిర్వచించి బోధించారన్నారు. వాల్మీకి మహర్షి బోధనలు, చూపిన జీవన మార్గం, ఎప్పటికీ సదా స్మరణీయమన్నారు. వాల్మీకి బోధనల ద్వారా నేటి తరాన్ని మంచి మార్గంలో నడిపించడానికి త్వరలో మహర్షి వాల్మీకి అధ్యయన కేంద్రాన్ని ప్రారంభించాలని అనుకుంటున్నట్లు ఆయన తెలిపారు. అలాగే వాల్మీకి బోయలు తమను ఎస్టీలు గా గుర్తించాలని ఆరు దశాబ్దాలుగా పోరాటం చేస్తున్నా సమస్యకు పరిష్కారం లభించలేదన్నారు. అనేక రూపాల్లో ప్రభుత్వాలకు వినతులు ఇస్తున్నా. ఆ వేదన అరణ్య రోదనగానే మిగిలిపోయిందన్నారు. వాల్మీకి బోయలను ఎస్టీలుగా గుర్తింపబడేలా కేంద్ర ప్రభుత్వాన్ని తప్పకుండా ఒప్పించే శక్తి సామర్థ్యం ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఉన్నాయని విశ్వసిస్తున్నామన్నారు. అప్పటి వరకు ఏదో ఒక రూపంలో ప్రయత్నాలు, పోరాటాలు, సాగుతాయన్నారు. అనంతరం ఉర్రూతలూగుతున్న యువత ఉత్సాహం మధ్య మహర్షి వాల్మీకి విగ్రహాన్ని పట్టణంలో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సంక్షేమ సేవా సమితి ఉపాధ్యక్షులు మలకన్న, గౌరవాధ్యక్షులు డీఈ రామాంజినేయులు, సహాయ కార్యదర్శి నారాయణ స్వామి, కోశాధికారి నాయకుల చంద్రశేఖర్, ప్రధాన సలహాదారు తలారి రాజప్ప, కావలి రవి, మాజీ కౌన్సిలర్ తిప్పేస్వామి, రామాంజినేయులు, కామయ్య గారి మహేష్, మీడియా సలహాదారులు కమలాక్షుడు, తలారి మల్లయ్య, బోయపాటి ప్రకాష్ హనుమంతరాయుడు, ఆజయ్ టైలర్ రఘు, కణేకల్లు మండల కన్వీనర్ లాలెప్ప, మాజీ కన్వీనర్ సుదర్శన్, మార్కెట్ యార్డు వైస్ చేర్మెన్ దానవేంద్ర, గుమ్మగట్ట క్లస్టర్ ఇంచార్జి కాలవ సన్నన్న , వాల్మీకి నాయకులు బండి హరీష్, పండ్ల రఘుతో పాటు లక్ష్మీ నారాయణ హమాలీ యూనియన్ సభ్యులు, సిద్ధలింగేశ్వర హమాలీ యూనియన్ సభ్యులు, వివిధ మండలాల నుండి వచ్చిన వాల్మీకి కులబాంధవులు పాల్గొన్నారు.





జనం కోసమే
నేటి దినపత్రిక సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

సూర్య
www.suryaa.com
వాక్ ఇన్ ఇంటర్వ్యూ..
సబ్ ఎడిటర్లు కావలెను..
తెలుగు భాషపై పట్టుండి..
కంప్యూటర్ పరిజ్ఞానం కలిగి ఉన్న
సబ్ ఎడిటర్లు కావలెను.. సీనియార్టీకి మొదటి ప్రాధాన్యత
కల్పించడం అయినది..
సంప్రదించండి..
రీజినల్ మేనేజర్,
6301107116
నేటి దినపత్రిక సూర్య,
స్థానిక కార్యాలయం,
ఆదిమూర్తినగర్, లిటిల్ ఫ్లవర్
స్కూల్ వద్ద, అనంతపురము

# పంట కోత ప్రయోగం నిర్వహించిన మండల వ్యవసాయ అధికారి ముస్తఫా



**ధర్మవరం రూరల్ మేజర్ న్యూస్** పరిధిలోని కునుతూరు గ్రామంలో సాకే సాలమ్మ, వెంకటరామిరెడ్డి కి చెందిన పొలాల్లో వర్షాధారము కింద సాగుచేసిన వేరుసెనగలో పంట కూత ప్రయోగం నిర్వహించడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి ముస్తఫా తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిర్దేశిత 25 చదువు మీటర్ల విస్తీర్ణంలో 1450 గ్రాములు, 1320 గ్రాములు చొప్పున దిగుబడి రావడం జరిగిందన్నారు. ప్రతి పంటకు రసాయనిక ఎరువులు తక్కువగా వాడుతూ, పంట రక్షణ పట్ల రైతులు ప్రత్యేక శ్రద్ధను ఘనపరచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఓ లక్ష్మీ నరసింహ శర్మ, వీహెచ్ఏ. చరిత, ఎంపీఓ. సుమిత్ర, రైతులు పాల్గొన్నారు

# ఇద్దరు కంత్రి కి"లేడీ"లు!!!

**నిన్నటి దినం ఉరవకొండలో బంగారం షాపులో పక్కా ప్లాన్ తో నగదు బంగారం చోరీ!**
**షాపు యజమానులకు మొదట మంచి బంగారం చూపించి తర్వాత నకిలీ బంగారం ఇచ్చి మోసం!!**
**రెండు సంవత్సరాల క్రితం పాతూరు బంగారు షాపులో ఈ ఇద్దరు కి"లేడీ"లు పక్కా ప్రణాళికతో నకిలీ బంగారం అంటగట్టి షాపు యజమానులకు మోసం!!**



**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ :** అనంతపురంలోని పాతూరులో రెండు సంవత్సరాల క్రితం ఇద్దరు మహిళా దొంగలు పక్కా ప్రణాళికతో షాపు యజమాని వద్దకు వచ్చి మంచి బంగారం చూపించి తమకు నగదు కావాలని అలాగే కమ్మలు జూకాలు కావాలని చెప్పి మొదట కమ్మలు జూకాలు తీసుకొని మిగిలిన బంగారానికి డబ్బు లు ఇవ్వాలంటూ సుమారు లక్ష రూపాయల నగదును ఇప్పించుకున్నారు అనంతరం మంచి బంగారాన్ని చూసి ఇస్తామని చెప్పి సేమ్ అలాగే ఉన్న నకిలీ బంగారాన్ని వీరికి ఎంత కట్టారు. అదే లేడీ లు నిన్నటి దినం ఉరవకొండలో పక్కా ప్రణాళికతో నకిలీ బంగారాన్ని దుకాణం యజమానికి అప్పజెప్పి డబ్బులు బంగారాన్ని తీసుకెళ్లా రు మొదట మంచి బంగారాన్ని దుకాణం యజమానికి చూపి తర్వాత నకిలీ బంగారం, అంటగట్టారు. మొదట మంచి బంగారం చూపించినప్పుడు అంతా చెక్ చేసుకుని బాగుంది అని క్లారిటీ వచ్చిన తర్వాత బేరం చేసి వారికి కొంత నగదు ఇచ్చి మిగిలిన తూకానికి బంగారాన్ని అప్పజెప్పారు అంతలోపే ఆ లేడీ లు మా బంగారం చూసి ఇస్తామని చెప్పి, ఏ మార్చి అదే బంగారాన్ని నకిలీ రూపం లో ఉన్న మరొక డిజైన్ చైన్, షాప్ యజమానికి, ఏ మార్చి ఇచ్చారు. వాళ్లు వెళ్లిపోయిన తర్వాత చెక్ చేసుకుంటే అది నకిలీ బంగారం గా ఉండడంతో, షాపు యజమాని, తేరుకొని, పోలీస్ స్టేషన్కు వెళ్లి ఫిర్యాదు చేశారు. పోలీసులు పూర్తిస్థాయిలో విచారణ చేస్తున్నారు.

## కాదలూరు ఎంపీపీ పాఠశాలలో పార్టీ కన్వీనర్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్ పై అవగాహన సదస్సు



**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** ఎన్డీఏ ప్రభుత్వం ఇటీవలే పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆదాభారం తగ్గించే క్రమంలో భాగంగా సూపర్ జిఎస్టి-సూపర్ సేవింగ్ పథకం తీసుకొచ్చారు. సూపర్ జిఎస్టి-సూపర్ సేవింగ్స్ పై తెదేపా సీనియర్ నాయకుడు పార్టీ మండల కన్వీనర్ కాదలూరు మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో పాఠశాల నందు మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మోహన్ రెడ్డి మాట్లాడుతూ పేద మధ్యతరగతి కుటుంబాలకు ఆసరా నిచ్చే నిత్యవసర సరుకుల పైన, అత్యంత భారంగా తగ్గించే పతకంగా భావించాలని మధ్యతరగతి కుటుంబాలకు చేదోడు వాదోడుగా నిలిచే సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ పథకాన్ని ప్రజలందరూ అవగాహన చేసుకుని లబ్ధి పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజు, దొడగట్ట మాజీ సర్పంచ్ రామాంజనేయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## హెూస గుడ్డం ఉన్నత పాఠశాలలో గదుల కొరతతో ఇబ్బంది పడుతున్న విద్యార్థులకు బాసటగా నిలిచిన తెదేపా పార్టీ కన్వీనర్ కాదలూరు మోహన్ రెడ్డి



**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** అసలే కొత్త ఉన్నత పాఠశాలగా రూపు దిద్దుతున్న మండలంలోని హెూస గుడ్డం ఉన్నత పాఠశాల దుస్థితి.. ఈ నేపథ్యంలో అటువైపుగా వెళుతున్న తెదేపా పార్టీ కన్వీనర్ కాదలూరు మోహన్ రెడ్డి కి పాఠశాల పరిస్థితిపై గ్రామస్తుల విన్నపం మేరకు మంగళవారం ఆకస్మికంగా మండల అభివృద్ధి అధికారి దాస నాయక్ తో కలిసి ఉన్నత పాఠశాలను ఆకస్మకంగా తనిఖీ చేశారు.. ఈ క్రమంలోనే పలు సమస్యలు అధికారి దృష్టికి పార్టీ కన్వీనర్ దృష్టికి పాఠశాల చైర్మన్ రాజు తీసుకెళ్లారు.. ఈ సందర్భంగా గదుల కొరతతో తీవ్రంగా ఇబ్బంది పడుతున్న విద్యార్థులకు నేనున్నానంటూ పార్టీ కన్వీనర్ మోహన్ రెడ్డి హామీ ఇచ్చారు.. ఇవ్వడంతో పాటు మండల అభివృద్ధి అధికారి దాస నాయక్ కావలసిన సౌకర్యాలకు, మరమ్మతులకు సానుకూలంగా స్పందించారు.. సానుకూలంగా స్పందించడంతో గ్రామ పెద్దలు వన్నారుప్ప, హనుమంతు, అంజి, చంద్ర, గులేప్ప తదితరులు అభినందనలు తెలిపారు.

# ఆధ్యాత్మిక కేంద్రంలో తాండవిస్తున్న అపరిశుభ్రత చివరి స్థానానికి చేరిన కనిపించని మార్పు..?



వారపు సంతలో పేరుకుపోయిన చెత్త చెదారం

**పుట్టపర్తి, మేజర్ న్యూస్ :** ఆధ్యాత్మిక కేంద్రంగా పేరుగాంచిన పుట్టపర్తి పట్టణంలో ప్రధాన రహదారుల తో పాటు వీధి వీధిన అపరిశుభ్రత తాండవిస్తోంది. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయ సమీపంలో కల ప్రధాన రహదారి తో పాటు చిత్రావతి బైపాస్ మరియు రోడ్డు ఇతర ప్రాంతాలలో చెత్తకుప్పలు పేరుకుపోయి వాటి నుంచి దుర్వాసన వెదజల్లుతోంది. ప్రతిరోజు ప్రధాన వీధులలో పోగు అయిన చెత్తను సక్రమంగా తరలించకపోవడంతో చెత్త కుప్పలు పెద్ద ఎత్తున నిల్వ అయ్యాయి. శనివారం వారపు చెంత జరిగిన తర్వాత ఆదివారం ఉదయం చెత్తను ఊడ్చి తొలగించే సిబ్బంది మూడు రోజులు తర్వాత కూడా చెత్తను తరలించకపోవడంతో ప్రధాన రహదారులలో తిరిగే ప్రజలు వాటి నుంచే వచ్చే దుర్వాసన భరించలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. స్వచ్ఛత కార్యక్రమంలో రాష్ట్రంలో చివరి నుంచి మూడవ స్థానంలో పుట్టపర్తి నిలిచింది. మూడు సంవత్సరాల క్రితం పరిశుభ్రతలో దక్షిణాది రాష్ట్రాలలో రెండవ ర్యాంకు సాధించి అవార్డు పొందిన పుట్టపర్తి మున్సిపాలిటీ నేడు 123వ స్థానానికి పడిపోవడం గమనార్హం. ఆధ్యాత్మిక కేంద్రంగా పేరుగాంచిన పుట్టపర్తి పట్టణం పరిశుభ్రత విషయంలో అందరి చేత వేలెత్తుకుని చూపించుకునే విధంగా దిగజారినప్పటికీ, పరిశుభ్రత పాటించడంలో చర్యలు చేపట్టాల్సిన అధికారులు అందుకు



మరమ్మత్తుకు గురైన చెత్త తరలింపు వాహనం

అనుగుణంగా సరైన చర్యలు చేపట్టకపోవడంతో, పుట్టపర్తి పట్టణంలోని పలు ప్రాంతాల్లో చెత్తాచెదారం కుప్పలు కుప్పలుగా ఉండడం, తరచూ ప్రధాన రహదారితో పాటు వీధులలో డ్రైనేజీ నీరు పొంగి ప్రవహిస్తున్నడంతో పుట్టపర్తికి వచ్చే భక్తులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ద్వారా పుట్టపర్తి మున్సిపాలిటీకి మంజూరు అయిన చెత్త తరలింపు వాహనాలు మరమ్మతులకు గురికాగా వాటిని అధికారులు పక్కన పడేవేశారు. దాదాపు ఏడాది కాలం నుంచి ఈ వాహనాలు మరమ్మతుకు నోచుకోకపోవడంతో చెత్త తరలింపునకు అధికారులు అద్దె ప్రాతిపదికన నాలుగు ట్రాక్టర్లను వినియోగిస్తున్నారు. ఒక్కొక్క ట్రాక్టర్ కు నెలకు 49 వేల చొప్పున చెల్లిస్తూ అధికారులు నాలుగు ట్రాక్టర్లను మునిసిపాలిటీలో వినియోగిస్తున్నారు. నాలుగు ట్రాక్టర్ల ద్వారా పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని 20 వార్డుల నుంచి చెత్తను సేకరించి డంపు యార్డుకు తరలిస్తున్నారు. గత 7 నెలల నుంచి అద్దె ట్రాక్టర్లకు బిల్లులు చెల్లించకపోవడంతో నాలుగు రోజుల నుంచి గుత్తేదారుడు ట్రాక్టర్లను నిలిపివేశాడు. దీనితో పుట్టపర్తి పట్టణంతో పాటు అన్ని గ్రామాలలో చెత్త తరలింపు నిలిచిపోయింది. ఫలితంగా ప్రధాన రహదారితో పాటు వీధులలో చెత్త కుప్పలు పెద్ద ఎత్తున నిల్వ అయ్యాయి. ఇదిలా ఉండగా అధికారులు సోమవారం కదిరి,



చిత్రావతి బైపాస్ రహదారి పక్కన చేరుకుపోయిన చెత్త

హిందూపురం మున్సిపాలిటీల నుంచి రెండు ట్రాక్టర్లను తీసుకొచ్చి అరకొరగా చెత్తను తరలించారు. ప్రభుత్వం కేటాయించిన వాహనాలకు మరమ్మతులు చేసి వాటిని చెత్త తరలింపుకు వినియోగించాల్సిన అధికారులు, అద్దె ట్రాక్టర్లను వినియోగించడంపై పలు విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలో పేరుకుపోయిన చెత్త విషయంపై సానిటరీ అధికారి శివయ్య మాట్లాడుతూ గుత్తేదారుడుకి ఏడు నెలల నుంచి బిల్లులు మంజూరు కాకపోవడంతో మూడు రోజులుగా చెత్త తరలింపు ట్రాక్టర్లు నిలిచిపోయాయని, గుట్టేదారుడుతో చర్చించి మంగళవారం నుంచి ట్రాక్టర్లను వినియోగిస్తున్నట్లు తెలిపారు. ఏడు నెలల కాలానికి సంబంధించిన బిల్లులను ఆన్లైన్ ద్వారా ప్రభుత్వానికి పంపడం జరిగిందని, త్వరలో బిల్లుల మంజూరు అవుతాయన్నారు.



చిత్రావతి రహదారిలో నిల్వ అయిన చెత్త దిబ్బలు

# నైపుణ్య ప్రదర్శనలు భేష్!



## సదుపాయాల కల్పనపై సంతృప్తి

**హిందూపురం మేజర్ న్యూస్ :** ఉపాధ్యాయులు బోధనలో కాలానుగుణంగా నైపుణ్యాలను ప్రదర్శించాల్సిన అవసరం ఎంతో ముఖ్యమని యస్ సి ఇ ర్ టి రాష్ట్ర పరిశీలకులు వగోలు వెంకటేశ్వరులు పేర్కొన్నారు. గత నాలుగు రోజులుగా హిందూపురం సమీపం లోని బిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో 2025 డియస్సి లో ఎంపికయిన నూతన ఉపాధ్యాయులకు శిక్షణ తరగుతులను ఆయన తో పాటు భారత్ విద్యా సంస్థ వ్యవస్థపకులు రమణారెడ్డి మంగళవారం పరిశీలించారు. ఈ సంధర్బంగా నూతన ఉపాధ్యాయులు ప్రదర్శించిన వివిధ నైపుణ్య ప్రదర్శనలు చాలా బాగున్నాయని వారు అభినందించారు. ఇలాగే విధుల్లోకి చేరిన తరువాత బోధనతో పాటు విద్యార్థుల్లో కూడా నైపుణ్య ప్రదర్శనల ద్వారా విషయ పరిజ్ఞాం పై అవగాహన పెంపోందించాలన్నారు. ఇకపోతే భారత్ విద్యా సంస్థ వ్యవస్థాపకులు రమణారెడ్డి స్వయంగా శిక్షణ పొందుతున్న నూతన ఉపాధ్యాయులతో సౌకర్యాలు, సదుపాయాలపై అభిప్రాయాలు ఆడికి తెలుసుకోగా సంతృప్తి వ్యక్తం చేశారు. కొందరు నూతన ఉపాధ్యాయులు పలు సమస్యలు రమణారెడ్డి దృష్టికి తీసుకుపోగా వెంటనే చర్యలు తీసుకొని సరి చేస్తాం అన్నారు. ఈ కార్యక్రమాల్లో మండల విద్యాశాఖ అధికారులు గంగప్ప, శేషాచలం, ప్రసన్న లక్ష్మి, భారత్ విద్యా సంస్థ ప్రతినిధి డాక్టర్ శ్రీనివాస రెడ్డి, ఈశ్వరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తహసిల్దార్ కార్యాలయంలో వాల్మీకి జయంతి వేడుకలు



**లేపాక్షి మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన లేపాక్షి లోని తహసిల్దార్ కార్యాలయంలో వాల్మీకి జయంతి వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం తహసిల్దార్ మాట్లాడుతూ రామాయణాన్ని రచించి తరతరాలు నిలిచిపోయిన వ్యక్తి వాల్మీకి అని ఆమె కొనియాడారు, ఎన్నో పద్యాలు కూడా ఆయన రాయడం జరిగిందని అన్నారు, ఆయన గణితంలో కూడా ఎన్నో పుస్తకాలు రాయడం జరిగింది,ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ కుమార్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ వన్నూరప్ప, ఆర్ ఐ ప్రమీల , కార్యాలయ సిబ్బంది , వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

# వాల్మీకి మహర్షి ఆదర్శప్రాయుడు పార్టీ కన్వీనర్ కాదలూరు మోహన్ రెడ్డి



**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** వాల్మీకి మహర్షి, ఆదికవి ఆదర్శ ప్రాయుడని మండల తెదేపా పార్టీ కన్వీనర్ మోహన్ రెడ్డి అన్నారు. మంగళవారం వాల్మీకి జయంతి సందర్భంగా హీరేహాళ్ మండలం లోని కాదలూరులో వాల్మీకి మహర్షికి ఘనంగా పూల మాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మోహన్ రెడ్డి మాట్లాడుతూ వాల్మీకి ఆదర్శ ప్రాయుడుగా, ఆది కవిగా రామాయణాన్ని రచించిన ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా వాల్మీకి కి శుభాకాంక్షలు ఆయన తెలిపారు.

# వాల్మీకి జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే పల్లె సింధూర, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి



**కొత్తచెరువు, మేజర్ న్యూస్ :** ఆది కవి వాల్మీకి మహర్షి జయంతిని పురస్కరించుకొని మంగళవారం కొత్తచెరువు మండల కేంద్రంలోని వాల్మీకి విగ్రహం వద్ద ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వాల్మీకి మహర్షి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం, పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, "వాల్మీకి రచించిన రామాయణం కేవలం ఒక ఇతిహాసం మాత్రమే కాదు, అది మన ధర్మాన్ని, జీవన విధానాన్ని లోకానికి చాటి చెప్పిన మహోన్నత గ్రంథం. అటువంటి గొప్ప కవిని మనం స్మరించుకోవడం మనందరి బాధ్యత" అని కొనియాడారు. వాల్మీకి చూపిన మార్గంలో యువత నడవాలని ఆమె పిలుపునిచ్చారు. అనంతరం మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, వాల్మీకి మహర్షి బోధనలు ఆచరణీయం అని, రామాయణంలో నిక్షిప్తమైన మానవీయ విలువలను ప్రతి ఒక్కరూ తమ జీవితంలోకి అలవర్చుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ప్రజా ప్రతినిధులు, వాల్మీకి సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# వాల్మీకి మహర్షి అందరివాడు



## బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు భాస్కర్ బాబు నివాళులర్పించిన బీసీ నాయకులు

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** మానవతా విలువలను, ఉన్నతమైన ఆదర్శాలను బోధించే మధుర కావ్యం రామాయణం అని, అలాంటి గొప్ప కావ్యాన్ని రచించిన ఆది కవి వాల్మీకి మహర్షి జయంతి ఘనంగా జరుపుకోవడం ఆనందంగా ఉందని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు వీబీ భాస్కరబాబు పేర్కొన్నారు. వాల్మీకి జయంతి సందర్భంగా నగరంలోని పాతవూరు పవర్ ఆఫీస్ వద్దనున్న వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేసి బీసీ సంక్షేమ సంఘం నాయకులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా భాస్కర్‌బాబు మాట్లాడుతూ.. రామాయణాన్ని మహా అద్భుత కావ్యంగా మలిచి జాతికి సన్మార్గాన్ని నిర్దేశించిన మహోన్నత వ్యక్తి మహర్షి వాల్మీకి అన్నారు. రామాయణం స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ మానవతా విలువలను పెంపొందించుకోవాలన్నారు. సమ సమాజ స్థాపనకు ప్రపంచ మానవాళికి మానవతా విలువలను నేర్పిన మహనీయుడు వాల్మీకి మహర్షి అన్నారు. కుటుంబ వ్యవస్థలో బంధాల గొప్పతనం గురించిన తెలిపిన ఆది కవి మహర్షిని స్మరించుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి డికే రామలింగం, వేల్పు మడుగు వీరాంజనేయులు, చైతన్య వేదిక బోయ రవికుమార్, బోయ రామాంజినేయులు, వాల్మీకి రఘు, విశ్వాచారి, జయశంకర్, రామాంజినేయులు ఆచారి, ఆశావాది రవికుమార్, పలువురు బీసీ నాయకులు పాల్గొన్నారు.

# సమాజ అభివృద్ధిలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకం



## రాష్ట్ర స్థాయి జర్నలిస్టుల క్రికెట్ టోర్నీ ఏర్పాటు అభినందనీయం.. వైసీపీ రాష్ట్ర కార్యదర్శి బీసీ రమేష్ గౌడ్

**అనంతపురం మేజర్ న్యూస్ :** సమాజ అభివృద్ధిలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమని వైసీపీ రాష్ట్ర కార్యదర్శి బీసీ రమేష్ గౌడ్ పేర్కొన్నారు. అనంతపురం ఆర్డీటీ స్టేడియంలో జర్నలిస్ట్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (జేశాప్) ఆధ్వర్యంలో జరుగుతున్న రాష్ట్ర స్థాయి జర్నలిస్టుల క్రికెట్ టోర్నమెంట్ లో వైసీపీ రాష్ట్ర కార్యదర్శి బీసీ రమేష్ గౌడ్ హాజరై క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా బీసీ రమేష్ గౌడ్ మాట్లాడుతూ.. అనంతపురం వేదికగా రాష్ట్ర స్థాయి జర్నలిస్టు క్రికెట్ లీగ్ పోటీలు జేశాప్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. నిత్యం పని ఒత్తిళ్లతో ఉండే జర్నలిస్టుల మానసికోల్లాసం కోసం జేశాప్ ఆధ్వర్యంలో క్రీడా పోటీలు నిర్వహించడం శుభ పరిణామమన్నారు. ప్రతి జర్నలిస్టు ఏదో ఒక క్రీడల్లో పాల్గొనాలని సూచించారు. జర్నలిస్టులకు ఎప్పటికీ నా వంతు సహకారం అందిస్తానని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో జేశాప్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్,రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకట రెడ్డి, రాష్ట్ర కార్యదర్శులు జగదీష్, మొడియం ప్రసాద్, వివేక్ తదితరులు పాల్గొన్నారు.

# ఆసుపత్రి వద్ద పేదలకు అన్నదానం



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం ఆధ్వర్యంలో చైర్‌పర్సన్ డాక్టర్ ఎస్.నిర్మలమురళి అనంతపురంలోని ప్రభుత్వ ఆసుపత్రి వద్ద పేదలకు అన్నదానం చేశారు. కీర్తిశేషులు శబరినాథ్ జయంతి సందర్భంగా వారి సతీమణి అనిత, కుమార్తె అక్షర, కుమారుడు అద్వైత్, తల్లి ధనలక్ష్మి సహకారంతో ప్రభుత్వ ఆసుపత్రి వద్ద అన్నదాన కార్యక్రమము చేసామన్నారు. ఇవాళ దాదాపు 150 మందికి పైగా అన్నదానం చేసామన్నారు. పేదల ఆకలి తీర్చడం అదృష్టంగా భావించి వీలున్న ప్రతి ఒక్కరు అన్నదానం చేయాలని కోరారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు ఓబుళపతి, నబిరసూల్, చంద్రశేఖర్, రవి కుమార్, రామకృష్ణ, దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

# హిందూపురంలో ఈనెల 10న మెగా జాబ్ మేళా




**పుట్టపర్తి, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 10న మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్టు జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి హరికృష్ణ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, సీడాప్, ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజి ఆధ్వర్యంలో 10 తేదీ ఉదయం 9-00 గంటలకు హిందూపురం లోని SDGS M.B.A కళాశాల నందు దాదాపు 15 కంపెనీలతో మెగా జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని, నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ మెగా జాబ్మేళా లో 15 బహుళ జాతీయ కంపెనీలు పాల్గొనుచున్నాయని, వాటి ద్వారా జిల్లాలోని నిరుద్యోగ యువతి యువకులకు ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. మెగా జాబ్ మేళాలో Tech Mahindra, 24/7, HDFC Bank, H1 HR Solutions, Mobile manufacturing company, NXA FP Company LTD, ACT Pvt Ltd, KIML, LMS, Dr Reddy's, Hyundai Mobis, Just Dail, Paytm, Labournet, Young India లాంటి 15 బహుళ జాతీయ కంపెనీలు పాల్గొనుచున్నాయన్నారు. ఈ మెగా జాబ్ మేళాలో హాజరు అయ్యే నిరుద్యోగ యువతీ, యువకులు విద్యార్హతలు పదవ తరగతి, ఇంటర్, ఐ.టి.ఐ, డిప్లొమా, బి. ఫార్మసీ /M. ఫార్మసీ, నర్సింగ్ / ఎనీ డిగ్రీ, ఎనీ బి.టెక్, పి.జి, చదివిన వారు 18 సంవత్సరాల నుంచి 35 సంవత్సరాల వయసు కలిగిన అభ్యర్థులు అర్హులని,ఈమెగా జాబ్ మేళా లో సెలెక్ట్ అయిన అభ్యర్థులకి నెలకి రూ 10 వేల నుండి 25 వేల వరకు జీతం ఉంటుందని తెలియజేశారు.ఈ ఇంటర్వ్యూలకు హాజరు అయ్యే అభ్యర్థులు ఖచ్చితంగా విద్యార్హత పత్రాలు జిరాక్స్, ఆధార్ కార్డ్, రెండు ఫోటోలతో అర్హత కలిగిన నిరుద్యోగ యువతి,యువకులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు, 9676706976, 9959416770 ఫోన్ నంబర్స్ కు సంప్రదించాలని తెలియజేశారు. అర్హత కలిగిన అభ్యర్థులు https://naipunyam.ap.gov.in/user-registration లో రిజిస్టర్ చేసుకోగలరు.

# అనంతపురం కలెక్టర్ దృష్టికి రాప్తాడు నియోజకవర్గ సమస్యలు

**మూడు మండలాల పరిస్థితిని వివరించిన ఎమ్మెల్యే పరిటాల సునీత**

**జిల్లా కలెక్టర్ ఆనంద్ తో మర్యాదపూర్వక భేటీ**

**అనంతపురం మేజర్ న్యూస్ :** రాప్తాడు నియోజకవర్గంలోని సమస్యలను ఎమ్మెల్యే పరిటాల సునీత అనంతపురం జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ దృష్టికి తీసుకెళ్లారు. ఇటీవల కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన ఆనంద్ ఐఏఎస్ తో ఆమె మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. కలెక్టరేట్ లోని ఆయన ఛాంబర్ లో కలిసి పుష్పగుచ్ఛాలు అందజేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని రాప్తాడు, ఆత్మకూరు, అనంతపురం రూరల్ మండలాల సమస్యలను వివరించారు. ఇటీవల పెండింగ్ లో ఉన్న పనుల గురించి కూడా కలెక్టర్ కు తెలిపారు హంద్రీనీవా ద్వారా నీరు అందించాల్సిన ప్రాంతాల గురించి, ఇళ్ల నిర్మాణం, కొత్త రేషన్ కార్డులు, పింఛన్లు వంటి వాటి గురించి కలెక్టర్ తో చర్చించారు. అన్ని అంశాల మీద కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. నియోజకవర్గ అభివృద్ధికి సహకారం అందించాలని ఎమ్మెల్యే సునీత కలెక్టర్ గారిని కోరారు.

# వైద్య ఖర్చుల కోసం జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆర్థిక సహాయం



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** అనారోగ్యంతో జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న పాస్టర్ మైకేల్ సతీమణి వైద్య ఖర్చుల నిమిత్తం జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పాస్టర్. రెడ్డి వారి నెహెమ్యా నాగరాజు ఆదేశాల మేరకు అసోసియేషన్ సభ్యులు మంగళవారం రూ.14,400 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా సెక్రటరీ పాస్టర్. జి ఆర్ ఆనంద్, జాయింట్ సెక్రెటరీ పాస్టర్. వి. మనష్షే, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ పాస్టర్. విజయ్ సింహ, పాస్టర్. చార్లెస్ నాయక్, పాస్టర్. లాబాను సుధాకర్, పాస్టర్ శ్యాంసుందర్ పాల్గొన్నారు.

# సామాజిక సేవలో టిడిపి నాయకులు సుధాకర్



**శింగనమల, మేజర్ న్యూస్ :** శింగనమల మండలం వెస్ట్ నరసాపురం పంచాయితీలోని చిన్నజలాలపురం గ్రామానికి చెందిన టిడిపి నాయకులు బోయ సుధాకర్ సామాజిక సేవలో భాగంగా గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల, అంగన్వాడి సెంటర్ వద్ద కంపచెట్లను జేసీబీతో క్లీన్ చేయించడంతో పాటు డ్రైనేజీ కాలువను శుభ్రం చేయించారు.ఈ సందర్భంగా టిడిపి నాయకులు సుధాకర్ మాట్లాడుతూ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ఆదేశాల మేరకు చిన్నజలాలపురం గ్రామంలో అధ్వానంగా పేరుకుపోయిన డ్రైనేజీ కాలవను అంగన్వాడి సెంటర్ దగ్గర ఉన్న కాలువను జెసిబి సహాయంతో శుభ్రం చేయించినట్లు తెలియజేశారు.కంప చెట్లు కాలువలు పేరుకు పోవడంతో చిన్నారులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతుండటంతో శుభ్రం చేయించి బ్లీచింగ్ పౌడర్ చల్లించినట్లు తెలియజేశారు.

## రంగోత్సవ వేడుకల్లో బంగారు పతకాలు సాధించిన విద్యార్థులుకూ మెడల్స్ అందజేసిన ప్రధానోపాధ్యాయులు శ్రీదేవి



**కూడేరు మేజర్ న్యూస్ :** కూడేరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రంగోత్సవ వేడుకలను 2025 ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల చదువుతున్న విద్యార్థులు కలరింగ్, చేతితో రాయ డం, కార్టూన్ మేకింగ్, టాటూ మేకింగ్, స్కెచింగ్, గ్రీటింగ్ కార్డ్ మొదలైన వివిధ రకాల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బంగారు పతకాలు ను ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. 10, వెండి పతకాలు 5, కాంస్య పతకాలు 4, ట్రోఫీలు 2 మరియు పాఠశాలకు మొమెంటు ప్రధానం నిర్వహి ంచడం జరిగింది అని తెలిపారు. గెలుపొందిన విద్యార్థులు ఆనందా న్ని వ్యక్తం చేసారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీమతి శ్రీదేవి మరి యు పార్ట్ టైం ఉపాధ్యాయురాలు శ్రీమతి నాగమణి మరియూ ఇతర ఉపాధ్యాయిని,ఉపాధ్యాయురాలు ఈ పోటీ జరగడం వల్ల విద్యార్థుల్లో సృజ నాత్మకత పెరగడం అభినందనీయం. అన్ని పోటీలను పి.టి.ఐ. నాగమణి నిర్వహించారు.

## ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు



**హాజరైన వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి, వైసీ గోవర్ధన్ రెడ్డి, మండల కన్వీనర్ రామిరెడ్డి**

**మడకశిర, మేజర్ న్యూస్ :** స్థానిక పట్టణంలోని వాల్మీకి సర్కిల్ వద్ద మంగళవారం వాల్మీకి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి, లీగల్ సెల్ అధ్యక్షులు గోవర్ధన్ రెడ్డి, మండల కన్వీనర్ రామిరెడ్డి, నాయకులు హాజరయ్యారు. తొలుతగా ఈ వేడుకలకు విచ్చేసిన నాయకులకు వాల్మీకి కమిటీ సభ్యులు శాలువాలు కప్పి సన్మానించారు. అనంతరం వాల్మీకి విగ్రహానికి వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో వాల్మీకి కమిటి అధ్యక్షులు మోహన్, పట్టణ అధ్యక్షులు సతీష్ కుమార్, సురంగాల నాగరాజు, నాగభూషణ రెడ్డి, పట్టణ కార్యదర్శి రఘునందన్, ఓం కుమార్, నగేష్, ధను, వైఎస్ఆర్సిపి నాయకులు వాల్మీకి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## సోలార్ ప్రాజెక్టు కోసం భూసమస్యలు పరిష్కరించాలి



**జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్**

**అనంతపురం కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** సోలార్ ప్రాజెక్టు ఏర్పాటు కోసం భూసమస్యలు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో సోలార్ ప్రాజెక్టు కోసం భూసేకరణపై సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కంబదూరు మండలంలోని చెన్నంపల్లి గ్రామం వద్ద ఏర్పాటు చేస్తున్న సోలార్ ప్రాజెక్టు కోసం 5,862 ఎకరాల భూమిని గుర్తించగా, ఇందులో నెలకొన్న భూసమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. అత్యధిక ప్రాధాన్యత తీసుకుని నెల రోజుల లోపల భూసమస్యల పరిష్కరించాలన్నారు. భూ సమస్యలలో చిన్నచిన్న వాటిని ముందుగా పరిష్కరించాలని సూచించారు. ఆర్డీఓ, సోలార్ ప్రాజెక్టు, నెడ్ క్యాప్, సర్వే శాఖల అధికారులతో టీంను ఏర్పాటు చేసుకొని రెండు రోజుల్లోగా కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు.

## సుప్రీం కోర్టు సీజేఐపై దాడి అమానుషం



**మీడియా సమావేశంలో సీపీఐ నాయకులు**

**రాయదుర్గం, మేజర్ న్యూస్ :** దేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీం కోర్టులో సాక్షాత్తు భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) బీఆర్ గవాయ్ పై ఓ మతోన్మాది షూస్ విసరి దాడికి పాల్పడడం అమానుషమని, ఇది ప్రజాస్వామ్యంపై జరిగిన దాడి అని, ఈ దుశ్చర్యను సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నాగార్జున తీవ్రంగా ఖండించారు. పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో సుప్రీం కోర్టు సీజేఐ పై జరిగిన ఘటనపై ఆయన మంగళవారం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. భారతదేశ అత్యున్నత న్యాయస్థానంలో ఉన్న ప్రధాన న్యాయమూర్తికే భద్రత లేనప్పుడు సాధారణ ప్రజలకు భద్రత ఎలా ఉంటుందని ప్రశ్నించారు. ఈ ఘటనపై రాష్ట్రపతి తక్షణమే స్పందించాలన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదే అన్నారు. ఇలాంటి ఘటనలను సీపీఐ పార్టీ సహించదని, వెంటనే ఘటనపై సమగ్ర విచారణ జరిపి , దాడికి పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కొట్రేష్, ఏఐఎస్ ఎఫ్ జిల్లా కోశాధికారి ఆంజనేయులు, సీపీఐ తాలూకా కార్యవర్గ సభ్యులు తిప్పేస్వామి, నరసింహులు, నాయకులు దురుగన్న పాల్గొన్నారు.

## వాల్మీకి విగ్రహానికి పూలమాలలు నివాళులు అర్పించిన వైసీపీ నాయకులు



**లేపాక్షి మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన లేపాక్షి లో వున్న వాల్మీకి విగ్రహానికి వైసిపి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు వైసిపి మండల కన్వీనర్ నిసార్, వైస్ ఎంపీపీ అంజినరెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాల్మీకి రామాయణం రచించి వాల్మీకి మహర్షి మానవ సమాజానికి మార్గదర్శకులని పేర్కొన్నారు, ప్రతి ఒక్కరూ ఆయన అడుగుజాడల్లో నడిచి సనాతన ధర్మస్థాపనకు కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు మల్లన్న, మాధవరెడ్డి, వెంకటేష్, చలపతి, రామంజి, వైసీపీ సోషల్ మీడియా నియోజకవర్గ కోఆర్డినేటర్ శ్యాం ప్రసాద్ రెడ్డి, ఈడిగ శ్రీనివాసులు, రామంజి, తదితరులు పాల్గొన్నారు.

## ఆదికవి వాల్మీకి మహర్షి అందరికి ఆదర్శం



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** ఆది కవి వాల్మీకి మహర్షి అందరికీ ఆదర్శమని బిజెపి జిల్లా నాయకులు కొనియాడారు. వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా మంగళవారం నగరంలోని పాతూరు వాల్మీకి సర్కిల్లో ఆయన చిత్రపటానికి బిజెపి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్, రాష్ట్ర కార్యదర్శి సందిరెడ్డి శ్రీనివాసులు , రాష్ట్ర సెల్స్ కన్వీనర్ కణంపల్లి చిరంజీవి రెడ్డి మాట్లాడుతూ మహర్షి వాల్మీకి గారు భారత ప్రథమ కవి, ఆదికవిగా, మహోన్నతమైన రామాయణం రచించి ప్రపంచానికి నీతి, ధర్మం, ప్రేమ, త్యాగం వంటి మానవ విలువలను చూపించారని కొనియాడారు.ఆయన జీవితం మనకు ఒక గొప్ప స్ఫూర్తి, కర్మతో మనిషి తన జీవితాన్ని మార్చుకోగలడనే సత్యాన్ని ఆయన నిరూపించారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ రెడ్డి, జిల్లా ఉపా అధ్యక్షులు పామిశెట్టి నాగరాజు, సీనియర్ నాయకులు లలిత్ కుమార్, పెద్దన్న అశోక్ నగర్ మండల అధ్యక్షులు బోయ లక్ష్మణ్, అయ్యన్న, చంద్రమోహన్ రెడ్డి, చక్రధర్ యాదవ్, కాటమయ్య,, వీరనారాయణ, చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

**పరిగి మేజర్ న్యూస్ :** మండలంలోని ఊటుకూరు పంచాయతీ బసవనపల్లి మానేసముద్రం మధ్య రోడ్డుపై ఈ నెల 3వ తేదీన ప్రమాదం చోటు చేసుకుంది. ద్విచక్ర వాహన దారులు ఇద్దరు ఇదే బసవనపల్లి చెందినవారు ఇందులో రమేష్ (33) బెంగుళూరులో చికిత్స పొందుతూ మంగళవారం మరణించాడు. సుదీప్ వరప్రసాద్ పై కేసు నమోదు చేశామని ఏఎస్ఐ బాలరాజు తెలిపారు.

## ప్లాస్టిక్ వినియోగిస్తున్న చికెన్ వ్యాపారికి 5వేల జరిమానా



**మున్సిపల్ కమిషనర్ పగడాల జగన్నాథ్**

**మడకశిర, మేజర్ న్యూస్ :** మున్సిపాలిటీ పరిధిలోని సంపూర్ణ ప్లాస్టిక్ నిషేధించడం ఆగస్టు 15 నుండి అమల్లో ఉన్నదని పట్టణంలో వ్యాపారస్తులు అందరూ ఈ నిషేధానికి సహకరిస్తున్నారని కొందరు వ్యాపారస్తులు ప్లాస్టిక్ కవర్ల వినియోగాన్ని మరలా ప్రారంభించారని ఈ విషయాన్ని తెలుసుకుని పట్టణంలో మంగళవారం పలు దుకాణాలలో ఆకస్మికంగా తనిఖీ నిర్వహించామని మున్సిపల్ కమిషనర్ పగడాల జగన్నాథ్ తెలిపారు. స్థానిక పట్టణంలోని రాజీవ్ గాంధీ సర్కిల్ సమీపంలో ఉన్న చికెన్ సెంటర్స్ వద్ద ప్లాస్టిక్ కవర్స్ వినియోగిస్తున్నారని తెలుసుకొని వారికి ఒక్కొక్కరికి ఐదు వేల రూపాయల జరిమానా విధించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పట్టణ ప్రాంతంలో ప్రజలు ప్లాస్టిక్ వినిషేధాన్ని పూర్తిగా సహకరించాలని ఇంటి నుండి జూట్ బ్యాగులు, స్టీల్ క్యారేజీలు, గుడ్డ సంచులు వంటి వాటిని వినియోగించాలని ఆయన ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ శానిటేషన్ సెక్రటరీలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామ సభలు నిర్వహించిన ఎంపీడీవో కుల్లాయి స్వామి



**కూడేరు మేజర్ న్యూస్ :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలులో భాగంగా రాబోయే ఆర్థిక సంవత్సరం 2026-27 లో ఉపాధి పనులు చేపట్టడం కొరకు **"పనుల గుర్తింపు - ప్రణాళిక ప్రక్రియ"** సోమవారం కూడేరు మండలంలోని కూడేరు నందు గ్రామ సభను కోడేరు గ్రామ సర్పంచ్ లలితమ్మ మరియు ఎంపీడీవో కుళాయి స్వామి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి, సర్పంచ్ లలితమ్మ మరియు అధికారులు ఏపీఓ పోలేరయ్య ఈసీ రాజేష్ కుమార్, సాంకేతిక సహాయకురాలు శ్రీమతి కోమల, సచివాలయ సిబ్బంది, ఉపాధి సిబ్బంది మరియు ప్రజలు పాల్గొన్నారు.

# కేతిరెడ్డి రౌడీలకు చట్టపరమైన శిక్షలు తప్పవు

**- మంత్రి సత్య కుమార్ నేతృత్వంలో ధర్మవరం మరింత అభివృద్ధి**
**- పిపిపి పై కేతిరెడ్డివి అవగాహన లేని వ్యాఖ్యలు**
**- బిజెపిలోకి చేరికల సమావేశంలో హరీష్ రావు ధ్వజం**



శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి మేజర్ న్యూస్: ధర్మవరం పట్టణం 12వ వార్డు లోని కోట, కురవ వీధికి చెందిన బిల్లే నంద మంగళవారం తమ మిత్రబృందంతో కలిసి భారతీయ జనతా పార్టీలో చేరారు. మంత్రి నియోజకవర్గ ఇన్‌చార్జ్ హరీష్ బాబు వీరికి పార్టీ కండువా కప్పి, వారిని అధికారికంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ "బిల్లే నంద వారి మిత్రబృందం భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై, పార్టీ అభివృద్ధి దిశలో భాగస్వాములు కావాలనే నిశ్చయంతో బీజేపీలో చేరారు. వీరందరికీ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తరపున హృదయపూర్వక స్వాగతం తెలియజేస్తున్నాను అన్నారు. మంత్రి సత్యకుమార్ యాదవ్ నాయకత్వంలో ధర్మవరం నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను హరీష్ బాబు వివరించారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామి రెడ్డి తీరును తీవ్రంగా విమర్శించారు. కేతిరెడ్డి వెంకట్రాంరెడ్డి తల్లి కాంగ్రెస్ విధానాన్ని అనుసరించుకుంటూ, విదేశాలకు వెళ్లి రాష్ట్ర ప్రభుత్వంపై చులకనగా మాట్లాడుతున్నారన్నారు. ఎన్నికల సమయంలో చేసిన అహంకారపు మాటలకు కేతిరెడ్డి మూల్యం చెల్లించక తప్పదన్నారు. కేతిరెడ్డి పెంచి పోషించిన రౌడీలు, బీజేపీ కార్యకర్తలపై దాడి చేసిన వారిపై కూడా త్వరలో చట్టపరమైన చర్యలు తప్పవు అన్నారు. మంత్రి సత్యకుమార్ యాదవ్ నాయకత్వంలో ధర్మవరం అభివృద్ధి దిశగా పయనిస్తోందనీ ప్రజలకు దగ్గరగా ఉండే నాయకత్వమే భవిష్యత్తు భారతదేశ రాజకీయానికి బలమైన పునాది అవుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఓబులేష్, పట్టణ అధ్యక్షులు చంద్ర, రూరల్ మండల అధ్యక్షులు గొట్లూరు చంద్ర, మైనార్టీ నాయకులు నబి రసూల్, చంద్రమౌళి, పుల్లయ్య గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యురాలు వరలక్ష్మి, మహాలక్ష్మి, రాధమ్మ, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మహర్షి వాల్మీకి యావత్ సృష్టికే ఆదర్శప్రాయుడు

**- వాల్మీకి మహర్షి బోధనలు మానవతా మార్గం చూపుతున్నాయి**
**-హరీష్ బాబు వ్యాఖ్యలు**



శ్రీసత్యసాయిజిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్: రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆదేశాల మేరకు ధర్మవరం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట ఉన్న మహర్షి వాల్మీకి విగ్రహానికి ఆయన నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ మహర్షి వాల్మీకి యావత్ సృష్టికే ఆదర్శప్రాయుడు అని, ఆయన మనకు కుటుంబ విలువలు, మానవతా సూత్రాలు నేర్పిన మహానుభావుడు అని అన్నారు. భారతీయ సంస్కృతికి, హిందూ సమాజానికి మూల స్తంభంగా నిలిచిన మహర్షి వాల్మీకి ఆచారాలు, ఆలోచనలు ఈ రోజు కూడా సమాజానికి దారిదీపాలుగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. మహర్షి వాల్మీకి "ఆది కవి"గా విశ్వప్రసిద్ధి చెందారని, ఆయన రచించిన రామాయణం మానవజీవితానికి ధర్మబోధనలను అందించే ఆదికావ్యమని తెలిపారు. ప్రతి మనిషిలోని మంచితనాన్ని వెలికితీయగల శక్తి వాల్మీకి బోధనల్లో నిక్షిప్తమై ఉందని, ఆయన ఆలోచనలు నేటి తరానికి స్ఫూర్తినిచ్చే మార్గదర్శకాలు అని అభిప్రాయపడ్డారు. రాయలసీమ ప్రాంతంలో వాల్మీకి వారసులు దీర్ఘకాలంగా ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి సత్య కుమార్ యాదవ్ దృష్టికి తీసుకువెళ్లి ఈ సమాజానికి న్యాయం జరిగేలా, వాల్మీకి బోయ సమాజ అభ్యున్నతికి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకునేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. సమాజం అభివృద్ధి చెందాలంటే విద్య, ఉపాధి, సామాజిక సమానత్వం ముఖ్యమని, ఈ దిశగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. మహర్షి వాల్మీకి బోధించిన ధర్మం, సత్యం, సేవా భావం మన ప్రతి ఒక్కరి జీవితంలో ఆచరణలో ఉండాలని హరీష్ బాబు పిలుపునిచ్చారు. ఆయన ఆలోచనలు శాశ్వతమైనవని, భారతీయ సంస్కృతిలో వాల్మీకి గారి స్థానం అపూర్వమని పేర్కొన్నారు. వాల్మీకి సమాజ అభివృద్ధి కోసం ఇండియా కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని హరీష్ బాబు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండల అధ్యక్షులు చంద్ర, పోతుకుంట రాజు, చిన్న లింగమయ్య, చింతలపల్లి కొండయ్య, లక్ష్మీనారాయణ, జింకల రాజన్న, బీజేపీ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## సూపర్ జిఎస్టీ సూపర్ సేవింగ్స్ పై అవగాహన కార్యక్రమం

**- కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాసులు.**




మడకశిర, మేజర్ న్యూస్: స్థానిక పట్టణంలో ఉన్న శాంతమ్మ వై తిమ్మారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమం పై కళాశాల ప్రిన్సిపాల డాక్టర్ శ్రీనివాసులు విద్యార్థిని విద్యార్థులకు సమావేశం ఏర్పాటు చేసి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, జిఎస్టి గతంలో ఉన్న ధరలు, ప్రస్తుత జిఎస్టి ధరలను గురించి ఆయన విద్యార్థులకు వివరించారు. జిఎస్టి ధరల సవరణ వల్ల వినియోగదారులకు కలిగే ప్రయోజనాలు అదేవిధంగా దేశ ఆర్థిక వ్యవస్థ పై జీఎస్టీ ప్రభావాన్ని గురించి క్షుణ్ణంగా ఆయన విద్యార్థులకు వివరించారు. అనంతరం కళాశాల సిబ్బంది విద్యార్థులు కలిసి ర్యాలీలో భాగంగా జిఎస్టి నినాదాలు చేస్తూ ప్రజలకు జీఎస్టీ పై అవగాహన కల్పించారు.. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ హేమలత, కామర్స్ అధ్యాపకులు శివన్న, అధ్యాపక సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## ఘనంగా సూపర్ జిఎస్టిఆర్ ర్యాలీ

కుందుర్పి, మేజర్ న్యూస్ : కుందుర్పి మండలంలో సూపర్ జీఎస్టీఆర్ ర్యాలీ కార్యక్రమాలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రమైన కుందుర్పి, ఆపలేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సూపర్ జీఎస్టీఆర్ పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమంతో పాటు వ్యాసరచన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆయా పాఠశాలల నుండి గ్రామ ప్రధాన వీధుల గుండా విద్యార్థులచే సూపర్ జిఎస్టిఆర్ ర్యాలీ నిర్వహించారు. ఆపిలేపల్లి కార్యక్రమంలో ఎంపీడీఓ మాధవి, మండల విద్యాశాఖ అధికారిణి లక్ష్మీదేవి గ్రామ సర్పంచ్ హసీనాబీ ఆతావుల, పంచాయతీ కార్యదర్శ నవీన్, స్కూల్ కమిటీ చెర్మెన్ చిరంజీవి, గ్రామపెద్దలు రామిరెడ్డి, విరుపాక్షి, పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## కలెక్టర్‌ను కలిసిన ధర్మవరం మార్కెట్ యార్డ్ చైర్మన్ వైస్ చైర్మన్





శ్రీసత్యసాయిజిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్: శ్రీ సత్య సాయి జిల్లా నూతన కలెక్టర్ శ్యాం ప్రసాద్ ను ధర్మవరం మార్కెట్ యార్డ్ చైర్పర్సన్ అంబటి అరుణశ్రీ, వైస్ చైర్మన్ ముల్లగూరి అయ్యప్ప, బిజెపి స్టేట్ కౌన్సిల్ సభ్యులు అంబటి సతీష్ మర్యాద పూర్వకంగా కలిశారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం మార్కెట్ యార్డ్ అభివృద్ధి రావలసిన నిధులపై చర్చించారు. ఈ సందర్భంగా మార్కెట్ యార్డ్ అభివృద్ధికి ప్రభుత్వపరంగా తమవంతు కృషి చేస్తామని కలెక్టర్ హామీ ఇచ్చినట్లు మార్కెట్ యార్డ్ కమిటీ పేర్కొంది. అనంతరం జాయింట్ కలెక్టర్ తో పాటు సివిల్ సప్లై మేనేజర్ ను కలిసి సన్మానించారు. సందర్భంగా మార్కెట్ యార్డ్ లో ఎదుర్కొంటున్న పలు సమస్యలపై వినిత పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ కార్యదర్శి నాగేంద్ర కుమార్ పలువురు సభ్యులు పాల్గొన్నారు.

## హెలికాప్టర్‌తో పుష్పవృష్టికి కసరత్తు



తాడిమర్రి , మేజర్ న్యూస్ : మండలంలో జరిగే ఈ చారిత్రక జాతర, పెద్దయ్య స్వామి జల్ది పూజ వేలాది మంది భక్తులను ఆకర్షిస్తుంది. ఈ సంవత్సరం భక్తులకు కనువిందు చేసేలా, పూజా కార్యక్రమానికి దివ్యత్వాన్ని జోడించేలా హెలికాప్టర్ ద్వారా పూల వర్షం కురిపించాలని అధికారులు, జాతర కమిటీ సభ్యులు ప్రతిపాదించారు. ఈ ప్రతిపాదనపై స్పందించిన పుట్టపర్తి డి.ఇ. శివరాములు మంగళవారం తాడిమర్రిలోని పరుష జరిగే ఆలయ ప్రాంగణాన్ని, చుట్టుపక్కల ప్రాంతాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. నిధులు, అనుమతులు: ఈ కార్యక్రమానికి అయ్యే అంచనా వ్యయం, పై అధికారుల నుంచి తీసుకోవాల్సిన అనుమతుల ప్రక్రియపై కూడా డి.ఇ. శివరాములు దృష్టి సారించారు.

## మెరిట్ విద్యార్థులకు బహుమతి ప్రధానం

**- శ్రీ వివేకానంద డిగ్రీ కళాశాల యాజమాన్యం**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** 2వ మరియు 4వ సెమిస్టర్ ఫలితాల నందు మెరిట్ మార్కులు సాధించిన విద్యార్థులకు శ్రీ వివేకానంద డిగ్రీ కళాశాల యాజమాన్యం బహుమతి ప్రధానం చేసింది. ఈ సందర్భంగా కళాశాల నందు కరస్పాండెంట్ భాస్కర్ రెడ్డి డైరెక్టర్ బాలం లక్ష్మీనారాయణ రెడ్డి, ప్రిన్సిపాల్ కరణం హర్షవర్ధన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో స్టాటిస్టిక్స్ సీనియర్ అధ్యాపకులు నరేష్ అతిథిగా హాజరై విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కళాశాలలో విద్యార్థులను ప్రోత్సహించే విధానాన్ని మొదటగా ప్రవేశ పెట్టిన స్టాటిస్టిక్స్ అధ్యాపకులు నరేష్ మరియు కంప్యూటర్ అధ్యాపకులు శామీర్ భాష అని, ఈ సాంప్రదాయాన్ని మున్ముందు కూడా కొనసాగిస్తామని వారు తెలిపారు. మార్కులతో పాటు సబ్జెక్ట్ నాలెడ్జ్ పెంచుకున్నప్పుడే ఈ పోటీ ప్రపంచంలో మనుగడ సాగించడం సాధ్యం అవుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్చార్జి రమేష్, అధ్యాపకులు కృష్ణయ్య, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## చేనేత ప్రముఖులు కచర్ల అంజి పుట్టినరోజు సందర్భంగా కలిసిన రజిని ట్రస్ట్



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : పట్టణం చేనేత ప్రముఖులు నేత కచర్ల అంజి పుట్టినరోజు సందర్భంగా తన చాంబర్లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వైసీపీ నాయకులు మాజీ మున్సిపల్ చైర్మన్ చందమూరి నారాయణరెడ్డి, మాట్లాడుతూ మా మిత్రలు అంజి, పుట్టినరోజు సందర్భంగా కలవడం చాలా సంతోషం ఉందని తెలియజేశారు. కౌన్సిలర్ కేత లోకేష్, చేనేత కార్మికులకి ఎప్పుడు అవసరమా తన వద్ద సహకారం అందిస్తున్న యువ నాయకుడు అంజి, మరిన్ని పుట్టినరోజులు జరుపుకోవాలని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు వెళ్లాలని ఈ సందర్భంగా తెలియజేశారు. రజనీ ట్రస్ట్ వ్యవస్థాపలు కన్నా వెంకటేష్, మాట్లాడుతూ రజిని ట్రస్ట్ ధర్మవరం అనేక సేవా కార్యక్రమాల్లో నేత కచర్ల అంజి, తన వంతు సహకారం అందించిన చాలా సంతోషకరం గతంలో రజిని ట్రస్ట్ సేవలకు కూడా తమవంతు సహకారం ఇవ్వడం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేశారు. వైసిపి నాయకులు యువ నాయకులు నేత కచర్ల అంజి మాట్లాడుతూ ప్రస్తుతం ధర్మవరంలో అనేక సహకారాలు చేస్తూ రజిని ట్రస్ట్ మంచి గుర్తింపు తెచ్చుకోవడం చాలా సంతోషకరం భవిష్యత్తులో నా వంతు సహకారాలు అందజేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చందుమూరి నారాయణరెడ్డి, కౌన్సిలర్ కేతా లోకేష్, చంద్ర శేఖర్ రెడ్డి, కన్నా వెంకటేష్, ఉదయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# విజ్ఞాపన సభను విజయవంతం చేయండి



పోస్టర్ల విడుదలలో 1998 బ్యాచ్ ఉపాధ్యాయులు

**రాయదుర్గం, మేజర్ న్యూస్ :** ఈనెల 11వ తేదీన విజయవాడలోని ధర్నా చౌక్ లో నిర్వహిస్తున్న విజ్ఞాపన సభను విజయవంతం చేయాలని 1998 ఎంటీఎస్ ఉపాధ్యాయులు పిలుపునిచ్చారు. ఈ మేరకు వారు మంగళవారం సభకు సంబంధించిన పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1998 బ్యాచ్ ఉపాధ్యాయులుగా నియమితులైన మేము 25 సంవత్సరాలుగా చాలా నష్టపోయామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రత్యేక చొరవ చూపి మాకు న్యాయం చేయాలని వారు కోరారు. తక్షణమే రెగ్యులర్ చేయాలని, ఉద్యోగ విరమణ కాలపరిమితి 62 సంవత్సరాలకు పెంచాలని, 12 నెలల జీతం ఇవ్వాలని, 4052 మందిలో పదవి విరమణ పొందిన వారికి మినిమమ్ రూ.20 వేలు పింఛన్ ఇవ్వాలని, హెల్త్ కార్డులు మంజూరు చేయాలని విజ్ఞాపన సభలో డిమాండ్ చేయనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ రామాంజినేయులు, ఎంటీఎస్ ఉపాధ్యాయులు కిషోర్ కుమార్, గోపాల్ నాయుడు, వెంకటేశులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన జీఎస్టీ 2.0 మీద అవగాహన సదస్సు




జీఎస్టీ రేట్ల తగ్గింపు సామాన్యునికి ఉపశమనం

**పెనుకొండ మేజర్ న్యూస్ :** స్థానిక పరిటాల శ్రీరాములు ప్రభుత్వ డిగ్రీ కళాశాల పెనుకొండ నందు కళాశాల ప్రిన్సిపల్ డా. కె జయప్ప అధ్యక్షతన వాణిజశాస్త్ర విభాగం నూతన జీఎస్టి 2.0 మీద అవగాహన సదస్సును ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపల్ కే జయప్ప గారు జీఎస్టీ 2.0 యొక్క ప్రాముఖ్యత భారతదేశంలో పన్నుల విధానాన్ని సరళీకృతం చేయడం, సామాన్య ప్రజలపై పన్ను భారాన్ని తగ్గించడం మరియు వ్యాపారాలకు, ముఖ్యంగా ఎమ్మెస్ ఎంఈ లకు (సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమలు) కార్యకలాపాలను సులభతరం చేయడం వల్ల మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భారం తప్పించి ఉపశమనం కలిగించిందని తద్వారా కొనుగోలు శక్తి పెరిగి భారతదేశ ఆర్థిక వ్యవస్థ మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉందని తెలియజేశారు. అనంతరం వాణిజ్య శాస్త్ర విభాగ అధిపతి వి నారాయణ మాట్లాడుతూ జీఎస్టీ యొక్క చారిత్రిక నేపథ్యాన్ని విద్యార్థులకు చక్కగా వివరించడం జరిగినది. పాత నాలుగు అంచెల పన్ను విధానం (5%, 12%, 18%, 28%) స్థానంలో, జీఎస్టి 2.0 ప్రధానంగా రెండు ప్రధాన శ్లాబులను (5% మరియు 18%) ప్రవేశపెట్టింది. అత్యవసర వస్తువులకు 0% మరియు విలాసవంతమైన లేదా సిన్ వస్తువులకు 40% ప్రత్యేక పన్ను శ్లాబ్ ఉంటుంది. ఈ సరళీకరణ పన్ను వర్గీకరణలో ఉండే గందరగోళాన్ని తగ్గిస్తుంది అని, వాణిజ్య శాస్త్ర అధ్యాపకులు ఎస్ చంద్రమోహన్ విద్యార్థులకు వివరించారు అంతేకాకుండా ఏ ఏ వస్తువులపై నూతన జీఎస్టీ పన్ను ప్రభావం ఎలా ఉంటుందో విద్యార్థులకు చక్కగా పీపీటీ ప్రదర్శన ద్వారా తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు శ్రీనివాసులు, ప్రతాప్, రామన్న, సంజీవరెడ్డి, కాంతారావు, నగేష్ గౌడ్, ఖాళీదా జియా, మమత, లలిత మరియు అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# మద్యం మత్తులో ఏం మాట్లాడుతున్నావో ఒకసారి సరి చేసుకో ఖబడ్దార్



శ్రీకాంత్ భరత్

బహిరంగ క్షమాపణ చెప్పకపోతే తగిన మూల్యం చెల్లించుకుంటావు

**బుక్కపట్నం మేజర్ న్యూస్ :** జాతిపిత మహాత్మా గాంధీ స్వతంత్రం తెలియదంటూ నటుడు శ్రీకాంత్ భరత్ మహాత్మా గాంధీ పై తీవ్ర వ్యాఖ్యలు చేసిన వీడియో సోషల్ మీడియాలో చక్కెరలు తిరుగుతోంది. ఈ వీడియో పై స్పందించిన ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ కార్యదర్శి పోలేపల్లి ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ మద్యం మత్తులో ఏం మాట్లాడుతున్నామో విచక్షణ కోల్పోయి జాతిపిత మహాత్మా గాంధీని విమర్శించిన నటుడు శ్రీకాంత్ భరత్ ను కఠినంగా శిక్షించాలని శ్రీకాంత్ భరత్ జాతిపితకు బహిరంగ క్షమాపణ చెప్పాలని పిలుపునివ్వడం జరిగింది. నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడితే బాగుంటుందని సోషల్ మీడియాలో నీవేదో ఫేమస్ కావాలనే ఉద్దేశంతో ప్రపంచ దేశాలకే ఆదర్శవంతుడైన జాతిపిత మహాత్మా గాంధీని దూషిస్తూ అసభ్యకరమైనటువంటి వీడియోను రిలీజ్ చేసినా శ్రీకాంత్ భరత్ ను కఠినంగా శిక్షించాలని కోరడం జరిగింది. బహిరంగ క్షమాపణ చెప్పకపోతే ఆర్యవైశ్య సంఘాలు దీనిపై పోరాటానికి సిద్ధంగా ఉన్నాయని దీనిపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి నటుడు శ్రీకాంత్ భరత్ పై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# రామాయణాన్ని లోకానికి పరిచయం చేసిన ఆదికవి శ్రీ వాల్మీకి మహర్షి జయంతి

కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ శ్రీ వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.



మాట్లాడుతున్న కలెక్టర్ శ్యాం ప్రసాద్



వాల్మీకి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యే తదితరులు

**పుట్టపర్తి, మేజర్ న్యూస్ :** రామాయణాన్ని లోకానికి పరిచయం చేసిన వాల్మీకి మహర్షి జీవితం ఆదర్శనీయమని, వారి అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం అబ్దుల్ కలాం షాదీ మహల్ ఫంక్షన్ హాల్లో జిల్లా వెనుక బడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహర్షి వాల్మీకి జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ మాట్లాడుతూ వాల్మీకి జయంతి ఉత్సవాలను మనం రాష్ట్ర పండుగగా జరుపుకుంటున్నామన్నారు. రామాయణాన్ని లోకానికి పరిచయం చేసిన ఆదికవి వాల్మీకి మహర్షి అని, రామాయణ మహాకావ్యాన్ని రచించడం ద్వారా సీతా రాముల సద్గుణాలను, గొప్పదనాన్ని చెప్పడం తో పాటు ఆదర్శవంతమైన జీవితం, కుటుంబ విలువల నుంచి పాలనా సూత్రాల వరకు, సమాజ శ్రేయస్సుకు అవసరమైన ఎన్నో జీవన సూత్రాలను తెలియచేసిన వాల్మీకి మహర్షికి మనమందరం రుణపడి ఉన్నామన్నారు. రామాయణం సామాజిక నీతిని బోధిస్తుందన్నారు. వాల్మీకి మహర్షి 24 వేల శ్లోకాలతో, ఏడు కాండములతో మానవాళికి అద్భుతమైన రామాయణం కావ్యాన్ని అందించారన్నారు. వేల సంవత్సరాల క్రితమే జ్ఞానం సంపాదించారని, జ్ఞానం ఒకరి సొత్తు కాదని, కృషి చేస్తే జ్ఞాన సముపార్జన ఎవరికైనా సాధ్యమే అని, అది బోయ వర్గానికి చెందిన మహర్షి వాల్మీకి విషయంలో నిరూపితమైందన్నారు. వాల్మీకి కుల సంఘాల నాయకులు తెలిపిన సమస్యలను పరిశీలించి పరిష్కార చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర, మాజీ మంత్రి పల్లె రఘునాథ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమానికి ముందు జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్, స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ రెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు వాల్మీకి మహర్షి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో చిన్నారులు చేసిన నృత్యాలు, నాటక ప్రదర్శనలు అందరిని అలరించాయి. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఓబులపతి, వాల్మీకి సంఘ రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మి నారాయణ, వాల్మీకి సంఘ జిల్లా అధ్యక్షులు గంగన్న, టీడీపీ సాధికారత సంఘ అధ్యక్షులు రామాంజనేయులు, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ బేకరీ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉరుసు ను ఐక్యంగా జరుపుకోవడం అభినందనీయం



ఆకట్టుకున్న ఖవ్వాలి కార్యక్రమం



మున్సిపల్ కమిషనర్, డి.ఎస్.పి లు

**లేపాక్షి మేజర్ న్యూస్ :** లేపాక్షి మండలం నాగిపల్లి వద్ద వెలిసిన పీర్ భక్తర్ వలి ఉరుసు మహోత్సవాలను కుల మతాలకు అతీతంగా అందరూ కలిసి జరుపుకోవడం అభినందనీయమని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున, డి.ఎస్.పి కెవి మహేష్ లు పేర్కొన్నారు. గత మూడు రోజులుగా ఉరుసు ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఇందులో భాగంగా సోమవారం రాత్రి ముగింపు కార్యక్రమానికి మున్సిపల్ కమిషనర్, డీఎస్పి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి పీర్ భక్తర్ బలి కమిటీ అధ్యక్షులు ముక్తియర్ ఖాన్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గత 23 సంవత్సరాలుగా కుల మతాలకు అతీతంగా అందరూ కలిసి ఉరుసు ఉత్సవాలను నిర్వహించుకోవడం ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయమైందన్నారు. ముఖ్యంగా కమిటీలో ముస్లిం సోదరుల కన్నా హిందూ సోదరులే ఎక్కువగా ఉన్నప్పటికీ వారు కూడా ఎంతో భక్తి శ్రద్ధలతో కార్యక్రమంలో పాల్గొని విజయవంతం కావడానికి కృషి చేయడం హర్షించదగ్గ విషయమన్నారు. ఇదే సందర్భంగా పోలీసు శాఖ తరపున దర్గా కమిటీ సభ్యులందరినీ డి.ఎస్.పి మహేష్, సిఐలు అబ్దుల్ కరీం, జనార్ధన్ లు ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందించారు. అదేవిధంగా పెనుగొండ బాబాయి స్వామి వంశీకులు అయినా సయ్యద్ అబ్దుల్ రహమాన్ సాబ్ గురువుగారిని అందరూ కలిసి ఘనంగా సన్మానించారు. అనంతరం దర్గా కమిటీ ఆధ్వర్యంలో కార్యక్రమానికి పాల్గొన్న ముఖ్య అతిథులకు, కార్యక్రమం విజయవంతానికి సహాయ సహకారాలు అందించిన వారందరికీ ఘనంగా సన్మానించి జ్ఞాపికలు అందించారు. ఈ సందర్భంగా కర్ణాటక రాష్ట్రం టూంకూరు కు చెందిన అర్షియ నాజ్, బెంగళూరుకు చెందిన షాబాజ్ దరాజ్ వారిచే ఏర్పాటు చేసిన ఖవ్వాలి కార్యక్రమం అందరిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో దర్గా కమిటీ ఉపాధ్యక్షులు వెంకటరమణప్ప, సెక్రటరీ శ్రీనివాసరెడ్డి, మొహమ్మద్ షరీఫ్, సమీవుల్లా, బాబాజాన్, క్రిష్టప్ప, నరసింహప్ప, ఆయిలే సున్నతుల్ జమాత్ అధ్యక్షులు మహబూబ్ దౌలా, డాక్టర్ వారీస్, షబ్బీర్, జబీవుల్లా తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ నుంచి టీడీపీలోకి చేరిక

సాదరంగా ఆహ్వానించిన పరిటాల శ్రీరామ్ సొంత గూటికి చేరడం ఆనందంగా ఉంది, అమర్, కిరణ్ సాయి



**ధర్మవరం మేజర్ న్యూస్ :** ధర్మవరం పట్టణంలోని 37వ వార్డుకు చెందిన తమ్మిశెట్టి అమర్,కిరణ్ సాయి తో పాటు పలువురు వైసీపీకి గుడ్ బై చెప్పి సందా రాఘవ ఆధ్వర్యంలో టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. వీరందరినీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. టీడీపీ ఆవిర్భావం నుంచి ఆ పార్టీలో ఉన్న అమర్, కిరణ్ సాయి లు గత ప్రభుత్వ హయాంలో వైసిపి చేరారు. అక్కడ సముచిత స్థానం లేకపోవడంతో ఆ పార్టీని వదలి సొంత గూడు టిడిపి లోకి చేశారు. అనంతరం పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ.... నందమూరి తారక రామారావు స్థాపించిన నాటి నుంచి నేటి వరకు తెలుగుదేశం పార్టీలో బడుగు, బలహీనవర్గాలకు సముచిత స్థానం కల్పించారని అన్నారు. కుల మత భేదాలకు అతీతంగా పార్టీలో ప్రతీ కార్యకర్తకు సముచిత న్యాయం, సముచిత స్థానం కల్పిస్తామని భరోసా కల్పించారు. అనంతరం తమ్మిశెట్టి అమర్ మాట్లాడుతూ.... తెలుగుదేశం పార్టీ కోసం నా వంతు కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో కొత్తపేట ఆది, జింకాపురుషోత్తం,వారు గుండ్ల ఓం ప్రకాష్, బిల్లే రామకృష్ణ, బిల్లే శివకృష్ణ, లక్ష్మణ స్వామి, తదితరులు పాల్గొన్నారు.

ప్రధాన న్యాయమూర్తి పై దాడి చేయడాన్ని

# తీవ్రంగా ఖండించిన న్యాయవాదులు



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్:** గుంతకల్లు పట్టణంలో బార్ సోసియేషన్ అధ్యక్షుడైన బి జయరాం ఆధ్వర్యంలో న్యాయవాదుల సంఘం సమావేశం జరిగినది. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ భారతదేశ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిపై అక్కడ ఉన్న ఒక న్యాయవాది చెప్పులు విసిరి దాడి చేయడాన్ని న్యాయవాదుల సంఘం తీవ్రంగా ఖండిస్తుందన్నారు. భారతదేశానికి స్వతంత్రం వచ్చినప్పటి నుండి మరియు దాని తర్వాత అప్పటిదాకా భారత ఉపఖండంలోని వివిధ రకాల జాతుల ఆచారాలకు సాంప్రదాయాలకు మొదలైన వాటిని కలిపి ఒక నూతన సమానత్వానికి భావన కలిగిన భిన్నత్వంలో ఏకత్వంగా ఉండే నూతన ప్రజాస్వామ్య దేశాన్ని నిర్మించుకోవాలని రెండు సంవత్సరాలకు పైబడి చర్చించుకుని రాసుకున్నటువంటి రాజ్యాంగంలో స్వతంత్రత కలిగిన న్యాయవ్యవస్థ నిర్మాణం చేసుకున్నాం, ముఖ్యంగా ప్రజలకు రక్షణ కల్పిస్తున్నటువంటి మరియు పేద ప్రజలకు వారి హక్కులకు ఆటంకం కలగకుండా రక్షణగా ఉన్నటువంటి కోర్టుల పట్ల బాధ్యతగా ఉండవలసిన న్యాయవాది అగౌరవంగా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై దాడి చేయడానికి ప్రజాస్వామ్య వాదులందరూ ముక్తకంఠంగా ఖండించాలన్నారు. ఈ సమావేశానికి భారతదేశం వైస్ ప్రెసిడెంట్ వెంకటేశ్వర్లు, భారత అసోసియేషన్ సెక్రెటరీ రమేష్, తిమ్మప్ప, భారసోసియేషన్ సభ్యులు సీనియర్ న్యాయవాదులు రాజావళి, వెంకట్ నాయుడు, నాగ శేషు మొదలగు వారందరూ సమావేశంకు హాజరై ఈ సంఘటనను ఖండిస్తూ అడ్వకేట్ కోర్టు వర్క్ ను అప్స్ చేయడం జరిగినది.

# రామాయణ రచయిత ఆదికవి శ్రీ మహర్షి వాల్మీకి

**గోరంట్లలో ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు**

గోరంట్ల, మేజర్ న్యూస్ : శ్రీ వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా గోరంట్ల పట్టణం లోని బస్టాండ్ కూడలిలో శ్రీ వాల్మీకి మహర్షి విగ్రహం వద్ద శ్రీ వాల్మీకి చిత్రపటానికి కూటమి ప్రభుత్వం ఇచ్చిన పిలుపు మేరకు సీబి బోయ శేఖర్, ఎంపిడిఓ కమలా బాయిలు ముఖ్య అతిథులుగా పాల్గొని పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అలాగే గోరంట్ల మండల వాల్మీకి కులస్తులు, మరియు కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీడీపీ మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరి, తెలుగుదేశం పార్టీ మండల నాయకులు వాల్మీకి విగ్రహ దాత నిమ్మల శ్రీధర్, రాష్ట్ర హస్త కళల అభివృద్ధి సంస్థ డైరెక్టర్ సోమశేఖర్, మాజీ సర్పంచ్ నరేష్, బీజేపీ మండల కన్వీనర్ బోయ లక్ష్మి నారాయణ, జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షులు కురుమాల జయరామ్, సింగిల్ విండో చైర్మన్లు రవి మోహన్, బెల్లాల చెరువు చంద్ర, మాజీ ఎంపీపీ నిమ్మల విద్య ధరణి, వ్యవసాయ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ తిరుపాల్, జిల్లా బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గిరిధర్ గౌడ్, మాజీ కో ఆప్షన్ మెంబెర్ షేక్ అజ్మతుల్లా, చింతా బాస్కర్ రెడ్డి, కసిరెడ్డి పల్లి రాజా రెడ్డి, పట్టణ కన్వీనర్ కక్కల రఘునాథ్ రెడ్డి, మామిడికాయల హరిప్రసాద్, స్టోర్ డీలర్స్ రమేష్, మల్లేష్, కసిరెడ్డిపల్లి సూరి, శంకర, శింగిరెడ్డి పల్లి శ్రీకాంత్, గంగంపల్లి సుబహాన్, వాల్మీకి సోమశేఖర్, లక్ష్మీ నరసు, రంగనాథం, నరసింహులు, వేణు, కోలన్న రవి, జయ, కూటమి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## అంగన్వాడి సెంటర్‌లో పోషకాహార మాసోత్సవాలు



గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్: గుంతకల్లు పట్టణంలోని అంకాలమ్మ గుడి అంగన్వాడి సెంటర్ నందు సూపర్వైజర్ పద్మావతి ఆధ్వర్యంలో తల్లులకు, పిల్లలకు పోషకాహార మాసోత్సవాల కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి నెల పిల్లలకు అంగన్వాడి సెంటర్ నందు లోప పోషణకు గురికాగల పిల్లలకు 15 రోజులకు ఒకసారి ఎత్తులు బరువులు చూసి తగిన పోషకాహారము ఎంత మోతాదులో ఇవ్వాలి అనే విషయము తల్లులకు తెలియజేయాలని, ప్రతిరోజు పిల్లవాడికి ఉడికిన గుడ్డుతో పాటు ఒక గ్లాస్ పాలు మరియు బాలామృతంలో ఉండే పోషకాల రోజుకు ఒక కప్పు పాలలో కలిపి పిల్లవాడికి ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో తల్లులు, పిల్లలు హెల్పర్ ఉష, ఇన్చార్జ్ అంగన్వాడి టీచర్ తెరిసా పాల్గొనడం జరిగింది.

## స్కూల్ ఆయాలకు, వాచ్ మెన్ స్వీపర్లకు పెండింగ్ లో ఉన్న జీతాలు వెంటనే చెల్లించాలి

**ఏఐటీయూసీ డిమాండ్**



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం పట్టణంలోని ఎంజీఎం స్కూల్ వద్ద పట్టణంలోని స్కూల్ ఆయాలు మరియు వాచ్ మెన్ లు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఏఐటియుసి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కనిశెట్టిపల్లి వినోద్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్కూల్ ఆయాలకు మూడు నెలల నుండి పెండింగ్ లో ఉన్న జీతాలు వెంటనే వారి ఖాతాలో వేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి తాలూకా కార్యదర్శి మారుతి రెడ్డి, స్కూల్ ఆయా లు స్విపర్స్ యూనియన్ నాయకులు నజీర్, మునిరత్న, మాబున్ని, అశ్విని, రేష్మ పాల్గొన్నారు.

## జిల్లా మలేరియా అధికారి ఆధ్వర్యంలో ఆశా డే కార్యక్రమం

యాడికి, మేజర్ న్యూస్ : మండల పరిధి రాయలచెరువు యాడికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా మలేరియా అధికారి ఓబులు ఆధ్వర్యంలో ఆశా డే కార్యక్రమం నిర్వహించారు. ఆయన సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ గ్రామాలలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమం నిర్వహించాలని, ఇళ్లలోని ఓవర్ హెడ్ట్యాంకులను, బయట ఉన్న తొట్టి లను పరిశీలించి దోమల లార్వాను అబౌట్ స్ప్రే చేయాలని, ఇంటి ఆవరణంలో గల పాత టైర్లు, తాగి పడేసిన టెంకాయ బోండాల నందు తాగి పడేసిన టీ కప్పులు నందు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని హితవు పలికారు. యాడికి రాయల చెరువు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ల్యాబ్‌ను పరిశీలించి ల్యాబ్ టెక్నీషియన్లకు పలు సూచనలు సలహాలు అందించారు. గ్రామాలను ఆశా కార్యకర్తలు జ్వరం వచ్చిన ప్రతి ఒక్కరిని రక్త పరీక్ష కోసం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు పంపాలన్నారు. ఈ కార్యక్రమంలో తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాసులు, రాయలచెరువు ఎంపీహెచ్వో రామచంద్రనాయక్, యాడికి పి ఎస్ సి సి హెచ్ ఓ జుబేదా, సూపర్వైజర్లు షబ్బీర్ అహ్మద్, రాంప్రసాద్ గౌడ్, సైదా బేగం, శోభకుమారి, ఆరోగ్య సిబ్బంది శరత్, మద్దిలేటి, మైనుద్దీన్ లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడే సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో దివ్యాంగుల పిల్లలకు ఉపకరణాల ఎంపిక క్యాంప్

బెలుగుప్ప, మేజర్ న్యూస్ : బెలుగుప్ప మండలంలోని "0 నుండి 18 సంవత్సరాల వయసు గల దివ్యాంగుల పిల్లలకు ఉపకరణాల ఎంపిక కార్యక్రమం ఎస్ కే ప్రభుత్వ పాఠశాల ఉరవకొండ నందు 8వ తేదీ బుధవారం జరుగుతుందని మండల విద్యాశాఖ అధికారులు మల్లారెడ్డి, హరికృష్ణ తెలిపారు. దివ్యాంగుల పిల్లలకు ఎంపిక చేయదగిన ఉపకరణాలు రో లెటర్, వీల్ చైర్, ట్రై సైకిల్, వినకడి యంత్రం, బుద్ధి మాంద్యత కిట్లు మంజూరు చేయడం జరుగుతుందని, కావున మండలంలోని దివ్యాంగుల పిల్లలు ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమంను సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ క్యాంపుకు హాజరయ్యేటప్పుడు తీసుకోవాల్సిన పత్రాలు పిల్లల ఆధార్ కార్డ్, రేషన్ కార్డ్, సదరం సర్టిఫికెట్, రెండు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు ఒరిజినల్ మరియు ఒక సెట్ జిరాక్స్ తీసుకొని ఈ క్యాంపుకు హాజరు కావాలన్నారు. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు లక్ష్మీనారాయణ 9381095809, అశోక్ కుమార్ రెడ్డి 8919599328.

## శీర్పి గ్రామంలో ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని శీర్పి గ్రామంలో వాల్మీకి జయంతి వేడుకలను వాల్మీకులు పాల్గొని మంగళవారం ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని వీరభద్ర దేవాలయం నుంచివాల్మీకి సోదరమణులు కలశాలను నెత్తిమీద ఉంచుకొని మేళ తాళాలతో ఊరేగింపుగా వాల్మీకి విగ్రహం చేరుకొని – విగ్రహానికి పూలమాలవేసి పూజా కార్యక్రమం నిర్వహించారు. పూజలో అధిక సంఖ్యలో వాల్మీకుల పాల్గొన్నారు. వచ్చిన వారికి తీర్థ ప్రసాదాల అందించారు. సాయంత్రం ట్రాక్టర్ ను పూలతో అలంకరించి వాల్మీకి మహర్షి చిత్రపటాని నుంచి పురవీధుల గుండా వాల్మీకి యువకులు, మహిళలు వాల్మీకి పాటలతో నృత్యాలు చేసుకుంటూ ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిడిగే వెంకటేష్, పశుల నాగేంద్ర, రమేష్, భూషణ, శ్రీకాంత్, కిష్టప్ప, చిన్న వన్నూరు స్వామి, రాంబాబు, మారుతి, లింగమయ్య, రవి, తిమ్మయ్య ఈరన్న, మారుతి, సీనప్ప తాతప్ప, శంకర, రాజశేఖర్, వీరన్న, వాల్మీకి మహిళలు, యువకులు, పాల్గొన్నారు.

## వ్యాపార అభివృద్ధి ప్రణాళిక పై అవగాహన



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండలంలోని స్థానిక రవితేజ మండల సమైక్యాలో వ్యాపార అభివృద్ధి ప్రణాళిక పై మహిళా సంఘ సభ్యులకు అవగాహన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘాల సభ్యులందరూ అభివృద్ధి చెందాలని, తీసుకున్న అప్పులకు జీవనోపాధి చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందుతూ, వ్యాపార పరంగా ప్రతి మహిళ అవగాహన పెంచుకొని, వ్యాపార అభివృద్ధి చేసుకోవాలని, మండలంలో ఉన్న 48 గ్రామ సంఘాల ఆదాయం పెంపొందించుకోవడానికి, సంఘం తరఫున వ్యాపార లక్ష్యాలను ఏర్పాటు చేసుకుని, ఆదాయంలో సంఘాలు నడవాలని వ్యవసాయం, విద్యా, ఆరోగ్యం, సామాజిక సమస్యలు, ఆర్థిక సమస్యలను పరివర్తనలో మార్పు ఇవన్నీ కూడా కుటుంబాలు చాలా మార్పు వచ్చే విధంగా అన్ని గ్రామ సంఘాల్లో, చిన్న సంఘాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించి, మండలంలో ప్రతి గ్రామ సంఘం ఆదర్శవంతంగా ఉండాలని, రుణాలు తీసుకొని జీవనోపాదులు పెంపొందించుకొని, ప్రతి మహిళ కుటుంబానికి సామాజికంగా ఆర్థికంగా ఎదగాలని ఏపిఎం, గ్రామ సమైక్య లీడర్లు, సంఘ సభ్యులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం రామేశ్వ, అధ్యక్షులు భాగ్యమ్మ, ట్రెజరర్ శ్రీవాణి, సెక్రటరీ గీతమ్మ, సీసీలు రాంప్రభూ, శివప్రసాద్, మంజునాథ, నారాయణప్ప, అకౌంటెంట్ నాగమణి, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు

**కుందుర్పి, మేజర్ న్యూస్ :** మండల వ్యాప్తంగా అనేక చోట్ల వాల్మీకి మహర్షి జయంతి వేడుక కార్యక్రమాన్ని మంగళవారం కన్నుల పండుగ నిర్వహించారు. మండల కేంద్రంతో పాటు జంబుగు%శీ%పల, మాయదారులపల్లి గ్రామాలలో వాల్మీకిమహర్షి జయంతి వేడుకలు నిర్వహించారు. మండలకేంద్రంలో స్థానిక గ్రామపంచాయతీ సర్పంచ్ మారుతీశ్వరి రామమూర్తి వాల్మీకి మహర్షి విగ్రహానికి పూలమాలలు వేసి ప్రతేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. జంబ గుంపులలో టిడిపి మండల కన్వీనర్ ధనంజయ ఆధ్వర్యంలో టిడిపి నాయకులు వాల్మీకి విగ్రహానికి పులామాలలు వేసి వేడుక జరుపుకోగా మండల కేంద్రంలోని వాల్మీకి విగ్రహానికి పలువురు టిడిపి నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించి జయంతి వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో వాల్మీకులతో పాటు వివిధ రాజకీయ పార్టీల నాయకులు కూడా పాల్గొన్నారు.



## శోకం నుండి మహర్షి అయిన వ్యక్తి వాల్మీకి



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : పాలపిట్టల ఎడబాటు నుండి పొందిన శోక ముతో జ్ఞానం పొంది, సీతమ్మ శోకముతో రామాయణ మహా కావ్యాన్ని ప్రపంచ మానవాళికి అంద జేసిన ఆది కవి మహర్షి వాల్మీకి అని తెలుగుదేశం పార్టీ మండల క్లస్టర్ ఇంచార్జ్ మనోహర్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక వాల్మీకి బోయల ఆధ్వర్యంలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ అనాగరిక, ఆటవిక సమాజంలో జన్మిం చిన కరుణాకరుడు అనే ఆటవీకుడు, శోకము ద్వారా జ్ఞాని అయి, తపస్సు ద్వారా మహర్షి వాల్మీకి అయ్యారని తెలిపారు. ధర్మాధర్మ విచక్షణ, అన్ని కాలాలలో పాలకులు ఆచరిం చాల్సిన నియమ నిబంధనలు, భార్య భర్తలు, అన్నద మ్ములు, తండ్రి కొడుకులు అనుబం ధం వారి మధ్య ఉండాల్సిన అనుబం ధాల గురించి, ధర్మం తప్పి అధర్మానికి పాల్పడిన ఎంతటి వారైనా శిక్షార్హులే అని తెలియజేసేలా, భావితరాలకు మార్గ నిర్దేశం చేసేలా రామాయణ మహా కావ్యాన్ని మహర్షి వాల్మీకి రచించారు అన్నారు. వాల్మీకి మహర్షి రచించిన రామాయణ మహా కావ్యం నాటికి నేటికి ప్రజలకు మార్గ నిర్దేశం చేస్తోంది అన్నారు. వాల్మీకి బోయల కు తెలుగుదేశం పార్టీ ప్రాధాన్య తను, గుర్తిం పును లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం మహర్షి వాల్మీకి జయంతిని అధికా రకంగా నిర్వహించడం జరుగుతోంది అన్నారు. ఈ కార్యక్రమంలో వినోద్,బాలచంద్ర,నారాయణస్వామి,పలువురు వాల్మీకి సోదరులు పాల్గొన్నారు.

## ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు



సోమందేపల్లి, మేజర్ న్యూస్ : సోమందేపల్లి మండల కేంద్రంలో వెలసిన శ్రీ వాల్మీకి మహర్షి జయంతిని పురస్కరించుకొని సోమందేపల్లి వాల్మీకి సేవా సంఘం నాయకులు వాల్మీకి జయంతిని ఘనంగా నిర్వహించారు. పురో హితుల ద్వారా భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. తీర్థ ప్రసాదాలు భక్తాదు లకు అందించిన వాల్మీకి సేవా సంఘం నాయకులు, ఈ కార్యక్రమంలో వాల్మీకి సోదరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## తుమ్మల మారెమ్మ జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే సురేంద్రబాబు

**ఎమ్మెల్యే సురేంద్ర బాబుకు ఘన స్వాగతం పలికిన వడ్డే కాలనీ ప్రజలు**

**నియోజకవర్గ ప్రజలు సుభిక్షంగా ఉండాలని మారెమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే సురేంద్రబాబు**

కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ : తుమ్మల మారమ్మ జాతరలో ఎమ్మెల్యే సురేంద్రబాబు పాల్గొన్నారు. వడ్డే కాలనీ ప్రజలు ఎమ్మెల్యే సురేంద్రబాబు ఘన స్వాగతం పలికారు. పట్టణ పరిధిలోని వడ్డే కాలనీలో గ్రామదేవత తుమ్మల మారమ్మ పండుగ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే సురేంద్రబాబుముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వడ్డే కాలనీ వాసుల ప్రజలు భక్తిశ్రద్ధలతో దేవి మాత పండుగ నిర్వహించడం గర్వకారణమన్నారు. నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని గ్రామ దేవత తుమ్మల మారెమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశామని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రా వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ వై పి రమేష్, మార్కెట్ యార్డ్ చైర్మన్ లక్ష్మీదేవి, కన్వినర్లు శివన్న, ధనుంజయ, శ్రీరాములు, గోళ్ళ వెంకటేష్, సర్మాస్ వలి, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన



తనకల్లు మేజర్ న్యూస్ : మండల పరిధిలోని సింగిరివాండ్లపల్లిలో మంగళవారం రైతుల కు ప్రకృతి వ్యవసా యంపై రైతులకు అవగాహన కార్యక్ర మం నిర్వహించారు. సిఎన్‌పీ డిపిఎం లక్ష్మీనాయక్ ఆదేశాల మేరకు ఏపీ సీఎన్‌పీ సిబ్బంది రాజు ఆధ్వ ర్యంలోఏర్పాటు చేశారు. ప్రకృతి వ్యవ సాయంపై రైతులకు పలు సూచనలు, సలహాలు అందజే శారు. అనంతరం రైతు రవీంద్ర పొలంలో మోడల్ ప్రదర్శనగా అర్ధ చంద్రాకారంలో వాలుకు అడ్డంగా గుంతలు తీసి మోడల్ వేయించారు. వాలుకు అడ్డంగా మోడల్ వేయడం వలన వర్షపు నీరు వృథా కాకుండా భూమిలో ఇంకిపోవ డం ద్వారా మొక్కలకు తేమ లభిస్తుందని వివరించారు. ఈ విధానంలో ఘన జీవామృతంతో పాటు పత్తి, కంది, గోరు చిక్కుడు, ఆముదం, అనుములు, పెసర, గడ్డజాతి, ఆకుకూరలు వంటి బహు పంటల విత్తనాలు వేసుకోవ డం వల్ల భూమి తాపాన్ని తట్టుకొని పంటలకు అవసర మైన పోషకాలు లభిస్తాయని చెప్పారు. బహు పంటల పెంపకంతో కలుపు తగ్గడం, నేల గుల్ల బారకుండా వానపా ముల వృద్ధి చెందడం, వర్షపు నీరు నిల్వ ఉండడం వంటి లాభాలు చేకూరుతా యని వివరించారు. తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి సాధించగల ప్రకృతి వ్యవసాయం పద్ధతు లు రైతులకు ఎంతగానో ఉప యోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ సీఎన్‌పీ సిబ్బంది కుమారప్పతో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

## తహసిల్దార్ కు యాదవ సంఘం నాయకులు వినతి



సోమందేపల్లి, మేజర్ న్యూస్: మండలంలోని గొల్ల, యాదవ కులస్తులు అత్యధిక శాతం ఉన్నారని, అయితే గతంలో శ్రీ వేణు మాధవ యాదవ వెల్ఫేర్ సంఘం కు 2008 సంవత్సరం నుండి అనేకమార్లు మండలంలోని యాదవ సంఘానికి శ్రీకృష్ణుడు గుడి కమ్యూనిటీ భవనం కళ్యాణ మండపం భజన మందిరం తది తర వాటికోసం ఆర్డిఓ, తాసిల్దార్, కార్యా లయాలకు ప్రభుత్వ స్థలాన్ని కేటాయిం చాలని పలుమార్లు అర్జీలను సమర్పించు కోవడం జరిగింద న్నారు. అయితే 2017 సంవత్సరంలో అప్పటి శాసన సభ్యు లు స్థానిక తాసిల్దార్ , 59 సెంట్లు స్థలాన్నిశ్రీ వేణు మాధవ యాదవ వేల్ఫార్ సొసైటీ సంఘంకు సోమందేపల్లి మండల తాసిల్దార్ 2017 తేదిన గ్రామస్తుల నుండి ఎలాంటి ఇబ్బంది లేదని తెలుపుతూ మాకు శ్రీ కృష్ణ దేవాలయం నిర్మాణం కొరకు సర్వే నెంబర్ 145-1%ా% నందు 14 సెంట్లు , 145-2సి నందు 26 సెంట్ల , 144-1ఎ నందు 19 సెంట్ల స్థలం మొత్తం కలిపి 59 సెంట్లు స్థలం ను దేవాలయం నిర్మాణం కొరకు స్థలం కేటా యిస్తూ .. శ్రీ కృష్ణ దేవాలయం, కమ్యూ నిటీ భవనం నిర్మాణం చేసుకోవడానికి ఎలాం టి ఇబ్బంది లేదు అని తెలుపుతూ పోజిసన్ సర్టిఫికేట్ ను మంజూ రు చేయడం జరిగిం దని తెలిపారు. అప్పటినుండి ఇప్పటి దాకా శ్రీ వేణు మాధవ యాదవ వెల్ఫేర్ సంఘం వారు అనుభ వంలో, పొజిషన్లో ఉన్నామని, తాసిల్దార్ కీ విన్నవిస్తూ మాకు గతంలో ఇచ్చిన పోజిసన్ సర్టిఫికేట్ నందు కనబరిచిన చెక్ బందుల ప్రకారం సర్వే చేసి హద్దులు కనబ రస్తూ మేము శ్రీ కృష్ణ దేవాలయం నిర్మాణం, భజన మందిరం, కమ్యూనిటీ భవనం తదితర నిర్మాణల కోసం నూతన పోజిసన్ సర్టిఫికేట్ మంజూరు చేయాలని కోరారు. శ్రీ వేణు మాధవ యాదవ వేల్ఫార్ సంఘం మండల అధ్యక్షులు జి మహేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శి గోపాల్ యాదవ్, కోశాధికారి ఏజీ నర్సిం హమూర్తి యాదవ్ , గౌరవ సలహాదారులు జి పి నరసింహులు యాదవ్ , మాజీ ఉపాధ్యక్షులు ముత్యా ల యాదవ్ , కార్య వర్గ సభ్యులు హరి యాదవ్ , రాజగోపాల్ యాదవ్, అనిల్ యాదవ్, ఓబులేష్ యాదవ్, ఉపేంద్ర యాదవ్, యూత్ సంఘం అధ్యక్షులు మైలారి యాదవ్ తదితరులు ఉన్నారు.



## సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిపై దాడికి ప్రయత్నించడం హేయమైనది

**రాజేష్ కిషోర్ పై రాజా ద్రోహం కేసు నమోదు చేయాలి**

సోమందేపల్లి, మేజర్ న్యూస్ : దేశ ప్రధాన న్యాయ మూర్తి గవాయ్ పై సోమవారం రాజేష్ కిషోర్ అనే న్యాయ వాది దాడికి ప్రయ త్నించడం హేయమైన చర్య అని బహుజన చైతన్య వేదిక వ్యవ స్థాపక అధ్యక్షుడు శివరామకృష్ణ అన్నారు. మంగళవారం పెను కొండలోని అంబేద్కర్ సర్కిల్లో బైఠాయించి నిరసన తెలియజే శారు. బహుజన చైతన్య వేదిక సభ్యులు, ప్లకార్డులు చేత పట్టుకొని, రోడ్డుపై బైఠాయించి రాజేష్ కిషోర్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. సనాతన ధర్మం చెప్పిన సూక్తు లు ఇవేనా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. శివరామ కృష్ణ మాట్లాడుతూ దేశ సర్వోన్నత న్యాయ స్థానంలో ప్రధాన న్యాయమూర్తి అయిన గవాయి కేసు విషయంలో తీర్పిస్తుం డగా న్యాయవాది అయిన రాజేష్ కిషోర్ ప్రధాన న్యాయమూర్తి పై షూ విసరడం హేయమైన చర్య అన్నారు. ప్రధాన న్యాయమూర్తి గవాయ్ తన తీర్పును ప్రకటిస్తున్నప్పుడు దాన్ని జీర్ణించుకోలేక ఆయనపై రాజేష్ కిషోర్ దాడి చేయడం ఎంతవరకు న్యాయమన్నారు. సనాతన ధర్మాన్ని పాటించే రాజేష్ కిషోర్ పై చర్యలు తీసుకో వాలని, అతని లా సర్టిఫికెట్ క్యాన్సిల్ చేయాలని, అతనిపై కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. దేశ సర్వోన్నత ప్రధాన న్యాయమూర్తి పై దాడి చేసిన రాజ్య కిషోర్ పై రాజా ద్రోహం కేసు నమోదు చేయాల న్నారు.న్యాయమూర్తుల పైన, అధికారుల పైన, పోలీసుల పైన ఎవరైనా ఇలాంటి దాడులు చేస్తే బహు జన చైతన్య వేదిక వదిలిపెట్టే సమస్య లేదని, వారికి న్యాయం జరిగేంత వరకు మేము పోరాడుతామని, భవిష్యత్తులో ఎవరు ఇలాంటి దాడులు చేయకుండా గట్టి చర్యలు తీసుకోవాలని శివరామకృష్ణ డిమాండ్ చేశారు. సనాతన ధర్మం గురించి మాట్లాడే ప్రతి ఒక్కరూ దీనిని గమ నించాలని, సమాజం లో ప్రతి ఒక్కరిని గౌరవించాలని ఆయన తెలిపారు.భవిష్యత్తులో ఎవరైనా ఇలాంటి పనులకు పాల్పడితే వారికి భవిష్యత్తు లేకుండా చేస్తాం ఖబర్దార్ అంటూ శివరామకృష్ణ హెచ్చరించారు.

## దివ్యాంగ విద్యార్థులకు ఉచిత ఉపకారణములు పంపిణీ చేసిన ఎమ్మెల్యే




కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ : పట్టణం నందు కరణం చిక్కప్ప ఉన్నత పాఠశాల నందు మంగళవారం దివ్యాంగ విద్యార్థులకు ఉచిత ఉపకరణముల ఎంపిక శిబిర కార్యక్రమం డిఆర్డిఏ ఎమ్మెల్యే పీడీ శైలజ ఆద్వర్యంలో నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, టీడీపీ కార్య నిర్వాహక కార్యదర్శి కరణం రామమోహన్ చౌదరి లు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు మాట్లాడుతూ దివ్యాంగులు దేవతలతో సమానమని అన్నారు. వివిధ రూపాలలో ఉన్న దివ్యాంగులను చులకన, హేళన చేయకుండా అన్ని విధాలుగా సమానంగా, సోదర భావంతో చూడటం మనందరి బాధ్యత అని అన్నారు. వయస్సు నిమిత్తం లేకుండా అంగవైకల్యం కల్గిన వారందరికీ, వారి, వారి అవసరాల దృష్ట్యా ఉపకరణాలు ఇచ్చేవిధంగా అధికారులు కృషి చేయాలని, అందుకు ప్రభుత్వం సహకరించడానికి సిద్ధంగా ఉందని అన్నారు. నియోజక వర్గంలోని ప్రతి మండలంలో దివ్యాంగుల కోసం ఇలాంటి శిబిరాలను ఏర్పాటు చేయాలని అన్నారు. నియోజక వర్గానికి దివ్యాంగులు రావడానికి కష్టంగా ఉంటుంది కనుక మండల కేంద్రాలలో ఎలాంటి శిబిరాలను ఏర్పాటు చేస్తే, శిబిరాలకు ఆదరణ పెరగడమే కాకుండా ఎంతో మేలు చేసినవారమవుతామని డిఆర్డిఏ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఐఈఆర్ టిఆర్ టి సిబ్బంది పాల్గొన్నారు.



## ఆటో డ్రైవర్ల కుటుంబ సంక్షేమానికి ప్రభుత్వం కట్టబడి ఉంది

### అర్హులైన ప్రతి ఒక్కరికి ఆటో డ్రైవర్ల సేవా పథకం అందించాం - టిడిపి నాయకులు

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ఆటో డ్రైవర్ సంక్షేమానికి కట్టుబడి ఉందని, అర్హులైన ప్రతి ఒక్కరికి ఆటో డ్రైవర్ల సేవ పథకం ఇవ్వడం జరిగిందని, అలాగే చెప్పిన విధంగా ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్నామని టిడిపి నేతలు పేర్కొన్నారు. మండలంలోని ఎన్టీఆర్ సర్కిల్ వద్ద ఆటో డ్రైవర్ల సేవ పథకం కింద లబ్ధి పొందిన ఆటో డ్రైవర్లు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి అనంతరం ఎన్టీఆర్ సర్కిల్లో ఆటోలు నిలబెట్టి టిడిపి నాయకులు, ఆటో లబ్ధిదారులు కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ ఎన్నిక సమయంలో ప్రజలు ఇచ్చిన నా ప్రతి హామీని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం నెరవేస్తుందని, రాష్ట్రంలో ఆటో, మ్యాక్సీ కాబ్ మోటర్ క్యాబ్ డ్రైవర్లకు ఏడాది 15000 రూపాయలు ఆర్థిక సాయం అందించడం జరిగిందని, సూపర్ సిక్స్ హామీలను ఇప్పటికే ప్రభుత్వం అమలు చేయడం జరిగిందని, ఒకవైపు సంక్షేమము మరోవైపు అభివృద్ధి కార్యక్రమం చేపడుతూ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ కు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామన్నారు. మండల వ్యాప్తంగా 96 మంది ఆటో డ్రైవర్ల ఈ కార్యక్రమం ద్వారా లబ్ధి పొందారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తగ్గుపర్తి రాధాకృష్ణ, మాజీ ఎంపీటీసీ కేంచరాముడు, ధనుంజయ రెడ్డి, ఎం, ధనుంజయ, ఈశ్వర్, శివ, ఎర్రి స్వామి, బిజెపి నాయకులు మనోహర, ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు



**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** హిందూపురం పట్టణంలో స్థానిక తహశిల్దార్ కార్యాలయంలో ఘనంగా ఆదికవి శ్రీ వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ వెంకటేష్ మాట్లాడుతూ రామాయణ మహా కావ్యాన్ని రచించి ఉత్తమోత్తమ పురుషుడు శ్రీరాముడి కథామృతాన్ని ప్రపంచానికి అందించిన ఆదికవి శ్రీ వాల్మీకి మహర్షి అని మహనీయుడని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ మైనుద్దీన్, ఎంఈఓ గంగప్ప, రెవిన్యూ ఇన్స్పెక్టర్ అమర్, తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా నివాళులర్పించిన జడ్పిటిసి నాగరాజు



**కంబదూరు, మేజర్ న్యూస్ :** వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా ఉమ్మడి అనంతపురం జిల్లా పరిషత్ జడ్పీచైర్మన్ గిరిజమ్మ మరియు ఎమ్మెల్సీ మంగమ్మతో కంబదూరు మండల జడ్పీటీసీ గుద్దేళ్ల నాగరాజు కలిసి వాల్మీకి మహర్షికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అలాగే వాల్మీకి సోదరీ సోదరీమణులకు వాల్మీకి జయంతి శు భాకాంక్షలు తెలియజేశారు.

## వన్యప్రాణులను కాపాడే బాధ్యత మనందరి పైన ఉంది

### డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ దామోదర్ రెడ్డి

**కనేకల్లు, మేజర్ న్యూస్ :** ఈ భూమి మీద జీవించడానికి మనుషులకు ఎలా అయితే హక్కు ఉందో అలాగే వన్యప్రాణాలకు కూడా జీవించే హక్కు ఉంది. వన్యప్రాణులను కాపాడే బాధ్యత మనందరి పైన ఉందని ఫారెస్ట్ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ దామోదర్ రెడ్డి అన్నారు. కనేకల్ మండలం కనేకల్ క్రాస్ నందు గల డాక్టర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల నందు వన్యప్రాణి వారోత్సవాల్లో భాగంగా ఫారెస్ట్ అధికారులు విద్యార్థులకు వన్యప్రాణుల సంరక్షణ వృక్ష సంరక్షణ పై మంగళవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఫారెస్ట్ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ దామోదర్ రెడ్డి మాట్లాడుతూ 1972 యాక్ట్ ప్రకారం ఎవరైనా అడవుల్లోని జంతువులను సంహరించిన వారిపై కఠిన చర్యలు ఉంటాయి అన్నారు. ఈ భూమి మీద మనుషులకు ఎలా అయితే జీవించే హక్కు ఉందో జంతువులకు కూడా అలాగే జీవించే హక్కు ఉంది. ఈనాడు అడవులను చెట్లను న్యాసనం చేస్తూ వన్యప్రాణులు అంతరించిపోతున్నాయి అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ జాతులు సంరక్షణ కోసం సీత అనే వన్యపురాని సంతతి అభివృద్ధి కోసం విదేశాల నుండి తెచ్చి సంతతి అభివృద్ధి పరుస్తున్నారు అన్నారు. నేటి పిల్లలు రేపటి బావి పౌరులు




కాబట్టి వృక్ష సంపదని ఎలా కాపాడుకోవాలి దీనివలన ఉపయోగాలు అనార్థాలు వన్యప్రాణులను ఎలా కాపాడుకోవాలి అనే వాటిపై పూర్తిగా అవగాహన కలిగినప్పుడే రాబోయే భవిష్యత్తులో అడవులు వన్యప్రాణులు అంతరించి పోకుండా ఉంటాయన్నారు. అడవుల్లో ఉన్న ఏ ప్రాణికైనా హాని కలిగించిన చంపిన చట్టపరంగా శిక్ష అమలు అవుతుంది అన్నారు. వన్యప్రాణులను కాపాడుకోవాలి వృక్ష సంపదను కాపాడుకోవాలని అన్నా నినాదంతో నేటి యువత ముందుకు పోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ వెంకట నాయుడు, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ మహబూబ్ బాషా, వైస్ ప్రిన్సిపాల్ రాజేష్, రామకృష్ణ నాయక్, డిడి తిరుపతయ్య, ఫారెస్ట్ సిబ్బంది, గురుకుల పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మండల వ్యాప్తంగా ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు

**యాడికి, మేజర్ న్యూస్ :** మండలంలోని యాడికి రాయలచెరువు చందన తదితర గ్రామాలలో మంగళవారం వాల్మీకి జయంతి వేడుకలను వాల్మీకి సంఘం సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అన్నదమ్ముల అనుబంధం గురించి, ఒకే మాట ఒకే బాణం ఒకే సీత అనే తత్వమును ప్రపంచానికి చాటిన మహనీయుడు, అయోధ్య నగరానికి రాజైన దశరథ మహారాజు కుమారుడిగా శ్రీరాముడి గాథను రచించి, ఆయన అడుగుజాడలలో నడిచేలా తీర్చిదిద్దిన మహనీయుడు వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా ఆయా గ్రామాలలో వాల్మీకి సంఘం సభ్యులు వాల్మీకి విగ్రహానికి పూలమాలలు సమర్పించి అనంతరం పెద్ద ఎత్తున అన్నదానం నిర్వహించారు. సాయంత్రం ఆయన విగ్రహాన్ని ప్రత్యేక వాహనంలో ఉంచి డప్పు వాయిద్యాలతో మేళతాళాలతో బాణసంచా కాలుస్తూ రామాయణాన్ని రచించిన వాల్మీకి మహర్షినీ స్తుతిస్తూ ఆయన జయంతి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. రాయల చెరువులో ప్రత్యేకంగా వాల్మీకి సంఘం సభ్యులు తలారి శివయ్య, సుధాకర్, బాలరాజు, మెకానిక్ బాబు, చలమయ్య, మెకానిక్ రామయ్య, విశ్వనాథ్, రామాంజి, నాగేష్, ఆదినారాయణ, కృష్ణయ్య ల ఆధ్వర్యంలో వాల్మీకి జయంతి వేడుకలు అట్టహాసంగా జరిగాయి.

## ఆర్థిక మంత్రి కేశవ్‌ను కలిసిన ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల తాలూకా సంఘం



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ను ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల తాలూకా సంఘం అధ్యక్షులు చాపిరి ఎర్రి స్వామి, కార్యదర్శి వసికేరి మహేష్ సంఘం ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు. మంగళవారం స్థానిక తెదేపా కార్యాలయంలో ఆర్థిక మంత్రి పయ్యావులను కలిసిన ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల తాలూకా సంఘం ఆయనను పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఉద్యోగుల తాలూకా సంఘం అధ్యక్షులు ఎంఈఓ చాపిరి ఎర్రి స్వామి, పంచాయతీ కార్యదర్శి వశికేరి మహేష్ ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఆర్థిక మంత్రి కేశవ్ ప్రభుత్వంతో మాట్లాడి తమ సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉద్యోగుల సంఘం కోశాధికారి భరత్, ఉపాధ్యక్షులు నాగేంద్ర, బాల వెంకటేష్, జాయింట్ సెక్రెటరీ గోపాల్, అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు సూపర్ జీఎస్టీ అందించిన ఎన్డీఏ ప్రభుత్వం



**కంబదూరు, మేజర్ న్యూస్ :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు సూపర్ జీఎస్టీ అందించి చేయూతనిచ్చిందని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని ఎమ్మార్వో కార్యాలయం నుండి ర్యాలీతో మండల స్థాయి అధికారులు సూపర్ గిఫ్ట్ ఇచ్చిన ఎన్డీఏ ప్రభుత్వం గురించి అలాగే జిఎస్టి తగ్గించారని అనే నినాదంతో ర్యాలీగా వెళ్లి కిరాణా షాపులను సందర్శించి జిఎస్టి బిల్లు తగ్గించారని తెలియజేస్తూ, తగ్గించిన జిఎస్టి ధరలకే వస్తువులు విక్రయించాలని, మండల స్థాయి అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లీలావతి బాయ్, అగ్రికల్చరల్ ఏవో మహేష్, వెలుగు ఏపిఎం రాజశేఖర్, వెలుగు సీసీలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఆధునిక పద్ధతులు పాటిస్తే... అధిక దిగుబడి సాధ్యం



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ప్రస్తుతం రైతులు రబీ పంటల సాగుకు సమాయత్తం కావాలని, ఆధునిక పద్ధతులు పాటిస్తే రైతులు అధిక దిగుబడి సాధించేందుకు అవకాశం ఉంటుందని కె వి కె ( కృషి విజ్ఞాన కేంద్రము కళ్యాణదుర్గం) శాస్త్రవేత్తలు చన్నరాయుడు, మల్లికార్జున, యుగంధర్, బాలాజీ నాయక్, రైతు శిక్షణ కేంద్రం ఏడీఏ పద్మలత, ఉరవకొండ ఏ డి ఏ ఎస్ సత్యనారాయణ తెలిపారు. మంగళవారం రాకెట్ల రైతు సేవా కేంద్రంలో ఏ డి ఏ ఎస్ సత్యనారాయణ అధ్యక్షతన పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రబీ పంటల అధిక దిగుబడికి అనుసరించాల్సిన ఆధునిక పద్ధతులపై శాస్త్రవేత్తలు రైతులకు అవగాహన కల్పించారు. శాస్త్రవేత్త చెనరాయుడు మాట్లాడుతూ ఎన్ బి ఈ జి - 875 అనే పప్పు శనగరకం ఎండు తెగులును తట్టుకుంటుందని, జె జి 11 కంటే అత్యధిక దిగుబడి ఇచ్చే రకమని తెలిపారు. చెట్టు పెరుగుదల ఎక్కువగా ఉంటుందని, దీంతో మిషన్ కోతకు అనుకూలంగా ఉంటుందని గుర్తు చేశారు. ఏ డి ఏ పద్మలత మాట్లాడుతూ పచ్చిరొట్ట ఎరువుల యొక్క ప్రాముఖ్యత, వాటి వలన కలిగే ప్రయోజనాలను రైతులకు వివరించారు. వానపాముల ప్రాముఖ్యతను తెలియజేసి, ట్రైకోడెర్మాతో విత్తన శుద్ధి చేసుకోవాలని అవగాహన కల్పించారు. కేజీ విత్తనానికి 10 గ్రాముల ట్రైకోడెర్మా ఉపయుక్తంగా ఉంటుందన్నారు. ఈ పంట నమోదు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఏ డి ఏ ఎస్. సత్యనారాయణ తెలిపారు. అక్టోబర్ 25వ తేదీ వరకు ఈ పంట నమోదుకు అవకాశం ఉన్నట్లు గుర్తు చేశారు. ఈ పంట నమోదు తో పాటు ఈ కేవైసీ పూర్తి చేసుకున్న రైతులు మాత్రమే ప్రభుత్వం అందించే అన్ని రకాల వ్యవసాయ పథకాలకు అర్హత కలిగి ఉంటారని చెప్పారు. పంటల సాగులో రైతులు మెళు కువలు పాటించాలని, వ్యవసాయ అధికారుల సూచన మేరకు పంటల సాగు, రసాయన ఎరువుల వినియోగం ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రామకృష్ణుడు, ఏ ఈ ఓ వెంకట నారాయణ, ఎంపీఈవో రామ్మూర్తి గ్రామ రైతులు పాల్గొన్నారు.

## మహర్షి వాల్మీకి జీవితం ఆదర్శనీయం

### ప్రజా రవాణా సంస్థ వాల్మీకి ఉద్యోగులు



ఉరవకొండ, మేజర్ న్యూస్ : మహర్షి వాల్మీకి జీవితం మనందరికీ ఆదర్శనీయమని, పామరుడుగా ఉన్నటువంటి ఒక వ్యక్తి సన్మార్గంలో నడిచి ఆ భగవంతుని కృప పొంది సాక్షాత్తు రామాయణాన్నే రచించగలిగేంత స్థితికి ఎదగడం గొప్ప విషయమని ప్రజా రవాణా సంస్థ వాల్మీకి ఉద్యోగులు బండారు రాజేష్, లక్ష్మీనారాయణ అన్నారు. మంగళవారం స్థానిక ప్రజా రవాణా సంస్థ డిపోలో మహర్షి వాల్మీకి జయంతి వేడుకలను వారు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు జరిపారు. వాల్మీకి జయంతి వేడుకలను ఘనంగా జరుపుకోవడం చాలా సంతోషకరమని వాల్మీకి ఉద్యోగులు వ్యాఖ్యానించారు. ప్రతి ఒక్కరూ మహర్షి వాల్మీకి అడుగుజాడల్లో నడిచి సన్మార్గాన ఉన్నత స్థితికి ఎదగడానికి ప్రయత్నించాలని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి ఉద్యోగులు జయరాం, సుమంగళమ్మ, వెంకటేశులు, ఆంజనేయులు, చంద్రశేఖర్, కుళ్లాయప్ప, సుంకన్న, బస్టాండ్ దుకాణ సముదాయాల యజమాని పందికుంట శ్రీకాంత్ వర్మ, ఇతర సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఆసుపత్రిలో కర్ర పెత్తనం

**అనధికారికి అధికారం కట్టబెట్టిన అధికార యంత్రాంగం**

**ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్న కింది స్థాయి ఉద్యోగులు**

**తమపై పెత్తనాన్ని సహించమని హెచ్చరిక**



అనంతపురం, మేజర్ న్యూస్ : నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో సానిటరీ ఇన్స్పెక్టర్కు బదులుగా ఆయన సతీమణి ఇక్కడ అనధికారిక అధికారిగా వ్యవహరిస్తోంది. దీనిపై నేటి దినపత్రిక సూర్య వరుస కథనాలను ప్రచురిస్తున్న అధికార యంత్రాంగంలో ఎలాంటి చలనం రావడం లేదు. దీనికి తోడు ఆమెను అనధికారిక అధికారిక ప్రకటించి ఆమె నుంచి పెద్ద మొత్తంలో లావాదేవీలను కొనసాగించినట్లుగా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దీనికి తోడు ప్రధాన విభాగాలలో ఆయా కింది స్థి ఉద్యోగులను నియమించేందుకు సదరు అనధికారి వారి నుంచి పెద్ద మొత్తంలో లావాదేవీలను కొనసాగించినట్లుగా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దీంతో గతంలో ఆమెను ఇక్కడి నుంచి బదిలీ చేయాలని నివేదికను పంపించిన సదరు ఉన్నతాధికారి ఆమెకే సర్వ అధికారాలను కట్టబెట్టడంతో ఈ వ్యవహారం పై మరింత బలం చేకూరే విధంగా ఆసుపత్రి వ్యవహారం కొనసాగుతోందని విమర్శిస్తున్నారు. వరుస కథనాలు ప్రచురిస్తున్న ఈ వ్యవహారం పై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్న అధికారులలో మాత్రం ఎలాంటి చలనం కనిపించడం లేదు. దీనికి ఆర్థిక లావాదేవీలే ప్రధాన కారణమని దీంతో ఆమె కింది స్థాయి ఉద్యోగులను బెదిరింపులకు గురి చేయడం వారిని ఇష్టానుసారంగా మాట్లాడటం వంటి చర్యలు రోజు రోజుకు మితిమీరి పోతున్నాయని విమర్శిస్తున్నారు. ఈ వ్యవహారంపై ఇప్పటికే కిందిస్థాయి ఉద్యోగులు తమ ఐక్యతను చాటుకుని ఉన్నతాధికారుల దృష్టికి తమ సమస్యలను తీసుకువెళ్లి ఆమెపై ఫిర్యాదు చేయనున్నట్లుగా పెద్ద ఎత్తున సమాచారం వినిపిస్తోంది. అయితే ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని ఉన్నతాధికారిని భయంతో వారు ముందుకు అడుగు వేయడం లేదంటూ పెద్ద ఎత్తున విమర్శలు వెలువెత్తుతున్నాయి.

ఈ వ్యవహారంపై ఇప్పటికే ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని ఆయా విభాగాలలో పెద్ద ఎత్తున చర్చ కొనసాగుతోంది. కిందిస్థాయి ఉద్యోగులను అదేవిధంగా రెగ్యులర్ కాంట్రాక్ట్ మరియు అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల వ్యవహారంలో ఆమె జోక్యం అధికమైందని. ఉద్యోగులను ఆయా విభాగాల వారీగా విభజించి వారిని వేధింపులకు గురి చేస్తున్నారని విమర్శిస్తున్నారు. అసలు తమపై పెత్తనం చెలాయించేందుకు ఆమెకు అధికారం ఎవరిచ్చారు అని వారు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని సూపరింటెండెంట్ నోరు మెదపకపోవడంతో ఈ వ్యవహారం మరింత దిగజారి పోయిందంటూ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా సదరు సూపరింటెండెంట్ దీనిపై ఘటిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## తుమ్మల మారెమ్మ జాతరలో పాల్గొన్న తలారి రంగయ్య, బోయ తిప్పేస్వామి

**ఘన స్వాగతం పలికిన వడ్డే కాలనీ వాసులు, వైఎస్ఆర్సిపి నాయకులు**



కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ : మున్సిపాలిటీ వడ్డే కాలనీలో జరుగుతున్న గ్రామ దేవత తుమ్మల వైయస్సార్సీపి మారెమ్మ జాతరకు స్థానిక వైయస్సార్సీపి నాయకులు ఆహ్వానం మేరకు పార్టీ నాయకులతో కలిసి జాతరకు వైయస్సార్సీపి విచ్చేసిన కళ్యాణదుర్గం వైయస్సార్సీపి సమన్వయకర్త తలారి రంగయ్య, రాష్ట్ర కార్యదర్శి బోయ తిప్పేస్వామి లకు ఘన స్వాగతం పలికారు. గ్రామదేవత తుమ్మల మారెమ్మ అమ్మవారి ఆలయానికి వెళ్లి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. వడ్డే కాలనీ 13వ వార్డ్ అధ్యక్షుడు సల్లా రమేష్ తమ్ముడు తేజ ఇళ్లకు వెళ్లి వారి కుటుంబ సభ్యులను ఆప్యాయంగా పలకరించి వారి ఆతిథ్యాన్ని స్వీకరించారు.



## క్రీడల్లో మరింత రాణించి దేశానికి పేరు ప్రతిష్టలు తీసుకురావాలి

### ఎమ్మెల్యే అమిలినేని

కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ : జిల్లా కేంద్రంలో యునెక్స్ సన్ రైస్ ఆంధ్రప్రదేశ్ పేరిట నిర్వహిస్తున్న అండర్ 17 బాల, బాలికల బాడ్మింటన్ ఛాంపియన్ షిప్ పోటీల్లో మంగళవారం తుది పోటీల్లో విజేతలుగా నిలిచిన బాల, బాలికలకు కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ముఖ్యఅతిథిగా హాజరై బహుమతులు అందజేశారు. ట్రోఫీతో పాటు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు స్వంతంగా విజేతలు ఒక్కొక్కరికి 10వేల రూపాయలు అందజేశారు. బాలర విభాగం విన్నర్ ఈస్ట్ గోదావరి జిల్లాకు చెందిన శ్రీకర్ వెంకట ప్రణీత్, బాలికల విభాగంలో కృష్ణా జిల్లాకు చెందిన గగనశ్రీ చౌదరి నిలిచారు వీరికి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు యోనెక్స్, సన్ రైస్ ఆంధ్రప్రదేశ్ వారు బహుమతులను అందజేశారు.

## ప్రతి ఒక్కరు పోలీస్ సూచనలు పాటించాలి



చిలమత్తూరు, మేజర్ న్యూస్: హిందూపురం డి.ఎస్.పి ఆదేశాల మేరకు మంగళవారం రాత్రి హిందూపురం రూరల్ సీఐ ఆధ్వర్యంలో ఎస్సై మునీర్ అహ్మద్ చిలమత్తూరు మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో ప్రజలతో సమావేశం ఏర్పాటు చేశారు. సందర్భంగా సిఐ, ఎస్ఐలు మాట్లాడుతూ రాత్రి పది గంటల తర్వాత రోడ్లపై ఎవరు తిరగకూడదు పేర్కొన్నారు. అలాగే రాత్రి సమయాల్లో చిన్నపిల్లలు ఇండ్ల నుండి బయటకు రాకుండా తల్లిదండ్రులు తీసుకోవాల్సిన బాధ్యత వారిపై ఉందన్నారు. మద్యానికి బానిసై చిన్న పిల్లలు చెడు అలవాట్లకు దగ్గర ఈ అస్కారం ఉందని హెచ్చరించారు. సమాజ భద్రత కోసం ప్రతి ఒక్కరు పోలీస్ సూచనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. మీకేమైనా సమస్య వస్తే తమ దృష్టికి తీసుకురావాలని ఎస్సై పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అంగన్‌వాడి కేంద్రంలో పౌష్టికాహార మాసోత్సవాలు



కంబదూరు, మేజర్ న్యూస్ : మండలంలోని ములకనూర్ సెక్టర్ కదిరిదేవరపల్లి అంగన్వాడి కేంద్రం నందు పౌష్టికాహార మసోత్సవాలు ప్రోగ్రాం నిర్వహించి సిడిపిఓ పద్మావతి అధ్యక్షత వహించి పౌష్టిక ఆహార మహోత్సవాలు గురించి సిడిపిఓ పద్మావతి మాట్లాడుతూ మనకు లోకల్ గా దొరికే రాగులు, సజ్జలు, జొన్నలతో రొట్టెలు, దోశ లు చేసుకోవాలని, ఆకుకూరలు మునగాకు, తోటకూర, గోంగూర, బచ్చల కూర తీసుకోవాలని, పండ్లు లోకల్ గా దొరికేవి బొప్పాయి, జామ, సపోటా, ఉసిరి ,నిమ్మ మొదలైనవి మనకు చవకగా దొరికేవి తినాలని, బీపీ షుగర్, కిడ్నీ వ్యాధులు రాకుండా ఉండాలని, మనిషి మంచి ఆరోగ్యంగా ఉండాలని తెలియజేశారు. అదేవిధంగా పెరటి తోటలు పెంచుకోవాలని, ఇంటిదగ్గర ఉన్న స్థలంలోనే వేస్ట్ మెటీరియల్ బకెట్, టబు, ప్లాస్టిక్ బిందెలు ఖాళీ సంచులు వేస్ట్ డబ్బాలలో ఈ విధంగా పెంచాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ పద్మజ, అంగన్వాడి కార్యకర్త నాగమ్మ, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అవతార పురుషుడు వాల్మీకి మహర్షి

### చెరువు సంఘం అధ్యక్షులు బిటి రమేష్



కనేకల్లు, మేజర్ న్యూస్ : రామాయణ గీతాన్ని రాసేందుకే అవతరించిన ఒక మహోన్నత వ్యక్తి వాల్మీకి మహర్షి అని శ్రీ చిక్కన్నేశ్వర వడియారు చెరువు అధ్యక్షులు తెలుగుదేశం పార్టీ నాయకులు బీటి రమేష్ అన్నారు. వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని నేసే పేటకు పోయే దారిలో మండల వాల్మీకి సభ్యులు వాల్మీకి చిత్ర పటానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా చెరువు సంఘం అధ్యక్షులు బీటి రమేష్ తెదేపా కన్వీనర్ కలేకుర్తి లాలెప్ప మాట్లాడుతూ ఈనాడు యువత చెడు మార్గంలోకి ప్రయాణిస్తూ భవిష్యత్తును అంధకారం చేసుకుంటున్నారని. ఇలాంటి యువతకు వాల్మీకి జీవితమే ఒక మహా గ్రంథమని కొనియాడారు. ఆ దేవదేవుడు సీతారాముల జీవితాన్ని రామాయణంగా రచించి నేటి తరానికి మహాకావ్యంగా అందించిన ఘనత వాల్మీకి మహర్షికి దక్కిందన్నారు. ప్రతి ఒక్కరూ వాల్మీకి మహర్షిని ఆదర్శంగా తీసుకొని జీవితంలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

## రైతులకు అందుబాటులో ఎరువులు.. టార్పలిన్

### సింగల్ విండో అధ్యక్షుడు గణేష్



అమరాపురం మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం నందు రైతులకు యూరియా డిఏపి కాంప్లెక్స్ వాటర్ శాలబుల్ ఎరువులు మరియు టార్పలిన్ అందుబాటులో ఉన్నాయని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సింగల్ విండో అధ్యక్షుడు గణేష్ ఓ ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ మంగళవారం స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయమునకు 12.6 టన్నుల యూరియా మొత్తం 280 బ్యాగులు రావడం జరిగిందని అలానే రైతులకు టార్పలిన్ 18–24 అడుగుల 1700 రూపాయలు, 18–30 అడుగుల 1900 రూపాయల విలువ కలిగి ఉంటుందని ఈ అవకాశాన్ని మండలంలోని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సింగల్ విండో అధ్యక్షుడు గణేష్ తెలిపారు.

# జీఎస్టీ తగ్గింపు వల్ల ప్రభుత్వానికి రూ.8వేల కోట్ల భారం పడింది

## చదువుకునే పిల్లల దగ్గర నుంచి ఆసుపత్రికి వెళ్లే వృద్ధుల వరకు మేలు చేకూరింది
## సూపర్ జీఎస్టీ-సూపర్ సేవ్ కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత
## లైబ్రరీ భవనం ప్రారంభం, అన్న క్యాంటీన్ నిర్మాణ పనుల పరిశీలన



**రాప్తాడు మేజర్ న్యూస్ :** జీఎస్టీ తగ్గింపు వల్ల ప్రభుత్వానికి ఎనిమిది వేల కోట్ల రూపాయలు భారం పడిందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. ప్రభుత్వానికి ఇంత భారం అయినప్పటికీ ప్రజల కోసం దీనిని అమలు చేసినట్లు చెప్పారు. మంగళవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో సూపర్ జీఎస్టీ-సూపర్ సేవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు జీఎస్టీ పై వ్యాసరచన పోటీలు, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ఇందులో మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు ఎమ్మెల్యే సునీత బహుమతులు అందజేశారు. పాఠశాలలో విద్యార్థులందరికి సొంత ఖర్చులతో నోటు పుస్తకాలు అందజేశారు. ఆ తర్వాత పాఠశాల ఆవరణంలో 80 లక్షలతో నిర్మించిన లైబ్రరీ భవనాన్ని ప్రారంభించారు. పాఠశాల ఆవరణంలో అదనపు గదుల నిర్మాణం ఇతర వాటి గురించి ఉపాధ్యాయులు ఎమ్మెల్యే సునీత దృష్టికి తీసుకురాగా వాటన్నిటిని త్వరలోనే మంజూరు చేయిస్తామన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే ప్రభుత్వం చేసే కార్యక్రమాల గురించి తెలుసుకోవాలన్నారు. జీఎస్టీ పై చక్కగా అందరికీ వివరించే విధంగా విద్యార్థులు వ్యాసరచన పోటీల్లో పాల్గొన్నారన్నారు. జీఎస్టీ గతంలో నాలుగు స్లాబులుగా ఉన్న కారణంగా ప్రజలపై భారం పడుతుందని భావించి రెండు స్లాబులకు తగ్గించారన్నారు. దీనివలన చదువుకునే పిల్లల దగ్గర నుంచి ఆసుపత్రికి వెళ్లే వృద్ధుల వరకు అన్ని వర్గాల వారికి మేలు జరిగిందన్నారు. చాలా వాటి మీద ధరలు కూడా తగ్గాయన్నారు. రాప్తాడు సమీపంలోని పండమేరు వంక వద్ద కోటి 60 లక్షల రూపాయలతో పార్కు నిర్మిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఒక మంచి ఆహ్లాదకరమైన వాతావరణంలో రాప్తాడు మండలం కేంద్రం ఉండే విధంగా చూస్తామని చెప్పారు. ఈ కార్యక్రమం అనంతరం ఆమె రాప్తాడులో నూతనంగా నిర్మిస్తున్న అన్న క్యాంటీన్ ను పరిశీలించారు. పనులు వేగవంతంగా చేయాలని. త్వరలోనే ఇక్కడ క్యాంటీన్ ప్రారంభం కావాలని ఆమె కాంట్రాక్టర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయలక్ష్మి, తాసిల్దారు విజయ కుమారి, మండల కన్వీనర్ పంపుకొండప్ప, సర్పంచ్ తిరుపాల్, ఎంఈఓ మల్లికార్జున, గంగలకుంట కిష్ట మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్, సొసైటీ అధ్యక్షుడు గోపాల్, తెదేపా నాయకులు గగలకుంట రమణ, సాకే జయరాముడు, డిష్ వెంకటరాముడు, చిదకొండ బీరన్న, లచ్చుల కొండప్ప, స్వర్ణక్క తదితర తెదేపా నాయకులు కార్యకర్తలు విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సమాజానికి సన్మార్గాన్ని సూచించిన మహనీయుడు వాల్మీకి మహర్షి


## వాల్మీకుల అభివృద్ధికి తెలుగుదేశం పార్టీ కట్టుబడి ఉందన్న సునీత
## రాప్తాడు లో ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు





**రాప్తాడు మేజర్ న్యూస్ :** ప్రపంచంలో మానవాళికి సన్మార్గాన్ని సూచించిన గొప్ప మహనీయుడు వాల్మీకి మహర్షి అని ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. మంగళవారం నియోజకవర్గ కేంద్రం రాప్తాడులో మండల, గ్రామ నాయకులు ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత వాల్మీకి సోదరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు ముందుగా ఎమ్మెల్యే పరిటాల సునీత వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ రామాయణం అనే పవిత్రమైన గ్రంథాన్ని రచించి. చరిత్రలో ఎప్పటికీ వాల్మీకి మహర్షి గా నిలిచిపోయారన్నారు. ఆయన రచించిన గ్రంథం రానున్న తరాలకు కూడా ఆదర్శంగానే ఉంటుందని అభిప్రాయపడ్డారు. వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చే అంశంపై ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. వాల్మీకులకు మొదటి నుంచి రాజకీయంగా ప్రాధాన్యత కల్పించింది. తెలుగుదేశం పార్టీనేనని ఆమె స్పష్టం చేశారు. అనంతరం వాల్మీకి సంఘం నాయకులు ఎస్ జె ఆర్ కన్స్ట్రక్షన్ అధినేత సాకే జయరాముడు ఆధ్వర్యంలో వాల్మీకి మహర్షి ఉత్సవ విగ్రహాన్ని గ్రామ పురవీధుల గుండా ఘనంగా ఊరేగించారు. ఈ సందర్భంగా భక్తాలలో మొక్కలు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సోదరులు తదితరులు పాల్గొన్నారు .

# కదిరిలో వైభవంగా వాల్మీకి రథయాత్ర




**కదిరి టౌన్, మేజర్ న్యూస్:** కదిరి పట్టణంలో వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా మంగళవారం రాష్ట్ర వాల్మీకి సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బంగారు క్రిష్ణమూర్తి వాల్మీకి ఆధ్వర్యంలో మొదట లక్ష్మీ నరసింహస్వామి కోనేరు దగ్గర వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి, కొబ్బరికాయ కొట్టి రథోత్సవం ప్రారం భించారు. బంగారు కృష్ణమూర్తి వాల్మీకి, వాల్మీకులు పట్టణంలో రథయాత్ర నిర్వహించారు. రథం ముందు భాగంలో ఏం వాల్మీకి చెక్కభజన లు.. భక్తిశ్రద్ధలతో కదిరి పట్టణ పురవీధుల్లో వాల్మీకి చిత్రపటాన్ని ఊరేగింపు చేశారు బంగారు కృష్ణమూర్తి మాట్లాడుతూ ఆదికవి, రత్నాకరుడు వాల్మీకి గా మారిన విధానాన్ని వివరిస్తూ మనలోని సద్గుణాల ను కూడా అధిగమించి వాల్మీకిగా రూపాంతరం చెందాలని తెలియజేశారు. నారాయణ మాట్లాడుతూ వాల్మీకులు ఎంతో కాలం నుంచి ఎస్టి పునరుద్ధరణ పై పోరాడుతున్నారని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వాల్మీకి సేవా సంఘం నాయకులు బంగారు కృష్ణమూర్తి, నారాయణ,శ్రావణ మూర్తి హర్షవర్ధన్, ఆనంద్, శివప్రసాద్, సూరి, ప్రమీల అంజనాదేవి నాగేశ్వరి, నగేష్, సురేష్ బాబు, ఆదినారాయణ, శ్రీ రాములు, శాంతమ్మ, వాసు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఏజెన్సీపై చర్యలు తీసుకుంటారా? వదిలేస్తారా?



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** గురుకుల పాఠశాలల విద్యార్థులకు నాణ్యమైన పాలను సరఫరా చేస్తామని, టెండర్ లోని నిబంధనలు పాటిస్తామని. చెప్పి టెండర్ దక్కించుకుని. ఆ తర్వాత. నిబంధనలను తుంగలో తొక్కి. అంబేద్కర్ గురుకుల పాఠశాలలకు విద్యార్థులకు నాణ్యతలేని పాలనను సరఫరా చేస్తూ. విద్యార్థుల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్న సత్య సాయి జిల్లాలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర ఏజెన్సీ పై అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరించి కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు చెన్నకేశవులు డిమాండ్ చేశారు. మంగళవారం నగరంలో ఆయన మాట్లాడుతూ గురుకుల పాఠశాలల్లో ఇటీవల నాణ్యతలేని పదార్థాల వల్ల విద్యార్థుల అస్వస్థత గురై ఆసుపత్రిలో చికిత్స పొందిన సందర్భాలు ఉన్నాయన్నారు. ఇలాంటి పరిస్థితులలో విద్యార్థులకు నాణ్యతలేని పాలు సరఫరా చేయడం వల్ల విద్యార్థులు అనారోగ్యానికి గురైతే ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు. ఏజెన్సీ నిర్వాహకులు రాజకీయ అండదండలు, సంబంధిత గురుకుల పాఠశాల ఉద్యోగుల సహకారంతో టెండర్ దక్కించుకొని. నాణ్యతలేని పాలన సరఫరా చేస్తూ. సంపాదనే ధ్యేయంగా బిల్లులు పెట్టుకుని అక్రమ సంపాదనకు అలవాటు పడ్డారని విమర్శించారు. నాణ్యతలేని పాల సరఫరాతో విద్యార్థులకు ఏదైనా అనారోగ్యాలు సంభవిస్తే ఎవరు బాధ్యత వహిస్తారని రాజకీయ నాయకులు. గురుకుల పాఠశాలల అధికారులు బాధ్యత వహిస్తారా అని ప్రశ్నించారు. ఈ ఘటనపై అంబేద్కర్ గురుకుల పాఠశాల ఉన్నతాధికారులు నిష్పక్షపాతంగా విచారించి.. నాణ్యతలేని పాలన సరఫరా చేసిన ఏజెన్సీని బ్లాక్ లిస్ట్ లో పెట్టి కఠిన చర్యలు తీసుకోవాలని చెన్నకేశవులు డిమాండ్ చేశారు.

# రాగానిపల్లి శివాలయంలో ఘనంగా మొదటి వార్షికోత్సవం



**నల్లమాడ , మేజర్ న్యూస్:** మండల పరిధిలోని రాగానేపల్లిలో శివాలయం నిర్మించి ఏడాది పూర్తి కావడంతో మంగళవారం మొదటి వార్షికోత్సవాన్ని ఘనంగా గ్రామ పెద్దలు, గ్రామస్తులు వివిధ గ్రామాల ప్రజలు నిర్వహించారు. శివాలయాన్ని విద్యుత్ దీప కాంతులతో అందంగా అలంకరించి..శివ లింగానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంత్రం గ్రామ ప్రజలందరూ శివపార్వతుల విగ్రహాలను గ్రామమంతా ఊరేగించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

# సుప్రీంకోర్టు సిజెఐ పై దాడికి యత్నించడం న్యాయవ్యవస్థ కే అవమానకరం

**కదిరి టౌన్, మేజర్ న్యూస్:** భారతదేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బిఆర్ గవాయ్ పై న్యాయ వాది దాడికి యత్నించడం న్యాయ వ్యవస్థకి అవమా నకరమని, ఆ న్యాయ వాదిని కఠినంగా శిక్షించాలని ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు చెరుకూరి గంగులయ్య, డివిజన్ కమిటీ సభ్యులు రాంప్రసాద్ నాయక్ డిమాండ్ చేశారు.

# శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ

**చిలమత్తూరు, మేజర్ న్యూస్ :** మహాకవి వాల్మీకి జయంతి సందర్భంగా హిందూపురం నియోజకవర్గ ఎమ్మెల్యే, పద్మ భూషణ్ నందమూరి బాలకృష్ణ హిందూపురం పట్టణం, పరిసర ప్రాంతాల చిలమత్తూరు టీడీపీ యువ నాయకుడు మల్లికార్జున కి స్వయంగా ఎమ్మెల్యే బాలకృష్ణ వాల్మీకి జయంతి శుభాకాంక్షలు తెలిపారు. అంతేకాకుండా నియోజవర్గం లో ఉన్న పలువురు వాల్మీకి సోదర సోదరీ మణులకు స్వయంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన వారితో మాట్లాడుతూ వాల్మీకి మహర్షి చూపిన సత్యం, ధర్మం, సమానత్వం మార్గం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. వాల్మీకి సమాజం అభివృద్ధి కోసం తాను కట్టుబడి ఉన్నానని తెలిపారు. అలాగే వాల్మీకి బోయలను ఎస్.టి. జాబితాలో చేర్చేందుకు తనవంతు కృషి చేస్తానని, వాల్మీకి సమాజానికి రాజకీయ, ఆర్థికంగా బలాన్ని చేకూర్చే దిశగా పనిచేస్తానని ఎమ్మెల్యే బాలకృష్ణ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా హిందూపురం వాల్మీకి సోదర సోదరీమణులు సంతోషం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

## రెవెన్యూ క్రీడలను విజయవంతం చేయాలి..

### ఆయా శాఖల అధికారులు సహకారం అందించాలి..

### జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్..

**అనంతపురం కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లాలో నవంబర్ 7, 8, 9 తేదీల్లో నిర్వహించనున్న 7వ రాష్ట్రస్థాయి రెవెన్యూ క్రీడలు మరియు సాంస్కృతిక ఉత్సవములు – 2025ను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదేశించారు. మంగళవారం అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో 7వ రాష్ట్రస్థాయి రెవెన్యూ క్రీడలు మరియు సాంస్కృతిక ఉత్సవములు – 2025పై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నవంబర్ 7, 8, 9 తేదీల్లో 7వ రాష్ట్రస్థాయి రెవెన్యూ క్రీడలు మరియు సాంస్కృతిక ఉత్సవములు నగరంలోని ఆర్డీటీ స్టేడియంలో జరుగుతుండగా, క్రీడలు సజావుగా నిర్వహించేందుకు ఆయా శాఖల అధికారులు సహకారం అందించాలని, సమన్వయంతో పని చేయాలన్నారు. ఏర్పాట్లలో ఏదైనా సమస్య ఉంటే డిఆర్ఓతో సమన్వయం చేసుకోవాలన్నారు. క్రీడల్లో పాల్గొనేందుకు వచ్చే ఉద్యోగుల కోసం అన్ని వసతులు కల్పించాలన్నారు. ఉద్యోగులకు అవసరమైన రవాణా సౌకర్యం కల్పించాలని, క్రీడల ప్రారంభ, ముగింపు వేడుకలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలన్నారు. ఫైర్ మరియు భద్రత



ఏర్పాట్లు చేయాలని, తగిన సిబ్బందిని నియమించి ఏరోజుకారోజు చెత్తను తొలగించాలని నగర పాలక సంస్థ కమిషనర్, డిపిఓలకు సూచించారు. మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేయాలని, ఫస్ట్ ఎయిడ్ కిట్స్, 108 అంబులెన్స్, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని డిఎంహెచ్ఓని ఆదేశించారు. ఆయా శాఖల అధికారులు సమన్వయం చేసుకొని పనిచేసి రెవెన్యూ క్రీడలను సజావుగా జరిగేలా చూడాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ అసోసియేషన్, అమరావతి అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రెవెన్యూ క్రీడల ప్రారంభోత్సవ కార్యక్రమానికి చీఫ్ సెక్రటరీ, సీసీఎల్ఏ, ఉన్నతాధికారులు వచ్చే అవకాశం ఉందని, అన్ని ఏర్పాట్లు జాగ్రత్తగా చేపట్టాలని కోరారు.

## మామపై హత్యాయత్నం చేసిన కేసులో అల్లుడుని రిమాండ్ కు తరలించిన వన్టౌన్, సిఐ వెంకటేశ్వర్లు!!

**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ :** అనంతపురం నగరం లోని వన్టౌన్ సమీపంలో,మద్యం తాగడానికి డబ్బు ఇవ్వలేదనే కోపంతో మేనమామ కొడుకుపై దాడి చేసిన మేనత్త కొడుకు, కేసులో ముద్దాయి సుబ్బారావు ను అరెస్ట్ చేసిన మేలుకు తరలించిన వన్టౌన్ సిఐ వెంకటేశ్వర్లు వివరాల్లోకెళ్తే... బుక్కరాయ సముద్రం గ్రామానికి చెందిన కేశన్నపై స్వయాన అతని మేనత్త కొడుకైన సుబ్బారావు, వారం రోజుల క్రితం స్థానిక పాతవూరులో కొడవలితో దాడి చేశాడు ఎడమ చేతికి రక్తగాయం కావడంతో కేశన్న స్థానికంగా ఉన్న ఓ ప్రయివేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు ,ప్రతీరోజు తాగడానికి డబ్బు డిమాండ్ చేయడం ఇవ్వకపోతే భౌతికంగా దాడి చేయడం సుబ్బారావుకు పరిపాటిగా మారినట్లు ప్రాథమిక విచారణలో వెల్లడి ఐనట్లు, మద్యం కోసం డబ్బు డిమాండ్ చేశాడు ఇవ్వకపోవడంతో కొడవలితో దాడి చేశాడని... కేశన్న ఫిర్యాదుపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టి, ఒన్ టౌన్ సి.ఐ వెంకటేశ్వర్లు , రిమాండ్ కు తరలించారు. కేవలం ఇద్దరు సమీప బంధువుల మధ్య జరిగిన ఘటనేనని... కొందరు గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేశారని ప్రచారం చేయడంలో వాస్తవం లేదన్నారు.



## ప్రభుత్వ స్థలాలు కాపాడాలని తహశీల్దార్ కు వినతి

తలుపుల, మేజర్ న్యూస్: మండల కేంద్రంలో ప్రభుత్వ స్థలాలను కొంతమంది దౌర్జన్యంగా ఆక్రమించుకుంటున్నారని, వాటిని కాపాడాల ని తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ రెడ్డి శేఖర్ కు సిపిఐ, అనుబంధ సంస్థ డి హెచ్ పి ఎస్ నాయ కులు వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వ భూములు రోజు రోజుకు ఆక్రమణలకు గురవుతున్నాయని, అధికారులు పట్టించుకోని ప్రభుత్వ భూములను కాపాడా ల్సిన బాధ్యత అధికా రులపై ఉందని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో సిపిఐ జగిలి ఈశ్వరయ్య, డి హెచ్ పి ఎస్ అంజన్ బాబు, ఎల్వి రమణ, భరత్ కుమార్ రెడ్డి, చెన్నకేశవులు తదితరులు ఉన్నారు.

## ఒక అరటి చెట్టుకే రెండు అరటి గెలలు



**శింగనమల,మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా శింగనమల నియోజ కవర్గంలో వింత ఘటన చోటుచేసు కుంది. పుట్లూరు మండలం రంగరాజు కుంట గ్రామంలో రైతు పొన్నపాటి హనుమంతు రెడ్డి తనకున్న పొలంలో అరటిపంటను సాగు చేశారు. అయితే ఒకే అరటి చెట్టుకు రెండు గెలలు రావ డంతో ఆశ్చర్య వ్యక్తం చేస్తున్నారు.దీనిపై ఉద్యాన శాఖ అధికారులు మాట్లాడుతూ అరటిచెట్టు కాండంలో రెండో శిరోజం ఏర్పడిన సమయంలో చాలా అరుదుగా 2 అరటి గెలలు వస్తాయని తెలిపారు. అయితే స్థానికులు ఈ రెండు గెలలను ఆశ్చర్యంగా తిలకిస్తున్నారు.

# చౌడేశ్వరి దేవి పల్లకి సేవ

### - అధ్యక్షులు మల్లికార్జున నేత

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని గాంధీ నగర్ లో గల శ్రీ చౌడేశ్వరి ఆలయంలో శ్రీ చౌడేశ్వరి దేవి పల్లకి సేవ మహోత్సవ వేడుకలు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా అర్చకులు విజయ్ కుమార్ ప్రత్యేక పూజలు తోపాటు ప్రత్యేకతలు నిర్వహించారు. అనంతరం అమ్మవారిని పల్లకి సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ గౌరవ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కార్యదర్శి నీలూరి నారాయణస్వామి కోశాధికారి మాదన లక్ష్మీనారాయణ, సహకోశాధికారి పూజారి గజేంద్ర, కృష్ణ, డైరెక్టర్లు పెద్ద సంఖ్యలో కుల బాంధవులు పాల్గొన్నారు.



## కళ్యాణదుర్గం తాలూకా సమీక్ష సమావేశం

**కంబదూరు, మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా ఇంచార్జి ముమ్మిడివరపు చిన్న సుబ్బారావు ఆధ్వర్యంలో కళ్యాణదుర్గం తాలూకా సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ జిల్లా అంబేద్కర్ భవనంలో జరిగే మాదిగల చైతన్య సభకు పద్మ మందకృష్ణ వస్తున్నారు. గత 30సంవత్సరాల పోరాటం తరువాత ఏ బి సి సాధించి మన జిల్లాకు మొట్టమొదటిసారిగా వస్తున్న సందర్భంగా ప్రతీ గ్రామం నుండి పెద్ద ఎత్తున తరలి రావాలని తెలియజేస్తున్నామన్నారు. అలాగే కళ్యాణదుర్గం నియోజకవర్గం మరియు మండలాల కమిటీలను ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఎమ్మార్పీఎస్ కళ్యాణదుర్గం తాలూకా కన్వీనర్ గా మాదిగ వెంకటేష్, ఓబగానపల్లి ఎమ్మార్పీఎస్ తాలూకా అధికార ప్రతినిధిగా శివమూర్తి మరియు జాకీ, తాలూకా ప్రచార కార్యదర్శి గా శ్యాంసన్, ఎమ్మార్పీఎస్ సోషల్ మీడియా కన్వీనర్ గా వై ఎం కార్తీక్ అలాగే ఎంఎస్పి తాలూకా కన్వీనర్ గా రాయుడు, మండలపల్లి ఎంఎస్పి తాలూకా అధికార ప్రతినిధి వెట్టి తిప్పేస్వామి, ఎం ఎస్ పి కో కన్వీనర్ వన్నూరుస్వామి, అప్పిలేపల్లి ఎంఎస్పి ప్రచార కార్యదర్శి యానాకళ్ల మైలర్, ఎంఎస్పి తాలూకా ప్రధాన కార్యదర్శి రామన్న అనుంపల్లి గా నియమించడం జరిగింది.



## సీజేఐపై దాడి యత్నాన్ని ఖండిస్తున్నాం..

### నిందితున్ని దేశ ద్రోహిగా ప్రకటించాలి.. సాకే హరి

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి ఆర్ గవాయ్ పై దాడికి యత్నించిన నిందితున్ని దేశద్రోహిగా ప్రకటించాలని ఎస్సీ,ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి డిమాండ్ చేశారు.మంగళవారం నగరంలోని క్లాక్ టవర్ సర్కిల్ లో జేఏసీ ఆధ్వర్యంలో జస్టిస్ భూషణ రామకృష్ణ గవాయ్ పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ దాడికి యత్నించిన లాయర్ రాకేష్ కిషోర్ దిష్టిబొమ్మ కాల్చి నిరసన తెలపడానికి వస్తే టూ టౌన్ సిఐ శ్రీకాంత్. ట్రాఫిక్ సిఐ వెంకటేష్ నాయక్,ఎస్ఐ రుషేంద్ర బాబు పోలీస్ సిబ్బంది అడ్డుకొని దిష్టి బొమ్మ బలవంతంగా లాక్కెళ్లారు.అయినప్పటికి సిజేఐ దాడి యత్నాన్ని తప్పు పడుతూ నిరసన తెలిపారు. కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షులు సుగమంచి శ్రీనివాసులు.ఐఎంఎం బాషా.జాకీర్ హుసేన్. ఫైట్ ఫర్ రైట్స్ కేపీ రాజు.బేడ బుడగ జంగం అంజి.తెలుగు వెలుగు టివి రెడ్డి. ఆశ్రయ సంస్థ కృష్ణారెడ్డి.పూసల సంఘం మధు.అరుణక్క.జేఏసీ నాయకులు రామకృష్ణ.దొడ్డి ఈశ్వరయ్య.గణేష్. తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించండి..

### కమిషనర్ కు గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల జేఏసీ వినతి



**అనంతపురం కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** గ్రామ వార్డు సచివాలయాల ఉద్యోగులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలైన సీనియార్టీ జాబితా ప్రకటించాలని, మూడు నోషనల్ ఇంక్రిమెంట్స్, తొమ్మిది నెలల అరియర్స్, ఆరు సంవత్సరాల సర్వీస్ పూర్తయిన ప్రతి ఉద్యోగికి ఆటోమేటిక్ అడ్వాన్స్ స్కీం అమలు చేయాలని కోరారు. మంగళవారం నగర పాలక సంస్థ కమిషనర్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. అదేవిధంగా సిఎల్ లీవ్స్ మంజూరు, ఈ ఎల్ లీవ్స్ మంజూరు లో జరుగుతున్న జాప్యాన్ని నివారించాలని, సచివాల యాలలో ప్రింటర్స్ పనిచేయలేదని వాటిని తక్షణం పరిష్కరించాలని, స్టేషనరీ మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు డి సుధాకర్ లక్ష్మీనారాయణ వరప్రసాద్ సిరాల చంద్ర, మల్లికార్జున, రామకృష్ణ, మల్లన్న ,లక్ష్మీకాంత్, శ్రీనాథ్ నాగిరెడ్డి, రమేష్ ,గురుబ్రహ్మ, నరేష్ , విమల, దిల్షాద్ తదితరులు పాల్గొన్నారు.

## 18న పాఠశాల స్థాయి జెవివి చెకుముకి సంబరాలు

### పోస్టర్ ను ఆవిష్కరించిన డీఈవో ఎం.ప్రసాద్ బాబు.



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చెకుముకి సంబరాలు ఈనెల 18న,పాఠశాల స్థాయిలో ప్రారంభమవుతున్నట్లు జెవివి జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వీరరాజు తెలియజేశారు. కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.ప్రసాద్ బాబు చేత ఆవిష్కరించినట్లు తెలిపారు. గత 35 ఏళ్లుగా తెలుగు రాష్ట్రాల విద్యార్థుల చేత ప్రతి సంవత్సరం ఈ సంబరాలను నిర్వహిస్తున్నామని అందులో భాగంగా ఈ సంవత్సరం కూడా 18న ప్రారంభమవుతున్నట్లు తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం నిర్వహించే పరీక్షలు తర్వాత అత్యధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొంటున్న ఏకైక కార్యక్రమం ఇదేనని ఈ సంవత్సరం కూడా రాష్ట్రంలో దాదాపుగా 4 లక్షల 50 వేలకు పైగా విద్యార్థులు పాల్గొంటున్నారని తెలిపారు. మన జిల్లాలో కూడా 25 వేల మందికి పైగా విద్యార్థులు పాల్గొనే అవకాశం ఉందని అన్నారు. 8,9,10 వ తరగతి విద్యార్థులకు మాత్రమే పాల్గొనేందుకు అవకాశం ఉంటుందని, పాఠశాల స్థాయిలో ఎన్నికైన వారు మండల స్థాయిలో జరిగే పరీక్షలకు, మండల స్థాయిలో ఎంపికైన వారు జిల్లా స్థాయిలో జరిగే పరీక్షలకు,జిల్లా స్థాయిలో ఎంపికైన విద్యార్థులు రాష్ట్రస్థాయిలో పాల్గొంటారని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. కావున మన జిల్లాలోని హైస్కూల్లో చదువుతున్న విద్యార్థులు అందరూ పాల్గొని తమ నైపుణ్యాన్ని అభివృద్ధి చేసుకోవాలని కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా నాయకులు రమణయ్య, కోటేశ్వరప్ప, జెవివి నగర కార్యదర్శి ఎస్.తిరుపాల్, కోశాధికారి ఎం.రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.